



నిష్పక్షపాత కర్తవ్య నిర్వహణం

22ND ANNIVERSARY

# నేటిధాత్రి®


తెలుగు వార్త పత్రిక


శుక్రవారం 28-08-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 139 రూ॥ 6.00







మేడిగడ్డ



సుందిళ్ళ



అన్నారం

# మూడు బ్యారేజీలు భేష్! సేఫ్!!

## "ఎన్‌డిఎస్‌ఏ"నివేదికలో సంచలన విషయాలు!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- పర్రెలు.. తొర్రలు కాదు.. బుంగలు.. బొర్రెలు కాదు!!
- ఏ బ్యారేజి దెబ్బ తినలేదు..
- సాంకేతిక లోపాలు లేవు.. నిర్మాణ విలువలకు డోఖా లేదు.
- కాంగ్రెస్ అసత్య ప్రచారాలలో ఇసుమంత కూడా నిజం లేదు.
- రాజకీయం తప్ప కాంగ్రెస్ ప్రచారం లో రాష్ట్ర ప్రయోజనం కాదు.
- మేడిగడ్డ మేటి నిర్మాణమే! సమస్య స్వల్పమే!!
- సుందిళ్ళ సూపర్‌గా వుంది. బుంగలు ఉత్త ముచ్చటే.
- అన్నారం ఆహా అనిపించేలా వుంది. ఆరోపణలు లేనిదే!
- కాంగ్రెస్ కట్టు కథలు నిజం కాదు. మూడేళ్ళ తర్వాత నిగ్గు తెలిన నిజం!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి


- ఇప్పటికైనా తేరుకోకపోతే నీళ్ల గోస ఖాయం.
- ఏడవ బ్లాక్ లో మాత్రమే చిన్న చిన్న సమస్యలు.
- మేఘం విస్తరణ కు ప్రతిరూపమే కాళేశ్వరం తో నీటి విస్తరణ.
- ఒక్క కాళేశ్వరం కోటి ప్రయోజనాలు.. కోటి ఎకరాలకు సాగునీరు.
- తెలంగాణ అంతటా జలసిరులు...ఎక్కడ చూసినా నీటి పరవళ్లు.
- మూడేళ్లు కరువొచ్చినా తెలంగాణ తట్టుకునేంత భగీరథ ప్రయత్నం.
- కరువు నేలన జల తాండవం కాళేశ్వరం.
- కరువు రక్కసి కోరలు పీకిన జల భండాగారం కాళేశ్వరం.
- కరువు కాలాన సిరుల వాన కాళేశ్వరం.
- కాళేశ్వరం కల్ప తరువు.. కడుపు నిండా తెలంగాణ తనువు!

**హైదరాబాద్, నేటిధాత్రి:**

కాళేశ్వరం మీద మూడేళ్లుగా కట్టు కథలు, పిట్ట కథలు పదే పదే రాజకీయ పార్టీలు చెప్పి ప్రజలను మభ్యపెట్టారు. కాళేశ్వరం మీద నిర్మాణ దశలోనే తెలంగాణలోని రాజకీయ పార్టీలు తప్పుడు ప్రచారం చెప్పి చెప్పి తమ వాదనే నిజమని చెబుతూ వచ్చారు. ఆఖరుకు ప్రజలను నమ్మించగలిగారు. అబద్ధం వేగంగా ఊరు చుట్టి వస్తుంది. నిజం నిద్ర లేచే సరికే సమయం పడుతుందంటారు. కాళేశ్వరం మీద అదే జరిగింది. బిఆర్‌ఎస్ అదికారంలోవున్నప్పుడు కాంగ్రెస్, బిజేపిలు రాజకీయ ఉనికి కోసం చేసిన ప్రచారం వల్ల జనం కూడా కొంత గందగోళానికి గురయ్యారు. కళ్ల ముందు నీళ్లు కనిపిస్తున్నా, పుష్కలంగా పంటలు పండుతున్నా అప్పటి ప్రతిపక్షాల మాయలోపడిపోయారు. అయితే బిఆర్‌ఎస్ ఓటమికి ఒక్క కాళేశ్వరమే కారణం కాదు. కాని తర్వాత బిఆర్‌ఎస్ ఓటమికి కాళేశ్వరమే అసలు కారణమన్నట్లు తర్వాత కూడా ప్రచారం చేయడం వల్ల బిఆర్‌ఎస్‌కు తీవ్ర నష్టం జరిగింది. కరువును ఎల్ల కాలం చూసిన కళ్లతో తెలంగాణ జళకళతో కళకళలాడుతున్నా జనం నమ్మలేకపోయారు. కరువు లేకుండా చేసి, పోయిన కాలం తిరిగివచ్చేలా చేసి, ఆకాశం వైపు రైతు చూడకుండా చేసిన కాళేశ్వరం మీద వచ్చిన అపవాదులు జనం నమ్మారు. ఇప్పుడు కాళేశ్వరం గొప్పదనం తెలుసుకుంటున్నారు. కరువులోకాళేశ్వరం విలువ తెలుసుకుంటున్నారు. కాంగ్రెస్ వచ్చిన తొలి రెండేళ్లలో కూడా పంటలు పండితే ఆ పుణ్యం కాళేశ్వరం కాదనే భ్రమల్లోనే రైతులున్నారు. కాని మూడో ఏడాది కరువు తరుమొస్తే తప్ప రైతులు కూడా నిజం తెలుసుకోలేకపోయారు. అబద్ధం ఎన్ని సార్లు గెలువొచ్చు. నిజం గెలుపు కాస్త ఆలస్యం కావొచ్చు. కాని ఒక్కసారి నిజం నిరూపనైన తర్వాత దాన్ని చెరిపేయడం ఎవరి వల్ల కాదు. బిఆర్‌ఎస్ మీద పెరిగిన కోపం ఇక శాశ్వతం కాదు. కాళేశ్వరమే శాశ్వతం అని ప్రజలు తెలుసుకున్నారు. అందుకు ఎన్‌డిఏఎస్‌తోపాటు, సిడబ్లుపిఆర్‌ఎస్ నివేదికలు కాళేశ్వరం మీద వచ్చిన అపవాదులన్నీ అబద్దాలనీ తేట తెల్లం చేశాయి. ఇంత కాలం కాంగ్రెస్, బిజేపి, మేధావులు ముసుగులో అబద్దాలు చెప్పిన వారి బండారం బైట పెట్టాయి. రాజకీయాల కోసం, పదవుల కోసం, అదికారం కోసం ప్రజలను రాజకీయపార్టీలు ఎలా మభ్య పెడతాయి? ఎలా మోసం చేస్తాయి? అనేది తేలిపోయింది. కాళేశ్వరంలో మూడు బ్యారేజీలుఎంతో గట్టిగా వున్నాయి. భూ కంపాలను కూడా తట్టుకొని నిలదేంత స్ట్రాంగ్‌గా వున్నాయని తెలిపోయింది. ఎందుకంటే కాళేశ్వరం నిర్మాణం చేసిన తర్వాత నాలుగైదేళ్లకు విపరీతమైన వరదలు వచ్చాయి. 2024,2025లో తెలంగాణలో 500 ఏళ్లక్రితం వచ్చిన వరదలు వచ్చినా మేడిగడ్డ ఎదురించి నిలబడింది. తట్టుకొని వరదను మేడిగడ్డను దాటించింది. అంతగట్టిగా మేడిగడ్డ నిటారుగా నిలబడింది. అసలు మేడిగడ్డకు పర్రెలు ఎలా వచ్చాయన్నది మళ్లీ బిఆర్‌ఎస్ అదికారంలోకి వస్తే తప్ప తేలదు. సరిగ్గా ఎన్నికల ముందు ఎలా పర్రెలు పడ్డాయన్నది ఇప్పుడు నిగ్గు తేలదు. అందుకు అనేక అనుమానాలున్నాయి. ఆ అనుమానాలు పటా పంచెలు కావాలంటే మళ్లీ తెలంగాణలో బిఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే గాని తెలియదు. కాళేశ్వరం కూలింది, కూలింది అని ఎంత అసత్య ప్రచారం చేసినా నిజం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ సంస్దలు ఇచ్చిన రిపోర్టుతో రాజకీయాల బండారం బైట పడింది. రాజకీయాల కోసం తెలంగాణ సంపదను కూడా నాశనం చేయొచ్చునేది కూడా పార్టీలు రుజువు చేశాయి. తమ పార్టీ రాజకీయం కోసం, అదికారం కోసం కేసిఆర్ చరిత్రను కనుమరుగు చేయాలంటే కాళేశ్వరాన్ని పండబెట్టాలని చూసిన కాంగ్రెస్ కథ ప్రజలకు పూర్తిగా తెలిసిపోయింది. 2024,25 రెండు సంవత్సరాల పాటు రికార్డు స్థాయిలో గోదావరి ఉగ్రరూపం దాల్చింది. లక్షల క్యూసెక్కుల నీళ్లు మేడిగడ్డ నుంచి వెళ్లిపోయాయి. అయినా ఎన్నికల ముందుకు పడ్డ పర్రెల పెద్దవి కాలేదు. ఆ కనీసం ఆ బ్లాకు చెక్కు చెదరలేదు. ఎన్డీఎస్ఏ రిపోర్టు ప్రకారం ఏడో బ్లాక్‌లో చిన్న సమస్యలున్నాయని మాత్రమే చెప్పింది. ఎందుకంటే ఇంత కాలం రిపోర్టు తయారు చేసి, ఏదీ లేదని తేల్చడం కూడా ఆ సంస్ధల విశ్వనీయతపై అనుమానం వస్తుంది? ఎందుకంటే ఎలాంటి ఆనారోగ్య సమస్య లేకున్నా వైద్యుడిని కలిస్తే ఒక్క టానిక్ అయినా రాయకుండా పంపించరు. ఇక్కడ కూడా సరిగ్గా అదే జరిగింది. ఎందుకంటే ఎన్నికల ముందు ఎన్‌డిఎస్‌ఏ ఇచ్చిన రిపోర్టును పూర్తిగా తప్పు అని అదే సంస్ధ మళ్లీ చెప్పలేదు. అందుకే ఏడో బ్లాక్‌లో చిన్న లోపం అని చెప్పకపోతే విలువుండదనుకున్నారో ఏమో? కాని ఏడో బ్లాక్‌లో కాంక్రీట్ సమస్య అని చెప్పి రిపోర్టు ముగించారు. కోర్టుకు అందించారు. అంటే మూడు బ్యారేజీలు ఎంతో పటిష్టంగా వున్నాయని నిగ్గు తేల్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అనుమానం లేకుండా నీళ్లు ఎత్తి పోసుకోవచ్చు. నీళ్లను ఆపుకోవచ్చు. అని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్ధలు చెప్పేశాయి. కాళేశ్వరం పని చేస్తే తమ పని అయిపోతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత కాలం దోబూచులాడింది. ఎల్‌నినో వస్తోందని తెలిసినా నీళ్లు ఎత్తిపోయడంలోనిర్లక్ష్యం చేసింది. మేడిగడ్డ నింపితే భద్రచలం కొట్టుకుపోతుందని ప్రచారం చేశారు. కాళేశ్వరంలో అవినీతి అంటే కాకి లెక్కలు చెప్పారు. 80వేల కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి అంటూ అబద్ధపు విష ప్రచారం సాగి ంచారు. ఇప్పటికీ అదే చెబుతున్నారు. ఎన్నికల సయమంలో జనం కూడా ముందూ వెనుక ఆలోచించకుండా నమ్మారు. ఇంకా అదే మాట పదే పదే చెబితే జనం నమ్మడానికి సిద్దంగా లేరు. కాళేశ్వరం మీద కాంగ్రెస్, బిజేపిలు కట్టు కదలు చెబుతుంటే ఆంద్రా మీడియా ఛానళ్లలో కూర్చొని సొల్లు కబుర్లు చెప్పిన వాళ్లు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు రిపోర్టు ఇచ్చిన తర్వాత నోరు మెదపడం లేదు. కనీసం తాము చేసిన ప్రచారం తప్పని తేలిందన్న సత్యాన్ని చెప్పలేకపోతున్నారు. తాము కూడా రాజకీయ ప్రచార హోరోలో కొట్టుకుపోయామని చెప్పలేకపోతున్నారు. కొంత మంది మేధావలు ఏకంగా కాళేశ్వరం తెల్ల ఏనుగు అని ప్రచారం చేసి, ప్రజల మనసులు కలుషితం చేశారు. కాంగ్రెస్‌ను జనం నమ్మడం కోసం తోలు బొమ్మలాట ఆడారు. రాజకీయ అవకాశ వాదం కోసం కోదండరాం లాంటి వాళ్లు పదువుల కోసం తప్పుడు లెక్కలు ప్రచారం చేశారు. ఏది ఏమైనా కాస్త ఆలస్యమైనా సరే నిజం ప్రపంచానికి తెలిసింది. కాళేశ్వరం పేరు చెప్పి నీళ్లివ్వకుండా వున్నారు. కాళేశ్వరానికి ప్రత్యామ్నాయంగా తుమ్మిడి హట్టి దగ్గర బ్యారేజీ నిర్మాణం చేస్తామన్నారు. మూడేళ్ల నుంచి మహారాష్ట్రతో మాట్లాడింది లేదు. తుమ్మిడి హట్టి దగ్గర ప్రాజెక్టు కడితే వచ్చే నీళ్లెన్ని అనే లెక్కలు కూడా సక్కగ తెలియకుండా నీళ్లిస్తామన్నారు. పెండింగ్ ప్రాజెక్టుల దగ్గర తట్టెడు మట్టి కూడా తీయని వాళ్లు కట్టడాల గురించి మాట్లాడారు. బ్యారేజీలు ఎక్కడ కడతారో, ప్రాజెక్టులు ఎక్కడ నిర్మిస్తారో కూడా సరైన అవగాహన లేకుండా రైతుల గురించి, నిర్మాణాల గురించి చెబుతే జనం విన్నారు..నమ్మారు. ఏ నిర్మాణం ఏ బేసిన్‌లో వుందో కూడా తెలియకుండానే నీళ్ల గురించి మాట్లాడారు. అందుకే ఇప్పుడు కేంద్ర సంస్ధల రిపోర్టుతో నోటి మాట లేకుండాచేసుకున్నారు. ఏది ఏమైనా కాలేశ్వరం అనేది ఒక నిర్మాణం కాదు. తెలంగాణ భవిష్యత్తుకు భరోసా. కేసిఆర్ అందించిన కానుక. ఎండిన తెలంగాణ చూసిన కళ్లతో కన్నీళ్లు పెట్టుకొని, ఆ కన్నీళ్లను మళ్లీ తాను కాళేశ్వరం కట్టి మళ్లించిన గోదారి నీళ్లతో కడిగిన నాయకుడు ప్రపంచ చరిత్రలో ఒక్క కేసిఆర్ తప్ప మరొకరు లేరు. దటీజ్ కేసిఆర్. ఒక వ్యక్తి తన జీవిత కాలంలో ఏదో ఒకటి సాధించడమే తక్కువ. అలాంటి కేసిఆర్ నాయకుడుగా తెలంగాణ సాధించారు.పాలకుడిగా కాళేశ్వరం నిర్మించారు. తెలంగాణ కష్టాలు తీర్చారు. ఎడారిలాంటి తెలంగాణను సస్యశ్యామలం చేశారు. ఎడారిలో అడవులు పెంచారన్న దానికన్నా గొప్ప నీటి విజయం తెలంగాణకు అందించారు. సాగు నీటి కష్టాలే కాదు, మంచి నీటి కష్టాలు కూడా ఏక కాలంలో తీర్చారు.తడారిన తెలంగాణ గొంతును ఇక ఎప్పుడూ తడారకుండా చేశారు. తెలంగాణకు కాళేశ్వరం వరప్రదాయిని చేసి, భవిష్యత్తు తెలంగాణకు కేసిఆర్ నీళ్ల కష్టం రాకుండా, కన్నీళ్లు కనిపించకుండా చేశారు.



నిష్పక్షపాత వార్తల నిజరూపం
22ND ANNIVERSARY
నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక



శుక్రవారం 28-08-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 139 రూ॥ 6.00



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888







# నేపాల్‌లో పెను విధ్వంసం

- వందలాదిమంది గల్లంతు
- 4.9 తీవ్రతతో భూకంపం నమోదు
- 500కు పైగా ప్రజలు గల్లంతు
- 12కు పైగా గ్రామాలు ధ్వంసం
- 400 మంది కైలాస్ మానస సరోవర్ యాత్రీకులు గల్లంతు
- వీరిలో 133 మంది భారతీయులు
- క్షణాల్లో కొట్టుకుపోయిన జలవిద్యుత్ కేంద్రాలు
- నేపాల్-చైనా సరిహద్దు వంతెనను కబళించిన వరద
- ప్రమాదంలో వృక్ష-జంతుజాలాల మనుగడ

# భోటే కోషి నదికి ఆకస్మిక వరదలు





**హైదరాబాద్, నేటిధాత్రి:** నేపాల్‌లో భోటే కోషి నది వద్ద సంభవించిన ఆకస్మిక మెరుపు వరదలు భారీ విధ్వంసాన్ని సఅష్టించి, వందలాది మంది గల్లంతు కావడానికి మరియు గ్రామాలు కొట్టుకుపోవడానికి కారణమయ్యాయి. ఈ ఆకస్మిక విపత్తుకు ప్రధాన కారణం టిబెట్-నేపాల్ సరిహద్దు ప్రాంతంలో గ్లేసియల్ కొలాప్స్‌అనగా హిమపాతం లేదా మంచు రిజర్వాయర్లు ఆకస్మికంగా కరిగిపోవడం ఈ వరదలకు ప్రధాన కారణమని నిపుణులు అంచనా వేస్తున్నారు. నిజానికి ఈ ప్రాంతంలో 5.2 తీవ్రతతో రిక్టర్ స్కేల్‌పై భూకంపం నమోదైంది. ఈ గ్లేసియల్ కొలాప్స్ కు ఈ భూకంపం కారణమని అనుమానిస్తున్నారు. ఎలాంటి భారీ వర్షాలు లేని సమయంలోనూ అకస్మికంగా వరద రావడం తో స్థానికులు కోలుకోలేకపోయారు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం సుమారు 384 నుండి 500 మందికి పైగా ప్రజలు, పర్యాటకులు వరదల్లో గల్లంతయ్యారు. 12కి పైగా గ్రామా లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. బహుళ అంతస్తుల హోటళ్లు, భవనాలు క్షణాల్లో నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాయి. భారత్ స్పందించి నేపాల్‌కు సహాయం అందించేందుకు ముందుకు వ చ్చింది.

## పర్యావరణ మార్పులు

పర్యావరణ మార్పుల వల్ల హిమ నదులు వేగంగా కరిగి ప్రమాదకరమైన సరస్సులు ఏర్పడు తున్నాయి. పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వల్ల ఇలాంటి ప్రకఅతి విపత్తుల తీవ్రత విపరీతంగా పెరుగుతోంది. గతంలోనూ ఇక్కడ సంభవించిన పెద్ద భూకంపాలు, కొండచరియలు విరిగిపడటం వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. హిమాలయ నదీ పరీవాహక ప్రాంతాలలో ఇలాంటి ఆకస్మిక వరదలు గతంలోనూ చిన్నస్థాయిలో సంభవించాయి. భవిష్యత్తులో గ్లేసియల్ లేక్‌అవుట్‌బర్స్ట్ ఫ్లడ్స్ మరింత పెరిగే అవకాశం ఉంది. నదీ పరీవాహక ప్రాంతాల్లో నిర్మించే జలవి ద్యుత్ ప్రాజెక్టులు, వంతెనలు, రోడ్లకు శాశ్వత ప్రమాదం పొంచి ఉంది. లక్షలాది మంది ప్రజల జీవనోపాధి, నివాసాలు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది.

## హిమాలయాల్లో సున్నిత పర్యావరణం


హిమాలయాల పర్యావరణం అత్యంత సున్నితమైనది మరియు వేగంగా మార్పులకు లోనవు తోంది. హిమాలయ పర్వత శ్రేణులు భౌగోళికంగా యువ పర్వతాలు కావడం వల్ల ఇక్కడ నేల, రాళ్ల నిర్మాణం స్థిరంగా ఉండదు. దీనికి తోడు వాతావరణ మార్పులు ఈ ప్రాంతాన్ని మరింత ప్రమాదకరంగా మారుస్తున్నాయి. ప్రపంచ సగటు కంటే హిమాలయాల్లో ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతున్నాయి. దీనివల్ల శతాబ్దాల నాటి హిమనదులు వేగంగా కరిగిపోతున్నాయి. మంచు కరగడం వల్ల కొండలపై తాత్కాలిక సరస్సులు ఏర్పడుతున్నాయి. వీటిని 'గ్లేసియల్ లేక్స్' అంటా రు. ఇవి ఒక్కసారిగా బద్దలైతే దిగువ ప్రాంతాలు మునిగిపోతాయి. ఇండియన్ టెక్టోనిక్ ప్లేట్ నిరంతరం యూరేషియన్ ప్లేట్‌ను నెడుతూ ఉండటం వల్ల హిమాలయాల్లో తీవ్రమైన భూగర్భ ఒత్తిడి ఉంటుంది. అందుకే ఈ ప్రాంతం భూకంపాలకు ప్రధాన కేంద్రంగా ఉంది. ఇక్కడి మట్టి, రాళ్లు చాలా సున్నితంగా ఉంటాయి. స్వల్ప వర్షపాతానికే లేదా చిన్న భూకంపాలకే కొండచరియలు విరిగిపడి నదీ ప్రవాహాలను అడ్డుకుంటాయి. హిమాలయాలు ఎన్నో అరుదైన వఅక్షాలు, జంతుజాలానికి (ఉదాహరణకు మంచు చిరుతపులి, కస్తూరి మఅగం) నివాసం. వాతావరణంలో వ చ్చే మార్పుల వల్ల వీటి మనుగడ ప్రమాదంలో పడింది.

## అసలేం జరిగింది?

నేపాల్ భౌగోళికంగా హిమాలయ పర్వత శ్రేణులలో ఉండటం వల్ల అక్కడ ఆకస్మిక ప్రకఅతి విపత్తులు చాలా ఎక్కువగా సంభవిస్తాయి. ముందస్తు హెచ్చరికలు లేదా ఎలాంటి సంకేతాలు లే కుండా నిమిషాల వ్యవధిలో సంభవించిన ఎన్నో విపత్తులు భారీ విధ్వంసాన్ని సఅష్టించాయి. నిన్నటి వరదల్లో కొండచరియల పతనం ఎంత వేగంగా జరిగిందంటే, భూకంప మాపనిపై ఇది 5.2 తీవ్రత కలిగిన భూకంపంలా నమోదైంది. దీనివల్ల భోటే కోషి నదిలో నిమిషాల వ్యవధిలోనే30 మీటర్ల ఎత్తున బురద, మంచుతో కూడిన సునామీ లాంటి ఆకస్మిక వరద దూసుకొచ్చింది. ఈ విపత్తులో 160 మందికి పైగా మరణించగా, కైలాస మానససరోవర యాత్రకు వెళ్లిన 133 మంది భారతీయులతో సహా దాదాపు 400 మందికి పైగా పర్యాటకులు ఆకస్మికంగా గల్లంత య్యారు. టిబెట్ పరిధిలోని లాంగ్టాంగ్ హిమ పర్వతాల ఉత్తర భాగంలో ఉన్న ఒక పెద్ద గ్లేసియల్‌సరస్సు (మంచు కరగడం వల్ల ఏర్పడిన సరస్సు) ఆకస్మికంగా బద్దలైంది. ఎలాంటి వర్షాలు లేకపోయినా, పర్వతం పైభాగంలో సరస్సు కట్ట తెగడంతో లక్షలాది గ్యాలన్ల నీరు భోటే కోషి నదిలోకి ఉప్పొంగింది. ఈ ఆకస్మిక వరద వల్ల నేపాల్, చైనాలను అనుసంధానించే అంతర్జాతీయ సరిహద్దు వంతెన (రసువాగధి బోర్డర్ క్రాసింగ్) మరియు కీలకమైన జలవిద్యుత్ కేంద్రాలు క్షణాల్లో కొట్టుకుపోయాయి.


## గతంలో సంభవించిన వరదలు

2025 జులై నెలలో టిబెట్ పరిధిలోని లాంగ్టాంగ్ హిమ పర్వతాల ఉత్తర భాగంలో ఉన్న ఒక పెద్ద గ్లేసియల్ సరస్సు (మంచు కరగడం వల్ల ఏర్పడిన సరస్సు) ఆకస్మికంగా బద్దలైంది. ఎలాంటి వర్షాలు లేకపోయినా, పర్వతం పైభాగంలో సరస్సు కట్ట తెగడంతో లక్షలాది గ్యాలన్ల నీరు భోటే కోషి నదిలోకి ఉప్పొంగింది. ఈ ఆకస్మిక వరద వల్ల నేపాల్, చైనాలను అనుసంధానించే అంతర్జాతీయ సరిహద్దు వంతెన (రసువాగధి బోర్డర్ క్రాసింగ్) మరియు కీలకమైన జలవిద్యుత్ కేం ద్రాలు క్షణాల్లో కొట్టుకుపోయాయి.



2024 సెప్టెంబర్ నెల వర్షాకాలం ముగిసే సమయంలో నేపాల్ చరిత్రలోనే అత్యంత భారీ మేఘ విస్ఫోట నం సంభవించింది. కేవలం 36 గంటల్లోనే దాదాపు 12.7 అంగుళాల అసాధారణ వర్షపాతం నమోదు కావడంతో బాగ్మతి నది ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహించింది. కొండ ప్రాంతాలలో వందలాది చోట్ల ఏకకాలంలో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ హఠాత్ పరిణా మం వల్ల కాఠ్‌మాండూ లోయతో సహా దేశవ్యాప్తంగా 270 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు, మరియు సుమారు 370 మిలియన్ డాలర్ల ఆస్తి నష్టం వాటిల్లింది.

2015లో వచ్చిన ఖాట్మండు భూకంపం 7.8 తీవ్రతతో ఆకస్మికంగా సంభవించింది. భూగర్భ ప్లేట్ల కదలికల వల్ల ఎలాంటి ముందస్తు సూచన లేకుండా సెకన్ల వ్యవధిలోనే భూమి కంపిం చింది. దీనివల్ల ఎవరూ ఇళ్ల నుండి బయటకు వచ్చే అవకాశం కూడా లేకపోయింది. ఈ భూకంపం వల్ల 9,000 మందికి పైగా మరణించారు. ఎన్నో శతాబ్దాల నాటి చారిత్రక కట్టడాలు కూలిపోయాయి. అంతేకాకుండా, ఈ భూకంపం కారణంగా ఎవరెస్ట్ పర్వతంపై ఆకస్మికంగా భారీ హిమపాతాలు సంభవించి ఎంతోమంది పర్వతారోహకులు మంచులో సమాధి అయ్యారు.



## కేదార్‌నాథ్ విపత్తు మిగిల్చిన పెను విషాదం

ఇక మనదేశం విషయానికి వస్తే 2013 జూన్ 16-17 తేదీలలో భారతదేశంలోని ఉత్తరాఖండ్ రాష్ట్రంలో సంభవించిన కేదార్‌నాథ్ విపత్తు, దేశ చరిత్రలోనే అత్యంత భయంకరమైన ప్రకఅతివైపరీత్యాలలో ఒకటిగా నిలిచింది. హిమాలయ పర్వతాల ఎగువ ప్రాంతంలో సంభవించిన ఈ హఠాత్ పరిణామం వల్ల సుమారు 6,000 మందికి పైగా యాత్రికులు, స్థానికులు ప్రాణాలు కోల్పోయారు. కేదార్‌నాథ్ ఎగువ ప్రాంతంలో జూన్ 15 నుండి 17 మధ్య అసాధారణ రీతిలో భారీ మేఘ విస్ఫోటనం సంభవించింది. సాధారణం కంటే 375% ఎక్కువ వర్షపాతం కేవలం 2-3 రోజుల్లోనే కురిసింది. కేదార్‌నాథ్ ఆలయానికి ఎగువన ఉన్న చోరాబరి హిమనద సరస్సుభారీ వర్షాల వల్ల నిండిపోయి, ఒకేసారి కట్ట తెంచుకుంది. దీనివల్ల లక్షలాది గ్యాలన్ల నీరు, భారీబండరాళ్లు, బురదతో కూడిన సునామీ లాంటి ప్రవాహం ఒక్కసారిగా కిందికి దూసుకొచ్చింది. పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించి నదీ పరీవాహక ప్రాంతాలలో హోటళ్లు, భవనాలు నిర్మించడం వల్ల నీరు సజావుగా సాగడానికి దారి లేక వినాశనం తీవ్రత పెరిగింది. అధికారిక లెక్కల ప్రకారం 6,000 మంది మరణించినట్లు ప్రకటించినప్పటికీ, వేలాది మంది యాత్రికులు నది ప్రవాహంలో గల్లంతయ్యారు. కొన్నేళ్ల తర్వాత కూడా ఆ ప్రాంతంలో మానవ అస్థిపంజరాలు లభ్యమయ్యా యంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కేదార్‌నాథ్ ఆలయ మార్గంలో ఉన్న రాంబాడా, గౌరీకుండ్ వంటి నివాస ప్రాంతాలు, వందలాది హోటళ్లు, రోడ్లు, వంతెనలు క్షణాల వ్యవధిలో మందాకిని నది ఉధఅతికి కొట్టుకుపోయాయి. రహదారులు పూర్తిగా ధ్వంసం కావడంతో లక్షకు పైగా పర్యాటకులు ఆహారం, నీరు లేక కొండలపై చిక్కుకుపోయారు. ఈ విధ్వంసంలో కేదార్‌నాథ్ పట్టణం మొత్తం నాశనమైనప్పటికీ, కేదార్‌నాథ్ ప్రధాన ఆలయం మాత్రం సురక్షితంగా నిలిచింది. కొండ పైనుండి కొట్టుకువచ్చిన ఒక భారీ బండరాయి (భీమ్ శిల) ఆలయానికి వెనుక భాగంలో కచ్చితంగా వచ్చి ఆగింది. ఈ రాయి పైనుండి వచ్చిన వరద నీటిని, బురదను రెండు వైపులా చీల్చివేసి, ప్రధాన ఆలయ కట్టడానికి ఎలాంటి నష్టం జరగకుండా కాపాడింది.

## హై అలర్ట్ లో బిహార్ మరియు యు.పి.

నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక మెరుపు వరదల కారణంగా భారతదేశంలోని బీహార్ మరి యు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం హై అలర్ట్ లో ఉంచింది. నేపాల్ సరిహద్దుకు ఆనుకుని ఉన్న ఈ రెండు రాష్ట్రాల్లోని సుమారు 9 కి పైగా జిల్లాలలో తీవ్రమైన వరద ముప్పు పొంచి ఉంది. నేపాల్‌లోని కొండలు, హిమనదుల నుండి ఉద్భవించే గండక్ (నారాయణి), కోసి, ఘాగ్రా, రాప్తి, మరియు శారదా నదులు నేరుగా బీహార్, ఉత్తరప్రదేశ్ మైదాన ప్రాంతాల్లోకి ప్రవహిస్తాయి. నేపాల్‌లో వచ్చే ఆకస్మిక వరద నీరంతా కేవలం 12 నుండి 15 గంటల్లోనే ఈ రా ష్ట్రాల్లోకి ప్రవేశిస్తుంది. నేపాల్‌లో మంచు కొండచరియలు విరిగిపడటం వల్ల నదుల్లో నీటి మ ట్టం ప్రమాదకర స్థాయికి చేరింది. వరద ఉధఅతి తట్టుకోలేక నేపాల్ బ్యారేజీల గేట్లను ఎత్తివేయడంతో లక్షలాది క్యూసెక్కుల నీరు భారతదేశం వైపు దూసుకొస్తోంది. ముందస్తు రక్షణ చర్యగా బీహార్‌లోని వాల్మీకి నగర్ వద్ద ఉ న్న గండక్ బ్యారేజీకి చెందిన అన్ని 36 గేట్లను అధికారులు పూర్తిగా తెరిచి నీటిని కిందకు వదులుతున్నారు. బిహార్‌లో గండక్, కోశి నదుల వల్ల పశ్చిమ చంపారన్, తూర్పు చంపారన్, గోపాల్‌గంజ్, ముజఫర్‌పూర్ లు పెను వరద ప్రమాదాన్ని ఎదుర్కొంటు న్నాయి. గండక్, ఘాగ్రా, రాప్తి నదుల కారణంగా ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్, కుషీనగర్, గోరఖ్‌పూర్ పరిసర ప్రాంతాలకు ఆకస్మిక వరదముప్పు పొంచివుంది.





## రవాణా వ్యవస్థకు అంతరాయం

నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక మెరుపు వరదల ప్రభావం కారణంగా భారతదేశంలోని సరిహద్దు రాష్ట్రాలైన బీహార్, ఉత్తరప్రదేశ్ లలో రవాణా వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నది. నేపాల్ నుండిగండక్ (నారాయణి), కోసి నదుల్లోకి అసాధారణ రీతిలో భారీగా వరద నీరు వచ్చి చేరడంతో, రైలు మరియు రోడ్డు మార్గాలకు పెద్ద ఎత్తున అంతరాయం ఏర్పడింది. నేపాల్ సరిహద్దుకు ఆనుకుని ఉ న్న బీహార్‌లోని సమస్తీపూర్ రైల్వే డివిజన్ ను అధికారులు హై అలర్ట్‌లో ఉంచారు. వరద నీరు రైల్వే వంతెనలు, కల్వర్టులను ముంచెత్తే ప్రమాదం ఉండటంతో రైల్వే ట్రాక్‌ల భద్రతపై నిరంతర నిఘా ఏర్పాటు చేశారు. ప్రమాదకరంగా మారిన కొన్ని లోతట్టు మార్గాలలో రైళ్ల వేగాన్ని తగ్గించారు. నదీ తీరాలకు సమీపంలో ఉన్న రైల్వే లైన్లపైకి నీరు చేరే ముప్పు పొంచి ఉండ టంతో, ప్రయాణికుల భద్రత దఅష్ట్యా పలు ప్యాసింజర్ రైళ్లను రద్దు చేయడం లేదా వాటి మార్గాలను దారిమళ్లించడం చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్ సరిహద్దుల్లోని ఖుషీనగర్ జిల్లా పరిసర ప్రాంతాలలో భారీగా నీరు నిలిచిపోయింది. దీనివల్ల శివ్‌పూర్, బసంత్‌పూర్, మర్చావా వంటి గ్రామాలను భారతదేశంలోని ప్రధాన నగరాలతో అనుసంధానించే రహదారులు



మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి












నిష్పాక్షికమైన వార్తల నిజరూపం

22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

శుక్రవారం 28-08-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 139 రూ॥ 6.00







ఛీఫ్ ఎడిటర్

కట్టా రాఘవేందర్ రావ్

9063524136, 9908658888








# Massive devastation in Nepal



- 4.9 magnitude earthquake recorded
- Over 500 people missing
- More than 12 villages destroyed
- 400 Kailash Mansarovar pilgrims missing
- 133 Indians among the missing
- Hydroelectric power plants swept away in moments
- Floodwaters swallowed the Nepal-China border bridge
- Survival of flora and fauna at risk

# Flash floods in the Bhote Koshi River





**Hyderabad , Neti Dhathri :** Flash floods in the Bhote Koshi River in Nepal have caused massive destruction, leaving hundreds missing and washing away villages. Experts estimate that the primary cause for this sudden disaster was a glacial collapse—specifically, an avalanche or the sudden melting of ice reservoirs—in the Tibet-Nepal border region. Notably, an earthquake measuring 5.2 on the Richter scale was recorded in the area, and it is suspected that this earthquake triggered the glacial collapse. Locals were left reeling as the flash flood struck unexpectedly, even in the absence of heavy rainfall. According to available information, over 384 to 500 people—including tourists—have gone missing in the floods. More than 12 villages have been completely destroyed. Multi-story hotels and buildings were swept away by the rushing waters in mere moments. India has stepped forward to provide assistance to Nepal.

## Environmental Changes

Glaciers are melting rapidly due to these changes, leading to the formation of dangerous lakes. The disruption of ecological balance is drastically increasing the severity of such natural disasters. In the past, major earthquakes and landslides in the region have claimed thousands of lives. Flash floods of this nature have occurred on a smaller scale in Himalayan river basins previously. There is a likelihood that Glacial Lake Outburst Floods (GLOFs) will increase in the future. Hydroelectric projects, bridges, and roads constructed in river basins face a constant threat. The livelihoods and homes of hundreds of thousands of people are at risk.

## Sensitive Environment in the Himalayas

The Himalayan environment is extremely sensitive and subject to rapid change. Since the Himalayan mountain ranges are geologically young mountains, the soil and rock structure here is not stable. In addition, climate change is making this region more dangerous. Temperatures in the Himalayas are rising faster than the global average. This is causing centuries-old glaciers to melt faster. The melting of ice is forming temporary lakes on the mountains. These are called 'glacial lakes'. If these suddenly break, the lower areas will be submerged. As the Indian tectonic plate is constantly pushing the Eurasian plate, there is severe underground pressure in the Himalayas. That is why this region is a major epicenter of earthquakes. The soil and rocks here are very sensitive. Even a slight rainfall or small earthquakes can cause landslides and block river flows. The Himalayas are home to many rare plants and animals (for example, the snow leopard and the musk deer). Their survival is threatened by climate change.

## What really happened?

Nepal is geographically located in the Himalayan mountain range, so sudden natural disasters are very common there. Many disasters that occur within minutes without any prior warning or any signs have caused huge destruction. The landslides in yesterday's floods were so fast that it was registered as a 5.2 magnitude earthquake on the seismo meter. This caused a tsunami-like flood of mud and snow up to 30 meters high in the Bhote Koshi River within minutes. The disaster killed more than 160 people and left more than 400 tourists, including 133 Indians on a Kailash Mansarovar pilgrimage, missing. A large glacial lake (a lake formed by melting snow) in the northern part of the Langtang Mountains in Tibet suddenly burst. Despite no rain, the lake's dam broke at the top of the mountain, sending millions of gallons of water into the Bhote Koshi River. The flash flood washed away the international border bridge (Rasuagadhi Border Crossing) connecting Nepal and China and a key hydroelectric power station.

## Past Floods

In July 2025, a large glacial lake situated in the northern part of the Langtang mountain range in Tibet suddenly burst. Despite the absence of rainfall, the failure of the lake's natural dam caused millions of gallons of water to surge into the Bhote Koshi River. This flash flood instantly swept away the international border bridge connecting Nepal and China (Rasuwagadhi border crossing) as well as critical hydroelectric power plants.

In September 2024, towards the end of the monsoon season, Nepal experienced one of the most massive cloudbursts in its history. An extraordinary 12.7 inches of rainfall was recorded in just 36 hours, causing the Bagmati River to flow above danger levels. Simultaneous landslides occurred in hundreds of locations across the hilly regions. This sudden event claimed over 270 lives nationwide—including in the Kathmandu Valley—and resulted in property damage estimated at approximately $370 million.

The 2015 Kathmandu earthquake struck suddenly with a magnitude of 7.8. Triggered by the movement of tectonic plates, the ground shook violently within seconds, leaving no time for any warning; consequently, people did not even have the chance to escape their homes. More than 9,000 people lost their lives due to this earthquake. Centuries-old historical structures collapsed. Furthermore, the earthquake triggered massive, sudden avalanches on Mount Everest, burying many mountaineers in the snow.

## The Immense Tragedy of the Kedarnath Disaster

Turning to our own country, the Kedarnath disaster—which struck the state of Uttarakhand on June 16–17, 2013—stands as one of the most devastating natural calamities in India's history. This sudden event in the upper reaches of the Himalayas claimed the lives of over 6,000 pilgrims and locals. An unprecedented cloudburst occurred in the region above Kedarnath between June 15 and 17; rainfall levels reached 375% above normal within just two to three days. The Chorabari Glacier lake, situated above the Kedarnath temple, overflowed due to the torrential rains and its embankment suddenly breached. This unleashed a tsunami-like torrent of millions of gallons of water, massive boulders, and mud rushing downwards. The severity of the destruction was exacerbated by the construction of hotels and buildings in river catchment areas in violation of environmental regulations, which obstructed the natural flow of water. Although official figures put the death toll at 6,000, thousands of pilgrims went missing in the river's torrent. The fact that human skeletons were found in the area even years later illustrates the severity of the situation. Settlements like Rambada and Gauri Kund, along with hundreds of hotels, roads, and bridges along the route to the Kedarnath temple, were swept away in moments by the raging Mandakini River. With roads completely destroyed, over a hundred thousand tourists were stranded in the mountains without food or water. While the entire town of Kedarnath was devastated, the main temple remained intact. A massive boulder (known as 'Bhim Shila') that had rolled down from the mountain came to a halt right behind the temple; it split the oncoming floodwaters and debris, diverting them to either side and protecting the main structure from damage.


## Bihar and UP on High Alert

The Central Government has placed the Indian states of Bihar and Uttar Pradesh on high alert due to flash floods in Nepal. More than nine districts across these two states, which share a border with Nepal, face a severe flood threat. Rivers such as the Gandak (Narayani), Kosi, Ghag hara, Rapti, and Sharda—origina ting from the hills and glaciers of Nepal—flow directly into the plains of Bihar and Uttar Pradesh. Floodwaters from Nepal reach these states within just 12 to 15 hours. Water levels in the rivers have reached dangerous marks due to avalanches and landslides in Nepal. With the gates of barrages in Nepal being opened to cope with the surge, hun dreds of thousands of cusecs of water are rushing towards India. As a preca utionary measure, officials have fully opened all 36 gates of the Gandak Barrage at Valmiki Nagar in Bihar to release the water downstream. In Bihar, the districts of West Champaran, East Champaran, Gopalganj, and Muzaffarpur are facing a massive flood threat due to the Gandak and Kosi rivers. Meanwhile, the districts of Maharajganj, Kushinagar, and Gorakhpur in Uttar Pradesh, along with their surrounding areas, are at risk of flash floods caused by the Gandak, Ghaghara, and Rapti rivers.

## Disruption to Transport Systems

Transport systems in the Indian Border States of Bihar and Uttar Pradesh have been severely affected by flash floods originating in Nepal. An unprecedented surge of floodwaters flowing from Nepal into the Gandak (Narayani) and Kosi rivers has caused major disruptions to both rail and road networks. Officials have placed the Samastipur Railway Division—which borders Nepal—on high alert. Continuous monitoring of railway tracks is underway due to the risk of floodwaters submerging railway bridges and culverts. Train speeds have






been reduced on certain low-lying routes that have become hazardous. With the threat of water encroaching upon railway lines near riverbanks, several passenger trains are being cancelled or diverted to ensure passenger safety. Extensive water logging has occurred in areas surrounding the Kushinagar district along the Uttar Pradesh-Bihar border. Consequently, roads connecting villages such as Shivpur, Basantpur, and Marcha wa to major Indian cities have been completely inundated. Vehicular movement has come to a complete halt as local streams and canals have overflowed onto the roads, effectively cutting off access for smaller vehicles like two-wheelers and auto-rickshaws. Cross-border trade and transport between India and Nepal have been disrupted after approximately 19 motorable bridges and 40 kilometers of roads were washed away in Nepal's interior regions. However, the Delhi Transport Corporation stated that the Delhi-Kathmandu international bus service has not been cancelled for the time being and that the situation is being constantly monitored. Despite the disruption to regular transport, the Indian government has deployed heavy transport aircraft from the Air Force—such as the C-130J Super Hercules and C-17 Globemaster—to rescue Indians stranded in Nepal and deliver relief supplies.



# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY



శుక్రవారం 28-08-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 139 రూ॥ 6.00


## రాఖీ పౌర్ణమి.. అన్నా చెల్లెళ్ల ప్రేమకు ప్రతీక



●రక్షాబంధన్ వేడుకలకు సర్వం సిద్ధం

●రాఖీలతో కళకళలాడుతున్న మార్కెట్లు

హైదరాబాద్, నేటిధాత్రి:

'రక్ష' అంటే రక్షణ, 'బంధన' అంటే కట్టడం. సోదరి తన సోదరుడు క్షేమంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటూ చేతికి రాఖీ కడుతుంది. సోదరుడు తనకు ఎల్లప్పుడూ అండగా

07 లో

## ఖేలో ఇండియా సంవాద్

●దేశాభివృద్ధిలో యువత.. క్రీడాశక్తి కీలకం

●క్రీడాకారులకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు




న్యూఢిల్లీ, నేటిధాత్రి:

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా దేశ యువత, క్రీడాకారులకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం నిర్వహించిన 'ఖేలో ఇండియా సంవాద్' కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న ఆయన.. దేశవ్యాప్తంగా ఉన్న యువ అథ్లెట్లతో సంభాషించారు. క్రీడలు కేవలం పతకాలు సాధించేందుకు మాత్రమే కాదని.. యువతలోని చైతన్యాన్ని మేల్కొలిపే సాధనాలని మోదీ అన్నారు. ఆటలు యువశక్తిని వెలికితీస్తాయని, దేశ అభివృద్ధికి యువశక్తితో పాటు క్రీడాశక్తి కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు.

## పర్యావరణహితంగా గణేష్ ఉత్సవాలు

●హైదరాబాద్‌లో లక్ష మట్టి విగ్రహాలు ఉచితం

●మూడు పరిమాణాల్లో మట్టి గణనాథుల పంపిణీ

హైదరాబాద్, నేటిధాత్రి:

గణేష్ ఉత్సవాలను పర్యావరణ హితంగా నిర్వహించాలని జీహెచ్‌ఎంసీ పిలుపునిచ్చింది. నిమజ్జనంతో నీటి వనరులు కలుషితం కాకుండా ఈ ఏడాది నగరవ్యాప్తంగా లక్ష మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేయనుంది.




07 లో

జీహెచ్‌ఎంసీ పరిధిలోని సర్కిల్, జోనల్ కార్యాలయాల ద్వారా సెప్టెంబర్ రెండో








# ఉద్యోగులతో పెట్టుకుంటే .... శంకరగిరి మాన్యాలే!

## ఆరు డీఏలు పెండింగ్ పెట్టిన ఏకైక ప్రభుత్వం రేవంత్‌దే

●ఈహెచ్‌ఎస్ అమలుపై నిర్లక్ష్యం.. రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు 15 శాతం కమీషన్ ఆరోపణలు

●ఉద్యోగుల ధర్నాకు హరీశ్‌రావు మద్దతు.. హనుమకొండలో మాజీ మంత్రిని అరెస్టు చేసిన పోలీసులు



హనుమకొండ, నేటిధాత్రి:

ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ కలెక్టరేట్ వద్ద టీఎన్‌జీవోలు చేపట్టిన ధర్నాకు మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు హాజరై సంఘీభావం తెలిపారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లకు బీఆర్‌ఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. అనంతరం హరీశ్‌రావును పోలీసులు అరెస్టు చేసి సుబేదారి పోలీస్ స్టేషన్‌కు తరలించడంతో ఉద్రిక్తత నెలకొంది.

### 'ఆరు డీఏలు.. పీఆర్సీకి మోక్షం లేదు'

దేశంలో ఆరు డీఏలు పెండింగ్‌లో పెట్టిన ఏకైక ప్రభుత్వం రేవంత్‌రెడ్డి ప్రభుత్వమేనని హరీశ్‌రావు ఆరోపించారు. ఎన్నికల సమయంలో సీపీఎస్ ఉద్యోగులను ఓపీఎస్‌లోకి మారుస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చి మూడేళ్లు దగ్గరపడుతున్నా అమలు చేయలేదన్నారు. పీఆర్సీ ఊసే లేదని విమర్శించారు. నాడు కేసీఆర్ ప్రభుత్వం 73 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ ఇచ్చి ఉద్యోగులను గౌరవించిందని గుర్తుచేశారు. పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేసి, మెరుగైన పీఆర్సీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### ఈహెచ్‌ఎస్ పేరుతో ఉద్యోగులకు మోసం

ఉద్యోగుల ఆరోగ్య భద్రత కోసం గతంలో ఒక శాతం కాంట్రిబ్యూషన్‌తో ఈహెచ్‌ఎస్ అమలు చేశామని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం దానిని 1.5 శాతానికి పెంచి జీతాల నుంచి డబ్బులు కట్ చేస్తోందని ఆరోపించారు. అయితే ఆసుపత్రులతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోకపోవడంతో ఈహెచ్‌ఎస్ సేవలు అందడం లేదన్నారు.

ఈహెచ్‌ఎస్ అమలు చేయకుండానే ఉద్యోగుల జీతాల నుంచి డబ్బులు ఎందుకు కట్ చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. 'మీరు సర్కార్ నడుపుతున్నారా.. సర్కస్ నడుపుతున్నారా?' అని తీవ్రస్థాయిలో విమర్శించారు.

### 'రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు కమీషన్ ఏంటి?'

రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం 15 శాతం కమీషన్ అడుగుతున్నారంటూ ఓ బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసిన విషయాన్ని హరీశ్‌రావు ప్రస్తావించారు. ప్రభుత్వానికి వెన్నెముకలాంటి ఉద్యోగులను ఎందుకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### సచివాలయంలోకి నో ఎంట్రీ

తాను ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఉద్యోగ సంఘాల నేతలు ఎప్పుడైనా వచ్చి కలిసేవారని హరీశ్‌రావు అన్నారు. ఇప్పుడు సచివాలయంలోకి వెళ్లాలంటే పోలీసు బందోబస్తు, భద్రతా తనిఖీలు దాటాల్సి వస్తోందని విమర్శించారు. ఉద్యోగులను సచివాలయంలోకి అనుమతించకుండా








### ధర్నాకు అనుమతిచ్చి.. అరెస్టు ఎందుకు?

పోలీసుల ముందస్తు అనుమతితో నిర్వహించిన ఉద్యోగుల ధర్నాలో పాల్గొంటే అరెస్టు చేస్తారా అంటూ బీఆర్‌ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు మద్దతు తెలిపినందుకే హరీశ్‌రావును నిర్బంధించారని ఆరోపించారు. హరీశ్‌రావుతో పాటు వరంగల్ జిల్లా బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులను కూడా పోలీసులు అరెస్టు చేసి సుబేదారి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

### స్టేషన్ ఎదుట బీఆర్‌ఎస్ ఆందోళన

హరీశ్‌రావు అరెస్టు వార్త తెలియడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బీఆర్‌ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున సుబేదారి పోలీస్ స్టేషన్‌కు తరలివచ్చాయి. స్టేషన్ ఎదుట బైఠాయించి కాంగ్రెస్ ప్రభుత్వానికి, పోలీసుల తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 'ముఖ్యమంత్రి డౌన్ డౌన్' అంటూ నినాదాలతో స్టేషన్ పరిసరాలు మార్మోగాయి. అరెస్టు చేసిన హరీశ్‌రావుతో పాటు బీఆర్‌ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### 'ఉద్యోగులతో పెట్టుకుంటే రోజులు దగ్గరపడ్డట్లే'

ఉద్యోగులు, ఉపాధ్యాయులతో పెట్టుకుంటే ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డట్లేనని హరీశ్‌రావు హెచ్చరించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలనే ఉద్యోగులు అమలు చేయాలని కోరుతున్నారని పేర్కొన్నారు. వారి న్యాయమైన పోరాటానికి బీఆర్‌ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.



## మిర్ ఆలం చెరువుకు మహర్దశ



●పర్యాటక కేంద్రంగా అభివృద్ధి

●ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణం

●పనులను పరిశీలించిన సీఎం రేవంత్

హైదరాబాద్, నేటిధాత్రి:

హైదరాబాద్ నగరంలోని చారిత్రక ప్రాధాన్యం కలిగిన మిర్ ఆలం చెరువుకు తెలంగాణ ప్రభుత్వం సరికొత్త హంగులు అద్దబోతోంది. కుటుంబ సమేతంగా వచ్చి రోజంతా ప్రకృతి అందాలు, జలక్రీడలు, వినోదాన్ని ఆస్వాదించేలా దీనిని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం మిర్ ఆలం చెరువును ఆకస్మికంగా పరిశీలించారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సుందరీకరణ పనులు, సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణ పురోగతిని అధికారులతో సమీక్షించిన సీఎం.. పనులన్నింటినీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు

12 లో

## ఈవీ పథకం కింద ఆటో డ్రైవర్లకు సాయం

### రూ.200 కోట్లు కేటాయిస్తూ జీవో జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్, నేటిధాత్రి:

పెట్రోల్, డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం 'తెలంగాణ ఆటోరిక్షా ఎలక్ట్రిక్ కన్వర్షన్ స్కీమ్-2026'ను అమలు చేయనుంది. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి పథకానికి ఆమోదం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 18,766 ఆటోలను ఎలక్ట్రిక్ ఆటోలుగా మార్చేందుకు రూ.200 కోట్లు కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

ఇంధన ధరలు, నిర్వహణ ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న ఆటో డ్రైవర్లకు ఈ పథకం ఉపశమనం



కలిగించనుంది. ఎలక్ట్రిక్ ఆటోలతో ఇంధన వ్యయం తగ్గడంతో దీర్ఘకాలికంగా డ్రైవర్లకు ఆర్థిక ప్రయోజనం చేకూరనుంది.

## ఏఐసీసీ పరిధిలో కొండా సురేఖ వ్యవహారం

●అధిష్ఠానం తీసుకునే నిర్ణయం అందరికీ శిరోధార్యం

●కాంగ్రెస్‌లో వ్యక్తిగత కోపాలకు తావు లేదన్న మహేశ్ గౌడ్



నిజామాబాద్, నేటిధాత్రి:

మంత్రి కొండా సురేఖ అంశం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారాన్ని రేపుతున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి

07 లో

## నేడు ఎథిక్స్ కమిటీ భేటీ

●కడియంపై వ్యాఖ్యలతో కౌశిక్‌కు నోటీసులు

●కక్ష సాధింపు చర్యలంటూ వేముల ఆగ్రహం



హైదరాబాద్, నేటిధాత్రి:

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి ఎథిక్స్ కమిటీ నోటీసులు జారీ చేసింది. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై చేసిన వ్యాఖ్యలపై ఈ నెల 29న అసెంబ్లీ కమిటీ హాల్--1లో ఉదయం 11 గంటలకు ఎథిక్స్ కమిటీ విచారణ చేపట్టనుంది.

కౌశిక్‌రెడ్డిని దోషిగా నిలబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. ఎథిక్స్ కమిటీ పేరుతో ప్రతిపక్షంపై కక్ష సాధిస్తున్నారని మండిపడ్డారు.

## సీట్ల పెంపును వ్యతిరేకిస్తాం



●యథావిధిగా లోక్‌సభ నియోజకవర్గాలు

●మరో 25 ఏళ్లపాటు ప్రస్తుత స్థానాలే కొనసాగాలి

●ప్రస్తుత సీట్లకు అనుగుణంగా 33 శాతం మహిళా రిజర్వేషన్లు

●ప్రధాని మోదీకి కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

లోక్‌సభ నియోజకవర్గాలను యథావిధిగా కొనసాగిస్తూ, మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. డీలిమిటేషన్‌పై వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని పార్టీల అభిప్రాయాలను తీసుకోవాలని కోరింది. ఈ మేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు.

ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాలను మరో 25 ఏళ్లపాటు కొనసాగించాలని ఖర్గే పేర్కొన్నారు. రాష్ట్రాల వారీగా ఉన్న లోక్‌సభ స్థానాల్లోనూ ఎలాంటి మార్పులు చేయొద్దని సూచించారు. డీలిమిటేషన్ దేశ రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపే కీలక అంశమని, నిర్ణయం తీసుకునే ముందు అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కోరారు. రాష్ట్రాల అభిప్రాయాలకూ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

### 2029 నుంచే మహిళలకు 33 శాతం

2029 లోక్‌సభ

12 లో

## జన్‌ధన్ డిపాజిట్లు రూ.3.17 లక్షల కోట్లు



●59 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలు

●వివరాలు వెల్లడించిన కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

దేశవ్యాప్తంగా జన్‌ధన్ ఖాతాల్లో మొత్తం డిపాజిట్లు రూ.3.17 లక్షల కోట్లకు చేరాయి. ప్రజలు 59 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలను తెరిచారు. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ వివరాలను వెల్లడించింది.

జన్‌ధన్ పథకం బ్యాంకింగ్, ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి నిదర్శనమని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరీ పేర్కొన్నారు. మొత్తం ఖాతాల్లో 78 శాతం గ్రామీణ, నగర ప్రాంతాల్లో ఉండగా.. 56 శాతం ఖాతాలు మహిళల పేరిటే ఉండటం విశేషమన్నారు.

### 41.29 కోట్ల రూపే కార్డులు

ఖాతాదారులకు ఇప్పటివరకు 41.29 కోట్లకు పైగా రూపే డెబిట్ కార్డులు జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఖాతాల ద్వారా ఉచిత ప్రమాద బీమా, పెన్షన్ సదుపాయాలు కల్పిస్తున్నారు. కనీస నిల్వ లేకుండానే రూ.10 వేల వరకు ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యం, ముద్రా రుణాలు పొందే అవకాశం కల్పించారు. జన్‌ధన్-ఆధార్-మొబైల్ అనుసంధానం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ అవుతున్నాయని తెలిపారు.

### 2014లో ప్రారంభం


2014 ఆగస్టు 28న ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం నిరుపేదలకు సైతం బ్యాంకింగ్ సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి జన్‌ధన్ యోజనను ప్రారంభించింది. దేశంలోని ప్రతి కుటుంబానికి కనీసం ఒక బ్యాంకు ఖాతా ఉండేలా చూడడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. జన్‌ధన్ ఖాతాలను కనీస నిల్వ లేకుండానే నిర్వహించుకోవచ్చు. అయితే చెక్కు సౌకర్యం పొందాలంటే ఖాతాలో కనీస బ్యాలెన్స్ ఉండాలనే నిబంధన ఉంది.

# ఓబీసీ పరకాల మండల అధ్యక్షుడిగా రాసమల్ల నవీన్



**పరకాల, నేటిధాత్రి:** భారతీయ జనతా పార్టీ పరకాల మండల ఓబీసీ విభాగానికి నూతన అధ్యక్షుడిగా రాసమల్ల నవీన్‌ను నియమించారు. హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు బీజేపీ పరకాల మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కాసగాని రాజ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పరకాల మండలంలో ఓబీసీ విభాగాన్ని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు నవీన్ కృషి చేయాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ఓబీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. నూతన అధ్యక్షుడు రాసమల్ల నవీన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఓబీసీ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ జిల్లా, మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఓబీసీ వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడుతానని అన్నారు. పరకాల మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని తెలిపారు. రాసమల్ల నవీన్ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని కాసగాని రాజ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నవీన్‌కు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# కోహీర్ లో రోడ్డు ప్రమాదం ఇద్దరు స్పాట్ డెత్.




**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలం సజ్జాపూర్ గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే స్పాట్ డెత్ అయిన సంఘటన జరిగింది ఆటో లారీ ఢీకొన సంఘటనలో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు మృతులు జెడంపేట గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు

# మైన్స్ ఏడీ ఇళ్లు కార్యాలయంలో ఏసీబీ సోదాలు

- ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలపై 12 చోట్ల ఏకకాలంలో తనిఖీలు..
- ములుగు, భూపాలపల్లిలో ఇసుక అక్రమ రవాణా వ్యవహారంపైనా ఆరా...
- ఇటీవలే ఉత్తమ అధికారిగా అవార్డు.. ఇంతలోనే ఏసీబీ దాడులు....



**భూపాలపల్లి, నేటిధాత్రి:** ఇసుక అక్రమ రవాణా వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న భూపాలపల్లి జిల్లా మైన్స్ ఏడీ (సహాయ సంచాలకులు, గనులు--భూగర్భ శాఖ) బొజ్జ జయరాజ్‌పై ఏసీబీ అధికారులు గురిపెట్టారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలపై వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో గురువారం ఉదయం నుంచి విస్తృతంగా సోదాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్ బోడుప్పల్‌లోని ఆయన నివాసంతో పాటు భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్‌లోని మైన్స్ ఏడీ కార్యాలయం సహా మొత్తం 12 ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు ఏకకాలంలో తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. భూపాలపల్లి కలెక్టరేట్‌లోని మైన్స్ ఏడీ కార్యాలయంలో ఏసీబీ ఇన్‌స్పెక్టర్ నేతృత్వంలోని బృందం సంబంధిత రికార్డులు, ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించింది ఏసీబీ అధికారులు ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భూపాలపల్లి జిల్లాలో ఉత్తమ అధికారిగా జయరాజ్ అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న కొద్ది రోజులకే ఆయన నివాసాలు, కార్యాలయాలపై ఏసీబీ సోదాలు జరగడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. సోదాల్లో లభించే నగదు, ఆస్తుల వివరాలు, కీలక పత్రాల ఆధారంగా తదుపరి చర్యలపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని ఏసీబీ అధికారం తెలిపారు





# ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**గణపురం, నేటిధాత్రి:** గణపురం ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్‌లో రక్షాబంధన్ వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ప్రేమ, ఆప్యాయత, పరస్పర గౌరవం, రక్షణ వంటి పవిత్రమైన బంధాన్ని తెలియజేసే రక్షాబంధన్ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా బాలికలు బాలురకు ప్రేమతో రాఖీలు కట్టి, వారిని తమ సోదరులుగా భావిస్తూ సోదర--సోదరీమణుల అనుబంధాన్ని చాటుకున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, పరస్పరం ప్రేమ, గౌరవం, ఆప్యాయతలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎల్. కృష్ణ మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగ యొక్క విశిష్టతను, ప్రాముఖ్యతను వివరించారు. ప్రేమ, బాధ్యత, పరస్పర గౌరవం, ఐక్యత, ఒకరినొకరు ఆదరించుకోవడం వంటి మంచి విలువలను విద్యార్థులు జీవితాంతం పాటించాలని సూచించారు. కరస్పాండెంట్ పి. శివ శంకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. డైరెక్టర్లు ఎల్. యాదగిరి ఎస్. జగన్ రెడ్డి కార్యక్రమానికి హాజరై విద్యార్థులను అభినందించారు. పండుగలలోని గొప్ప సందేశాలను, విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని వారు సూచించారు. ఈ వేడుకల్లో పాఠశాలలోని ఉపాధ్యాయులందరూ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. రక్షాబంధన్ వేడుకలు పాఠశాల ప్రాంగణంలో ఆనందభరిత వాతావరణాన్ని నెలకొల్పాయి. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ప్రేమ, సోదరభావం, ఐక్యత, పరస్పర గౌరవం మానవతా విలువలను పెంపొందించేలా సాగింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు పరస్పరం రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసుకోవడంతో కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ముగిసింది.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ఎమ్మెల్యే



**చిట్యాల, నేటిధాత్రి:** భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల మండలంలో జూకల్,చిట్యాల గ్రామాల రైతు వేదికలో ఒ జడలపేట మరియు అందుకు తండా గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమాల్లో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రతి అర్హత గల కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలనే లక్ష్యంతో స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తోందని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పారదర్శకంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతాయని అన్నారు. అనంతరం ముచినపర్తి,గుంటూరుపల్లి, ఒడితల, దూత్పల్లీ గ్రామాల్లో మహిళా సంఘాలకు సంబంధించిన వివో భవనాల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతకు స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. వివో భవనాల నిర్మాణం పూర్తయిన తర్వాత మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, ఆర్థిక కార్యకలాపాల నిర్వహణకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి, రైతుల సంక్షేమం, పేదల జీవన ప్రమాణాల మెరుగుదలకు కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో తాసిల్దార్ వసంతరావు, ఎంపీడీవో జయశ్రీ, , చిట్యాల గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దబ్బెట అనిల్, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ గంగాధర రవీందర్, ఆయా గ్రామాల సర్పంచులు, సంబంధిత శాఖ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

- మరమ్మతులు చేపడితే ఇళ్లలోకి వచ్చి ఉంటామని లబ్ధిదారుల వేడుకోలు...
- చుట్టూ చెట్లపొదలతో విషసర్పాల భయం..
- డ్రైనేజీ, మంచినీటి సౌకర్యం కరువు ---
- పగిలిన కిటికీలు, తలుపులు..





**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** పేద, నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ప్రస్తుతం రామకృష్ణాపూర్ పట్టణంలో నిర్మించి లబ్ధిదారులకు అప్పగించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు సమస్యల వలయంలో చిక్కుకున్నాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ పూర్తిస్థాయిలో మౌలిక వసతులు అందుబాటులో లేకపోవడం, ఇప్పటికే ఉన్న ఇళ్లకు మరమ్మతులు చేయకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు.

**పగిలిన కిటికీలు.. దెబ్బతిన్న తలుపులు...** డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలోని పలు కిటికీలు, తలుపులు పగిలిపోయి ఉండటంతో ఇళ్ల పరిస్థితి అధ్వానంగా మారిందని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. చిన్నచిన్న మరమ్మతులు చేయించుకునే ఆర్థిక స్థోమత కూడా తమకు లేకపోవడంతో ప్రభుత్వమే పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని వారు కోరుతున్నారు. తలుపులు, కిటికీలు సరిచేసి, ఇళ్లను నివాసయోగ్యంగా మార్చితే తాము కుటుంబాలతో సహా వచ్చి నివసించేందుకు సిద్ధంగా ఉన్నామని పలువురు లబ్ధిదారులు చెబుతున్నారు.

**డ్రైనేజీ వ్యవస్థ లేక ఇబ్బందులు...** డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగునీటి సమస్య తలెత్తుతోందని స్థానికులు వాపోతున్నారు. మురుగునీరు సక్రమంగా వెళ్లేలా కాలువలు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదని వారు అంటున్నారు. వర్షాలు కురిసే సమయంలో నీరు నిలిచిపోవడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని, దోమల బెడద కూడా పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మంచినీటి కోసం ఎదురుచూపులు...** ఇళ్లకు మంచినీటి సౌకర్యం కూడా పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడం లబ్ధిదారులకు మరో ప్రధాన సమస్యగా మారింది. తాగునీరు, రోజువారీ అవసరాలకు నీటి కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోందని వారు పేర్కొంటున్నారు. పేద కుటుంబాలకు కేటాయించిన ఇళ్ల వద్ద కనీస మౌలిక వసతుల్లో ఒకటైన మంచినీటి సదుపాయాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

**చుట్టూ చెట్లపొదలు.. విషసర్పాల భయం....** డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల చుట్టుపక్కల చెట్లు, చెట్లపొదలు విపరీతంగా పెరిగిపోవడంతో పరిసరాలు నిర్మానుష్యంగా మారుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. పొదలు, చెత్తాచెదారం తొలగించకపోవడంతో విషసర్పాలు, ఇతర కీటకాలు ఇళ్ల పరిసరాల్లోకి వచ్చే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని చెబుతున్నారు. వెంటనే పొదలను తొలగించి పరిసరాలను శుభ్రం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**హామీలకే పరిమితమైన సమస్యల పరిష్కారం...** డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని పాలకవర్గ నాయకులు గతంలో హామీలు ఇచ్చినా, అవి ఆచరణలో కనిపించడం లేదని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు పూర్తిస్థాయి పరిష్కారం లభించలేదని వారు పేర్కొంటున్నారు. ఎన్నికలు, పర్యటనల సమయంలో సమస్యల పరిష్కారంపై హామీలు ఇవ్వడం తప్ప ఆ తర్వాత పట్టించుకోవడం లేదని కొందరు లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన...** సంబంధిత అధికారులు సైతం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమస్యలపై తగిన స్థాయిలో దృష్టి సారించడం లేదని లబ్ధిదారులు అంటున్నారు. ఇళ్ల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఏయే సమస్యలు ఉన్నాయో గుర్తించి, వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని కోరుతున్నారు. పేదల కోసం నిర్మించిన ఇళ్లు నిరుపయోగంగా మారకుండా ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**మరమ్మతులు చేపడితే ఇళ్లలోకి వస్తాం...** డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి, తలుపులు, కిటికీలు సరిచేయడంతో పాటు డ్రైనేజీ, మంచినీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులు కల్పించాలని లబ్ధిదారులు కోరుతున్నారు. చుట్టుపక్కల పెరిగిన చెట్లపొదలను తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. "ఇళ్లను కేటాయిస్తే సరిపోదు.. వాటిలో నివసించేందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కూడా కల్పించాలి. ఇళ్లకు మరమ్మతులు చేసి, మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకువస్తే కుటుంబాలతో కలిసి ఇళ్లలోకి వచ్చి నివసిస్తాం" అని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, తక్షణమే మరమ్మతులు మరియు మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని లబ్ధిదారులు కోరుతున్నారు.




**డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమస్యలపై ఎమ్మార్వో సతీష్ కుమార్ వివరణ..**

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద నెలకొన్న సమస్యలపై మందమర్రి ఎమ్మార్వో సతీష్ కుమార్‌ను వివరణ కోరగా, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. లబ్ధిదారులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని, ఇండ్ల వద్ద ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మార్వో స్పష్టం చేశారు.

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తాం...**

మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ...మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, ఇళ్ల కిటికీలు, దర్వాజాలు దెబ్బతినడం వంటి సమస్యలను పరిశీలిస్తామని పేర్కొన్నారు. దోమల బెడద, పరిసరాల్లో పారిశుధ్య లోపాలు, విషసర్పాల సంచారం వంటి అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తామని కమీషనర్ తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య చర్యలు చేపట్టడంతో పాటు, అవసరమైన చోట సంబంధిత శాఖల సమన్వయంతో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.

# విద్యను వినోదంగా మార్చకండి... విద్యార్థులను ప్రేక్షకులుగా చూడకండి.



డాక్టర్ టి. నాగయ్య
Department of Mathematics
Kakatiya University

ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఒక సినిమా ముందస్తు విడుదల కార్యక్రమానికి భారీ సంఖ్యలో విద్యార్థులు తరలివచ్చిన దృశ్యాలు, జనసందోహం అదుపుతప్పినట్లు వచ్చిన వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఒక కార్యక్రమంలో జరిగిన సంఘటనగా దీనిని మాత్రమే చూడటం సరిపోదు. ఇది మన విద్యా వ్యవస్థను, విద్యా సంస్థల ఆలోచనా విధానాన్ని, విద్యార్థుల పట్ల మన బాధ్యతను ప్రశ్నిస్తున్న ఒక సందర్భం. ప్రచార కార్యక్రమంలో నిర్వాహకులు విద్యార్థి భద్రతకు, విద్యార్థి భవిష్యత్తుకు ప్రాధాన్యత ఇవ్వాలి. అందుకే ఈ సంఘటనను ఆధారంగా చేసుకుని మనం మరింత లోతుగా ఆలోచించాల్సిన సమయం వచ్చింది. విద్యా సంస్థ ఒక భవనం కాదు --- ఒక తరాన్ని నిర్మించే శక్తి. విద్యా సంస్థ అంటే భవనాలు, తరగతి గదులు, ఫీజులు, పరీక్షలు, మార్కులు, ర్యాంకులు, ఉద్యోగాలు మాత్రమే కాదు. విద్యా సంస్థ ఒక తరాన్ని తీర్చిదిద్దే శిల్పశాల. దేవాలయం ఒక వ్యక్తికి ఆధ్యాత్మిక దిశను చూపుతుంది. కానీ విద్యా సంస్థ ఒక తరానికి ఆలోచించే శక్తిని ఇస్తుంది. మంచి చెడులను గుర్తించే వివేకాన్ని అందిస్తుంది. సమాజం పట్ల బాధ్యతను నేర్పుతుంది. ప్రశ్నించే ధైర్యాన్ని, సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని, ఇతరులను గౌరవించే సంస్కారాన్ని పెంపొందిస్తుంది. అందుకే విద్యా సంస్థలు చాలా పవిత్రమైనవి జ్ఞానబండగారాలు. ఎందుకంటే అక్కడ తయారయ్యే మనుషులే రేపటి సమాజాన్ని నిర్మిస్తారు. వైద్యులు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, న్యాయమూర్తులు, ఉపాధ్యాయులు, పరిపాలకులు, పారిశ్రామికవేత్తలు, ప్రజాప్రతినిధులు --- వీరందరూ ఏదో ఒక దశలో విద్యా సంస్థల నుంచే బయటకు వస్తారు. అందువల్ల విద్యా సంస్థల ప్రధాన లక్ష్యం కేవలం పట్టాలు ఇవ్వడం కాదు --- జీవితానికి దిశ ఇవ్వడం. మారుతున్న యువతను మనం అర్థం చేసుకుంటున్నామా? ప్రస్తుత యువత గత తరాల యువతతో పోలిస్తే పూర్తిగా భిన్నమైన సమాచార ప్రపంచంలో పెరుగుతోంది. ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో యువత చేపట్టిన నిరసనలు ఈ మారుతున్న యువశక్తికి ఒక ఉదాహరణగా నిలిచాయి. యువత తమ సమస్యలపై స్వరం వినిపించడమే కాకుండా, సామాజిక మాధ్యమాలను ఉపయోగించి తమ ఆలోచనలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లింది. ఇది కేవలం ఒక నిరసనకు సంబంధించిన విషయం కాదు. నేట యువతను ఇకపై కేవలం ప్రేక్షకులుగా చూడలేం. వారు ఆలోచించే శక్తి. ప్రశ్నించే శక్తి. సమాజాన్ని ప్రభావితం చేసే శక్తి. ఈ శక్తిని సరైన దిశలో నడిపించగలిగితే అది దేశ నిర్మాణానికి గొప్ప బలంగా మారుతుంది. సామాజిక మాధ్యమాలు --- యువత చేతిలో ఒక శక్తివంతమైన సాధనం నేటి విద్యార్థి ప్రపంచాన్ని కేవలం పుస్తకాల ద్వారా తెలుసుకోవడం లేదు. అతని చేతిలో ఉన్న చిన్న పరికరం ద్వారా ప్రపంచంలోని అనేక విషయాలు అతని ముందుకు వస్తున్నాయి. ఒక సంఘటన జరిగిన కొన్ని నిమిషాల్లోనే దేశవ్యాప్తంగా చర్చకు వస్తుంది. ఒక ఆలోచన కొన్ని గంటల్లో లక్షల మందికి చేరుతుంది. ఒక యువకుడి ప్రశ్న పెద్ద సామాజిక చర్చకు దారి తీస్తుంది. అందువల్ల సామాజిక మాధ్యమాలను కేవలం వినోద సాధనాలుగా చూడటం తప్పు. కాబట్టి విద్యార్థులను సామాజిక మాధ్యమాల నుంచి దూరం చేయడం కంటే, వాటిని వివేకంతో ఎలా ఉపయోగించాలో నేర్పడం విద్యలో ఒక ముఖ్యమైన భాగంగా మారాలి. మన లక్ష్యం విద్యార్థిని ఆకర్షించడమా? లేక విద్యార్థిని ఆలోచింపజేయడమా? ఒక ప్రముఖుడిని చూడటానికి వేలాది మంది విద్యార్థులు రావచ్చు. కానీ ఒక గొప్ప శాస్త్రవేత్త మాట వినడానికి అదే స్థాయిలో విద్యార్థులు రావడం లేదు. ఒక సినిమా కార్యక్రమం కోసం గంటల తరబడి వేచి ఉండే యువత, ఒక గొప్ప పుస్తకాన్ని చదవడానికి ఎందుకు అదే ఉత్సాహం చూపించడం లేదు? పాఠశాల స్థాయి విద్యార్థులకు గురువులను చంపేయాలనే ఆలోచన ఎందుకు వస్తున్నది? ఇది యువత తప్పు మాత్రమే కాదు!. ఇది మన విద్యా వ్యవస్థ ఆలోచించాల్సిన ప్రశ్న. యువతకు ఏది గొప్పదిగా చూపిస్తున్నామో, దాని ప్రభావం వారి ఆలోచనలపై తప్పకుండా ఉంటుంది. వినోదం ఉండాలి --- కానీ విద్యను మింగకూడదు. విద్యార్థుల జీవితంలో క్రీడలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదం కూడా అవసరమే. సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి అవి ఉపయోగపడతాయి. కానీ వినోదం విద్యకు సహాయకంగా ఉండాలి. విద్యాసంస్థ తన ప్రచారం కోసం వినోదాన్ని ఉపయోగించవచ్చు. కానీ విద్యార్థి వ్యక్తిత్వాన్ని నిర్మించాల్సిన బాధ్యతను మాత్రం మరచిపోకూడదు. భారీ కార్యక్రమం సంస్థ గొప్పతనానికి గుర్తు కాదు. గొప్ప వ్యక్తిత్వాలతో బయటకు వచ్చే విద్యార్థులే ఆ సంస్థ గొప్పతనానికి నిజమైన గుర్తు. నేటి యువత ప్రముఖులను ఎంతో వేగంగా అనుసరిస్తుంది. సినిమా నటులు, క్రీడాకారులు, సామాజిక మాధ్యమ ప్రముఖులు యువత ఆలోచనలను ప్రభావితం చేయగలుగుతున్నారు. అందువల్ల విద్యా సంస్థలు తమ వేదికపై ఎవరిని నిలబెడుతున్నాయి? వారు విద్యార్థులకు ఏ సందేశాన్ని ఇస్తున్నారు? వారి ప్రవర్తన యువతపై ఎలాంటి ప్రభావం చూపుతుంది? అనే విషయాలను ఆలోచించాలి. భారీ కార్యక్రమాలకు విద్యార్థులను తీసుకెళ్లేటప్పుడు వారి భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. విద్యాసంస్థలు డిగ్రీలు ఇవ్వడం కాదు --- దేశం పట్ల బాధ్యత కలిగిన పౌరులను తయారుచేయాలి. యువత మౌనంగా ఉండే తరం కాదు. వారి చేతిలో సమాచార శక్తి ఉంది. వారి చేతిలో తమ స్వరాన్ని ప్రపంచానికి చేర్చే సాధనం ఉంది. అందుకే విద్యా సంస్థలు తమ భవనాల ఎత్తుతో కాకుండా, తమ విద్యార్థుల ఆలోచనల ఎత్తుతో గొప్పవిగా నిలవాలి. భారీ కార్యక్రమాలతో కాదు --- గొప్ప వ్యక్తిత్వాలతో గుర్తింపు పొందాలి. వినోదాన్ని నిరాకరించాల్సిన అవసరం లేదు. కానీ వినోదం విద్యను మింగివేయకుండా జాగ్రత్త పడాలి. సామాజిక మాధ్యమాలను భయపడాల్సిన అవసరం లేదు. కానీ వాటిని వివేకంతో ఉపయోగించే సంస్కారాన్ని విద్యార్థులకు నేర్పాలి. దేవాలయం ఒక మనిషి మనసును మార్చగలదు , కానీ విద్యా సంస్థ ఒక తరం ఆలోచనను మార్చగలదు.

# ఓటర్ల జాబితాపై 5వ వార్డులో గ్రామసభ



**నర్సంపేట, నేటిధాత్రి:** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా (ఎస్ఐఆర్) పరిశీలనలో భాగంగా నర్సంపేట పట్టణంలోని 5వ వార్డులో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాను పరిశీలించి, పేర్లు, వివరాల్లో ఉన్న తప్పులను గుర్తించి అవసరమైన సవరణలపై చర్చించారు. 5వ వార్డు కౌన్సిలర్ పొన్నాల మనీషా ప్రకాష్, 6వ వార్డు కౌన్సిలర్ పొన్నం నర్సింహారెడ్డి పాల్గొని ఓటర్ల జాబితా పరిశీలన ప్రక్రియను పర్యవేక్షించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు లేకుండా, వివరాల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు వరంగంటి కుమార్, ఉపాధ్యక్షుడు మాసు స్వామి, ప్రధాన కార్యదర్శి శివరాత్రి నాగరాజు, యువజన విభాగం ఉపాధ్యక్షుడు, బీఎల్ఏ సాయి కుమార్, బీఎల్ఏలు జగదీశ్, శ్రీను, సాలయ్య, బీఎల్ఓ సునీత, యశోద, జీపీఓ స్వామి తదితరులు పాల్గొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటం, ఓటు హక్కును పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు...**



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న రైతు వేదికలో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని అర్హులైన లబ్ధిదారు లకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశా రు. ఈ సంద ర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తుంది ప్రతి అర్హత గల కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలనే లక్ష్యంతో స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు.



గతంలో ఎన్నో సంవత్స రాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తోం దని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పారదర్శకంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతా యనిఅన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయక త్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి, రైతుల సంక్షేమం, పేదల జీవన ప్రమాణాల మెరుగుదలకు కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, సంబంధితశాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏఐ-ఆధారిత చర్మ క్యాన్సర్ నిర్ధారణపై పరిశోధనకు పీహెచ్.డీ.

పాటన్‌చేరు, నేటిధాత్రి: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ లోని, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థిని శ్రీలక్ష్మి చెరుకూరి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'డెర్మోస్కోపిక్ ఇమేజ్ విశ్లేషణను ఉపయోగించి చర్మ క్యాన్సర్ గుర్తింపు కోసం ఆప్టిమైజ్ ఎన్సెంబుల్ డీప్ లెర్నింగ్ మోడల్స్ రూపకల్పన, అభివృద్ధి'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.డి.వి. ప్రసాద్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం, చర్మ క్యాన్సర్ ను ముందుగానే గుర్తించడంలో సహాయపడటానికి కచ్చితమైన, అర్థమయ్యే, విశ్వసనీయమైన కృత్రిమ మేధస్సు-ఆధారిత ఫ్రేమ్ వర్కును అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టినట్టు తెలిపారు. ఈ పరిశోధన, ఆటోమేటెడ్ చర్మ క్యాన్సర్ నిర్ధారణలో ఎదురయ్యే క్లాస్ అసమతుల్యత, మల్టీ-క్లాస్ వర్గీకరణ, మోడల్ ఆప్టిమైజేషన్, ఓవర్ ఫిట్టింగ్ వంటి అనేక కీలక సవాళ్లను పరిష్కరిస్తుందన్నారు. ఈ పరిశోధన ఇంకా, లెసియన్ సెగ్మెంటేషన్, క్లినికల్ డెసిషన్ సపోర్ట్ సిస్టమ్ (సీడీఎస్ఎస్)ను చేర్చిన ఒక ఖీ+దీూ--ఆప్టిమైజ్డ్ ఎన్సెంబుల్ ఫ్రేమ్ వర్కును పరిచయం చేస్తుందన్నారు. ప్రతిపాదిత ఈ ఫ్రేమ్ వర్కు, కచ్చితమైన, నమ్మకమైన, పారదర్శకమైన రోగనిర్ధారణ మద్దతును అందించడానికి రూపొందించినట్టు తెలిపారు. ఇది చర్మ క్యాన్సర్ ను ముందుగానే గుర్తించడంలో ఆరోగ్య సంరక్షణ నిపుణులకు సహాయపడటానికి, రోగ నిర్ధారణలో ఉండే వైవిధ్యాలను తగ్గించడానికి, వైద్య విధానంలో విశ్వసనీయమైన ఏఐ వినియోగాన్ని ప్రోత్సహించడానికి గణనీయమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని వివరించారు. డాక్టర్ శ్రీలక్ష్మి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎస్.మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్షాబంధన్



పరకాల, నేటిధాత్రి: రక్షాబంధన్‌ను పురస్కరించుకొని ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షులు బొచ్చు ఈశ్వర్,పట్టణ అధ్యక్షులు బొజ్జ హేమంత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల,ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ప్రభుత్వ ఉన్నత పాఠశాల,ఎస్సార్ హైస్కూల్,శారద హైస్కూల్,సాహితి జూనియర్ కళాశాలలో విద్యార్థులతో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ రక్షాబంధన్ అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధానికి ప్రతీక అని అన్నారు. ఆడపడుచుల దీవెనలు ఎల్లప్పుడూ అన్నదమ్ములపై ఉండాలని,అన్నదమ్ములు తమ ఆడపడుచులకు ఎల్లప్పుడూ తోడుగా,నీడగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎండి అఫ్రోజ్,మండల ఉపాధ్యక్షులు రాహుల్,యశ్వంత్,రామ్ చరణ్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగానికి ముందే జాబితాలో పేరు సరిచూసుకోవాలి

▸▸ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి....



పరకాల, నేటిధాత్రి: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా పరకాల పట్టణంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గురువారం వార్డు సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పాల్గొని ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ ఓటు హక్కు,మీ బాధ్యతని అన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాలోని పేర్లను చదివి వినిపించడంతో పాటు,జాబితాలో పేరు లేని అర్హులైన పౌరుల వివరాలను పరిశీలించినట్లు తెలిపారు. 2026 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండే యువతీ,యువకులు ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాలో పేరు,చిరునామా తదితర వివరాల్లో తప్పులు ఉంటే ఫారం-8 ద్వారా సవరణకు దరఖాస్తు చేసుకోవచ్చని,అర్హత లేని వ్యక్తుల పేర్లపై ఫారం7 ద్వారా అభ్యంతరం తెలియజేయవచ్చని వివరించారు. క్లెయిమ్‌లు,అభ్యంతరాలు,ధ్రువీకరణ ప్రక్రియపై అధికారులు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సంబంధిత గ్రామ పంచాయతీ భవనాల్లో,పట్టణ ప్రాంతాల్లోని మున్సిపల్ వార్డులకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని,వివరాల్లో తప్పులు ఉంటే సరిదిద్దుకోవడంతో పాటు అర్హత ఉన్నవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు,ఆర్ఐ దామోదర్,జీపీఓ షాకీర్,బీఎల్ఏలు బొమ్మకంటి చంద్రమౌళి,బొచ్చు మహేందర్,ఒంటేరు సుధాకర్,సుధామల్ల కిషోర్,గోట్టే రమేష్,దేవు రమేష్,ఎండి హాజీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్,కటయ్య,రాజు,బీఎల్‌వోలు కోడెపాక పూర్ణిమ,కవిత,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి




మంచిర్యాల, నేటిధాత్రి:అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు అద్దం పట్టే పండుగ రాఖీ పౌర్ణమి. ప్రేమ,అనురాగం,ఆప్యాయతలకు ప్రతీకగా జరుపుకునే ఈ పర్వదినం కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేస్తుంది. రక్తసంబంధాన్ని మించిన అనుబంధాన్ని గుర్తుచేసే రక్షాబంధన్ పండుగను ప్రతి ఏటా శ్రావణ మాసంలోని పౌర్ణమి రోజున వైభవంగా జరుపుకుంటారు.

▸▸**రాఖీతో ఆత్మీయతకు ప్రతీక....**రాఖీ పౌర్ణమి రోజున సోదరీమణులు తమ అన్నదమ్ముల చేతికి రాఖీ కట్టి, వారు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటారు. అన్నదమ్ములు తమ సోదరీమణులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇస్తూ బహుమతులు అందిస్తారు. చిన్ననాటి అల్లరి, ఆటపాటలు,కలిసి గడిపిన మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ కుటుంబ సభ్యులంతా ఆనందంగా ఈ పండుగను జరుపుకుంటారు.

▸▸**రాఖీ వెనుక ఉన్న సందేశం....**రాఖీ అనేది కేవలం ఒక దారం కాదు.. అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, నమ్మకం,బాధ్యతకు ప్రతీక. సోదరుడు తన సోదరికి అండగా నిలవాలనే భావనతో పాటు,సోదరి కూడా తన అన్నదమ్ముల జీవితంలో ఎప్పటికీ తోడుగా ఉంటుందనే ఆత్మీయతను ఈ పండుగ చాటిచెబుతుంది. రాఖీ కట్టే ఆ చిన్న క్షణంలోనే చిన్ననాటి జ్ఞాపకాలు,ఆప్యాయత, అనుబంధం మళ్లీ సజీవమవుతాయి.

▸▸**మారుతున్న కాలంలోనూ చెక్కుచెదరని బంధం....**కాలం మారుతున్నా కుటుంబ బంధాల విలువ తగ్గకుండా ఉండేందుకు ఇలాంటి పండుగలు ఎంతో దోహదపడుతున్నాయి. ఉద్యోగాలు,చదువులు, వివాహాలు,ఇతర కారణాలతో దూరంగా ఉన్న అన్నాచెల్లెళ్లు రాఖీ పండుగ సందర్భంగా ఒకచోట చేరి తమ అనుబంధాన్ని గుర్తుచేసుకోవడం ప్రత్యేకతగా నిలుస్తుంది. ఒకరికొకరు ఎంత దూరంలో ఉన్నా మనసుల మధ్య దూరం లేదనే సందేశాన్ని రాఖీ పౌర్ణమి చాటిచెబుతుంది.

▸▸**సంప్రదాయానికి ఆధునికత జోడింపు....**ప్రస్తుతం రాఖీ పండుగలోనూ అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. వివిధ రకాల డిజైన్లతో కూడిన రాఖీలు, చేతితో తయారు చేసిన రాఖీలు, పర్యావరణహిత రాఖీలకు ఆదరణ పెరుగుతోంది. దూర ప్రాంతాల్లో ఉన్న సోదరులకు సోదరీమణులు పోస్టు,కొరియర్ ద్వారా రాఖీలు పంపడంతో పాటు,ఆన్‌లైన్ వీడియో కాల్స్ ద్వారా పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు. సాంకేతికత పెరిగినా బంధాల పట్ల ఉన్న ఆప్యాయత మాత్రం అదే విధంగా కొనసాగుతోంది.

▸▸**బంధాలను మరింత బలపరిచే పండుగ....**ప్రస్తుత బిజీ జీవితంలో కుటుంబ సభ్యుల మధ్య కలిసి గడిపే సమయం తగ్గుతున్న నేపథ్యంలో రాఖీ పౌర్ణమి వంటి పండుగలు బంధాలను గుర్తుచేస్తూ ఆత్మీయతను పెంపొందిస్తున్నాయి. ఒక చిన్న రాఖీ ద్వారా "నువ్వు నాకు ఎంతో ప్రత్యేకం" అనే భావాన్ని వ్యక్తపరచవచ్చు. అన్నదమ్ములు కూడా సోదరీమణుల పట్ల ప్రేమ, గౌరవం, బాధ్యతను చాటుకునే సందర్భంగా ఈ పర్వదినాన్ని భావిస్తారు. రాఖీ పౌర్ణమి కేవలం అన్నాచెల్లెళ్ల పండుగ మాత్రమే కాదు.. ప్రేమను పంచుకునే, బంధాలను కాపాడుకునే, కుటుంబ విలువలను గుర్తుచేసే ఆత్మీయ పండుగ. తరాలు మారుతున్నా,జీవన విధానాలు మారుతున్నా అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ,ఆప్యాయత, అనుబంధం మాత్రం ఎప్పటికీ చెక్కుచెదరదు. అందుకే రాఖీ పౌర్ణమి పండుగకు ఉన్న ప్రత్యేకత తరతరాలుగా కొనసాగుతూనే ఉంటుంది.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

▸▸విద్యార్థుల్లో అవగాహన పెంచాలి.. డ్రగ్స్ విక్రయాలపై ఉక్కుపాదం...

▸▸రోడ్డు ప్రమాదాల నివారణకు శాఖల సమన్వయంతో చర్యలు...

▸▸జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...



మంచిర్యాల, నేటిధాత్రి: జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. గురువారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డీసీపీ ఎ. భాస్కర్,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌లతో కలిసి మాదక ద్రవ్యాల నియంత్రణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్య రహిత మంచిర్యాల జిల్లాగా తీర్చిదిద్దేందుకు అవగాహన కార్యక్రమాలతో పాటు చట్టపరమైన చర్యలను మరింత ముమ్మరం చేయాలని సూచించారు. జిల్లాలో ఈ ఏడాది ఇప్పటివరకు 49 కేసులు నమోదు కాగా,103 మందిని గుర్తించినట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగదారులను గుర్తించి కోర్టు ద్వారా 30 మందిని డ్రగ్ డీ-అడిక్షన్ కేంద్రాలకు తరలించి కౌన్సెలింగ్ అందిస్తున్నట్లు వెల్లడించారు.



▸▸**విద్యార్థుల్లో అవగాహన పెంచాలి.....**విద్యా సంస్థల్లో విద్యార్థులతో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీల ఆధ్వర్యంలో ప్రతి నెల మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలతో పాటు క్విజ్, డ్రాయింగ్ తదితర పోటీలు నిర్వహించాలని సూచించారు. మెడికల్,ఐటీఐ, ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కళాశాలల్లో విద్యార్థుల ప్రవర్తనను నిరంతరం గమనిస్తూ డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని అన్నారు. విద్యా సంస్థలకు 100 మీటర్ల పరిధిలో బెల్ట్ షాపులు నిర్వహించడం, పొగాకు ఉత్పత్తులు విక్రయించడం నిషేధమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికి మూసివేసేలా చూడడంతో పాటు బెల్ట్ షాపుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గంజాయి తదితర మాదక మొక్కల సాగును గుర్తించి చర్యలు తీసుకోవాలని, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో మెడికల్ షాపులను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. సరైన ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

▸▸**రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయ చర్యలు....**రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీస్,రవాణా,జాతీయ రహదారులు,ఆర్అండ్‌బీ, ఆర్టీసీ,విద్యుత్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు,మున్సిపల్ కమిషనర్లు,సంబంధిత అధికారులతో జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలను పటిష్టంగా అమలు చేయాలని,వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా అవగాహన కల్పించడంతో పాటు ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు,రోడ్డు భద్రతా సూచికలు ఏర్పాటు చేయాలని, రోడ్లపై ఉన్న చెత్త,ఇతర ఆటంకాలను వెంటనే తొలగించాలని అన్నారు. అనధికార వాహన పార్కింగ్,ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ట్రాఫిక్ పోలీసులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. తక్కువ విజిబిలిటీ ఉన్న ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్,లైటింగ్,హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఓవర్‌లోడింగ్,మితిమీరిన వేగం, డ్రంక్ అండ్ డ్రైవింగ్,రాంగ్ సైడ్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

▸▸**95 డ్రైవింగ్ లైసెన్సులు రద్దు....**రవాణా శాఖ ఆధ్వర్యంలో అదుపు తప్పిన,ఓవర్‌లోడెడ్, పరిమితికి మించి వేగంగా నడిపే వాహనాలపై చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఏడాది ఇప్పటివరకు జిల్లాలో 95 డ్రైవింగ్ లైసెన్సులు రద్దు చేసినట్లు వెల్లడించారు. ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులపై కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా ట్రాఫిక్ పోలీసులు కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి, హెచ్చరిక,జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని,గ్రామీణ,అంతర్గత రహదారుల్లోనూ అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు. రోడ్లపై సంచరించే పశువులను అందుబాటులో ఉన్న గోశాలలకు తరలించాలని, నూతన గోశాల ఏర్పాటుకు భూమి కేటాయించినందున పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు,మరణాలను తగ్గించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. ఈ సమావేశంలో మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావు,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ,మంచిర్యాల,బెల్లంపల్లి, జైపూర్ ఏసీపీలు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా పరిశీలించిన కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్



నర్సంపేట, నేటిధాత్రి: ఓటర్ల జాబితాలో ప్రతి అర్హత కలిగిన పౌరుడి పేరు ఉండేలా, జాబితాలోని వివరాలను ప్రజలు స్వయంగా పరిశీలించుకోవాలని నర్సంపేట మున్సిపాలిటీ 10వ వార్డులో వార్డు సభ నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వార్డు ప్రజలు హాజరై ఓటర్ల జాబితాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ పేర్లు, కుటుంబ సభ్యుల పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయా లేదా, పేర్లు, చిరునామా తదితర వివరాల్లో ఏమైనా తప్పులు ఉన్నాయా అనే విషయాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. అర్హత ఉన్నప్పటికీ ఓటర్ల జాబితాలో పేరు లేని వారు, వివరాల్లో తప్పులు ఉన్న వారు సంబంధిత అధికారులను తెలియజేసి అవసరమైన సవరణలు చేయించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమైనదని, ప్రతి అర్హత కలిగిన వ్యక్తి తన ఓటు హక్కును వినియోగించుకోవాలంటే ముందుగానే ఓటర్ల జాబితాలో తన పేరు సక్రమంగా ఉందో లేదో పరిశీలించుకోవాలని అన్నారు. ప్రతి ఓటరు తమ పేరు, కుటుంబ సభ్యుల పేర్లు ఓటర్ల జాబితాలో సక్రమంగా ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ సువర్ణతో పాటు వార్డు ప్రజలు లక్క రాజు, ఆవుల శ్రీకాంత్, గ్యార శ్రీకాంత్, ముత్తోజు కిరణ్, హన్మకొండ సంజీవ, అరెపెల్లి కిరణ్, పోలబోయిన వినయ్, సంకినేని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎల్నినోకరువుప్రత్యామ్నాయపంటలసాగు పై రైతుశిక్షణ

▸▸గణపురం మండలవ్యవసాయ అధికారి దేశిని ఐలయ్య...



గణపురం, నేటిధాత్రి: గణపురం మండలం మైలారం గ్రామంలోఎల్నినో ప్రభావంతోకరువు పరిస్థితుల్లో పంటల సాగు, సమీకృత పంటల సాగు, ప్రస్తుత పంటల్లో చేపట్టాల్సిన ఆచరణాత్మక పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) బీటీవీ భూపాలపల్లి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి ఐలయ్య మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం సాగులో ఉన్న వరి పంటలో కాండం తొలుచు పురుగు నివారణకు ఎకరానికి 8 నుంచి 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను ఇసుకలో కలిపి చల్లుకోవాలని సూచించారు. అలాగే పత్తి పంటలో రసం పీల్చే పురుగులైన పచ్చదోమ, తెల్లదోమ నివారణకు ఎసిటామిప్రిడ్ 0.2 గ్రాములు లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మిల్లీలీటర్లను ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి ఐలయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి కళ్యాణ్, గ్రామ సర్పంచ్ సమ్మయ్య, ఉప సర్పంచ్ రైతులు పాల్గొన్నారు

# రాఖీకి సోదరుడి భద్రతే బహుమతి



▸▸రాఖీ పండుగకు హెల్మెట్‌ను బహుమతిగా ఇవ్వండి...

సిరిసిల్ల, నేటిధాత్రి: రాఖీ పండుగ సందర్భంగా సోదరులకు హెల్మెట్‌ను బహుమతిగా ఇచ్చి వారి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ సూచించారు. గురువారం సిరిసిల్లలోని నేతాజీ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నేతాజీ డిగ్రీ కళాశాల చైర్మన్ జూపల్లి పృథ్వీధర్ రావు, ప్రిన్సిపల్ రేశం శ్రీకాంత్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు ఎప్పుడు, ఎలా జరుగుతాయో చెప్పలేమని, ప్రమాద సమయంలో హెల్మెట్ ధరించడం వల్ల తలకు తీవ్ర గాయాలు కాకుండా రక్షణ లభించే అవకాశం ఉంటుందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. ముఖ్యంగా యువత రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, వేగంగా వాహనాలు నడపడం, నిబంధనలు ఉల్లంఘించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని కోరారు. రాఖీకి ప్రత్యేక బహుమతిగా హెల్మెట్ రాఖీ పండుగ సందర్భంగా సోదరులు, సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం ఆనవాయితీగా వస్తోందని ఎస్సై శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈసారి సోదరుని ఆరోగ్యం, భద్రతను దృష్టిలో పెట్టుకుని హెల్మెట్‌ను బహుమతిగా ఇవ్వాలని సూచించారు. సోదరుడి ప్రాణ భద్రతను కాపాడే బహుమతి కంటే విలువైనది మరొకటి ఉండదని అన్నారు. విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. హెల్మెట్ ధరించడం కేవలం పోలీసుల భయంతో కాకుండా, స్వీయ భద్రత కోసం అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. కళాశాల విద్యార్థులు కూడా తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు. నేతాజీ కళాశాలలో ముందస్తు రాఖీ వేడుకలు అవగాహన కార్యక్రమం అనంతరం నేతాజీ డిగ్రీ కళాశాలలో ముందస్తు రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకుని రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. సోదరభావం, ఆత్మీయతను చాటుతూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది గోవిందు వేణు, అజీమ్, గణేష్, పోలీస్ శాఖ సిబ్బంది మహేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి కలెక్టరేట్ వద్ద టిజిఈ జేఏసీ ధర్నా

▸▸పీఆర్సీ, ఓపీఎస్, హెల్త్ స్కీమ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి...



భూపాలపల్లి, నేటిధాత్రి: భూపాలపల్లి కలెక్టరేట్ వద్ద టిజిఈ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీఈ జేఏసీ చైర్మన్ బూరుగు రవి మాట్లాడుతూ, ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ప్రస్తుత పాలకులు ఉద్యోగులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే పీఆర్సీని అమలు చేస్తామని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చి ఇప్పటికే ముప్పై నెలలు గడిచినా ఆ హామీలు అమలు కాలేదని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ధర్నా ద్వారా ప్రభుత్వం వెంటనే స్పందించి మంచి ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని అమలు చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. టిజిఈ జేఏసీ సెక్రటరీ జనరల్ విజయలక్ష్మి మాట్లాడుతూ, ఉద్యోగుల బేసిక్ పే నుంచి 1.5 శాతం చొప్పున డిడక్షన్ చేస్తున్నప్పటికీ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ అమలులో జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు నెలలుగా హెల్త్ స్కీమ్‌కు సంబంధించి సమస్యలు కొనసాగుతున్నాయని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు వారి కుటుంబ సభ్యులకు అత్యవసర వైద్య పరిస్థితులు ఏర్పడిన సమయంలో కూడా సరైన వైద్య సదుపాయాలు అందకపోవడం బాధాకరమన్నారు. నూతన హెల్త్ స్కీమ్‌ను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి స్థాయిలో అమలు చేసి, అన్ని గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వైద్య సేవలు అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న6 డీఏలు, వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు . ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం జీఓ నంబర్ 25 పేరుతో ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేస్తూ ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. జీఓ 317 ప్రకారం మిగిలిపోయిన స్పౌస్ బదిలీలను వెంటనే చేపట్టాలని, స్థానికత ఆధారంగా జీఓ నంబర్ 190 ప్రకారం డిప్యూటేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. చాలా సంవత్సరాలుగా విద్యారంగంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఉపాధ్యాయ సంఘాల నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు సుభాకర్ రెడ్డి, డీఆర్ మధుసూదన్, శ్రీనివాసరావు, రాజకుమార్,తిరుపతి, అజహర్ శ్రీనివాస్ శ్రీదేవి ప్రవీణ్ సాంబశివరావు శ్రీనివాస్ కిరణ్ కుమార్, నక్క తిరుపతి, ఏ దశరథ రామారావు షఫీ అహ్మద్ జ్ఞానేశ్వరసింగ్ మురళీధర్ రెడ్డి కుమారస్వామి, మందల రవీందర్ రెడ్డి , లక్ష్మణబాబు ,చిలువేరు అశోక్, తిరుపతిరెడ్డి, సేవానాయక్, మధుసూదన్, రవీందర్, కుర్రే ప్రవీణ్ కుమార్, రమేశ్ నాయక్, రాచర్ల శ్రీనివాస్ , శ్రీనివాస్ రావు , మధుసూదన్ , స్వాతి ,అజహర్ , మల్లీశ్వరి. , దిల్షాద్ , భార్గవ్ , బోనాల రాజమౌళి , రామ చంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు

# డ్రాప్ లిస్టులో అర్హులైన ఓటర్లను తొలగించొద్దు

▸▸సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు...

▸▸ప్రతి బూత్ పరిధిలో వివరాల క్షేత్రస్థాయి పరిశీలనకు కాంగ్రెస్ శ్రేణులకు సూచన...



సిరిసిల్ల, నేటిధాత్రి: సిరిసిల్ల పట్టణంలో డ్రాప్ లిస్టుకు సంబంధించిన వివరాలను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గురువారం పరిశీలించారు. డ్రాప్ లిస్టులో నమోదైన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ఓటర్ల పేర్లు ఎలాంటి కారణంతోనూ జాబితా నుంచి తొలగిపోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రతి బూత్ పరిధిలోని డ్రాప్ లిస్టును పరిశీలించి, అందులో నమోదైన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధ్రువీకరించాలని సూర దేవరాజు సూచించారు. ఓటర్ల వివరాల్లో ఏవైనా తప్పులు, అభ్యంతరాలు ఉన్నట్లయితే వాటిని గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఓటరుకు ఓటు హక్కు ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఓటు హక్కును కాపాడేందుకు అప్రమత్తంగా ఉండాలి ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూర దేవరాజు కోరారు. ప్రతి బూత్‌లో ఓటర్ల జాబితాను పరిశీలిస్తూ, అర్హులైన వారి పేర్లు జాబితాలో ఉన్నాయా లేదా అనే అంశాన్ని నిర్ధారించుకోవాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో సంబంధిత అధికారులను సంప్రదించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలిడ్రాప్ లిస్టు పరిశీలనలో బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూర దేవరాజు సూచించారు. ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించేందుకు కాంగ్రెస్ శ్రేణులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి ఏజెంట్లు ఆడెపు ప్రసాద్, అనబోయిన మల్లేశం, నర్మెట సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడం నాగభూషణం, కొలకాని రాజేశం, రోడ్ల శ్రీనివాస్ రెడ్డి, నర్మెట శంకర్ తదితరులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంకు సుగుణమ్మ పార్థివదేహానికి నివాళులు

**డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్...**



**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ సంకు వెంకటాద్రి రెడ్డి సతీమణి సంకు సుగుణమ్మ గుండెపోటుతో మృతి చెందాగా . విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ డీసీసీ అధ్యక్షురాలు భుక్య ఉమా మురళి నాయక్ కు సమాచారం అందించడంతో, ఆమె ఉప్పరపల్లి గ్రామానికి చేరుకున్నారు. ఈ డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, ఏఎంసీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలివేరు సమ్మయ్య గౌడ్, తదితర ముఖ్య నాయకులు సుగుణమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నమస్కరించి ఘన నివాళులర్పించారు.. అనంతరం భర్త రిటైర్డ్ టీచర్ వెంకటాద్రి సర్ మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు బండారు దయాకర్, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,దన్నసరి మాజీ సర్పంచ్ బానోత్ వెంకన్న,12వ వార్డు కౌన్సిలర్ తరాల వీరేష్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు, గండి శ్రీనివాస్, వార్డు సభ్యులు తండా సంపత్, జెనిగల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజు కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ భూమి పూజ కు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**ఆలయ కమిటీ అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్....**




**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం ధర్మరావుపేట గ్రామంలో ఆగస్టు 31 సోమవారం రోజునా శ్రీ పెద్దమ్మ తల్లి భూమి పూజా కార్యక్రమం కోసం భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావునీ మర్యాద పూర్వకముగా కలిసి ఆహ్వాన పత్రిక ఇచ్చి శాలువాతో సన్మానం చేయడం జరిగిందని ఆలయ కమిటీ అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూజారి రాజేందర్ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఆకుల రాజయ్య కమిటీ ఉపాధ్యక్షులు సాదు కరుణాకర్ ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణ స్వామి కుల పెద్దలు ఆకుల రవీందర్ కమిటీ మేంబర్ ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల నేత కారింగుల అంజన్‌గౌడ్ జన్మదిన వేడుకలలో అన్నదానం.



**కోదాడ, నేటిధాత్రి:** రాష్ట్ర జర్నలిస్టుల నాయకులు కారింగుల అంజన్‌గౌడ్ జన్మదిన వేడుకలను కోదాడ పట్టణంలోని శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల ఆశ్రమంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ జర్నలిస్ట్ తోటపల్లి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని ఆశ్రమ పిల్లలతో కలిసి ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల సమక్షంలో వారి చేతుల మీదుగా కేక్‌ను కట్ చేశారు. పిల్లలకు కేక్ తినిపించి వారి ముఖాల్లో చిరునవ్వులు చిందించారు. అనంతరం ఆశ్రమంలోని వికలాంగులందరికీ ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ తోటపల్లి నాగరాజు మాట్లాడుతూ.. నిత్యం ప్రజా సమస్యలపై, సమాజహితం కోసం కలం పట్టే జర్నలిస్టులు.. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండడం అభినందనీయమన్నారు. సమాజంలో ఆపన్నులను ఆదుకోవడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మానసిక వికలాంగుల ఆశ్రమంలో ఈ వేడుకలు నిర్వహించడం ద్వారా అంజన్‌గౌడ్ ఆశయానికి తగినట్లుగా మంచిని చాటుకున్నారని కొనియాడారు. తోటి జర్నలిస్టుల ఆప్యాయతానురాగాల మధ్య జరిగిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణానికి చెందిన పలువురు ప్రముఖ జర్నలిస్టులు కుదుమలు సైదులు, సన్నీరు మురళి, నబీర్ , గంధం వెంకటనారాయణ, చెరుకుపల్లి శ్రీకాంత్, దామోదర్ , సంపత్, శ్రీనివాస్, వాసు, శేఖర్ సునీల్ , రంగా ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# 75 వేల రూపాయల విలువైన ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**పాటన్‌చేరు, నేటిధాత్రి:** ఆపత్కాలంలోనిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని అన్నారం కి చెందిన బొంత తరుణ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జీఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 75 వేల రూపాయల విలువైన ఎల్ఓసిని గురువారం పటాన్చెరు లోని తన కార్యాలయంలో తరుణ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పాల్గొన్నారు.

# ఏఐసీసీ పరిధిలో కొండా సురేఖ వ్యవహారం

**అధిష్ఠానం తీసుకునే నిర్ణయం అందరికీ శిరోధార్యం...**

**కాంగ్రెస్‌లో వ్యక్తిగత కోపాలకు తావు లేదన్న మహేశ్ గౌడ్...**




**నిజామాబాద్, నేటిధాత్రి:** మంత్రి కొండా సురేఖ అంశం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారాన్ని రేపుతున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర వ్యాఖ్యలు చేయడం.. దీనిపై సురేఖకు క్రమశిక్షణ కమిటీ నోటీసులు ఇవ్వగా.. కుమార్తె వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయొద్దంటూ మంత్రి వివరణ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఈ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. కొండా సురేఖ ఎపిసోడ్ ఏఐసీసీ పరిధిలో ఉందన్నారు. క్రమశిక్షణ కమిటీ నివేదికను ఏఐసీసీకి పంపించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్‌లో స్వేచ్ఛ ఉందని, అయితే అది క్రమశిక్షణకు లోబడి ఉండాలన్నారు. ఇతర పార్టీలతో పోలిస్తే కాంగ్రెస్‌లోనే స్వేచ్ఛ ఎక్కువన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరిపైనా కోపాలు, కక్షలు ఉండవని.. కొండా మురళి తనతో ఎలాంటి సంప్రదింపులు జరుపలేదని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా స్వాగతిస్తామని చెప్పారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినంత ప్రాధాన్యం ఏ పార్టీ ఇవ్వలేదన్నారు. ఇక తెలంగాణకు రావాల్సిన నీటి వాటాలో రాజీ ఉండదని తేల్చిచెప్పారు. తెలంగాణకు ఏ రకంగానూ అన్యాయం జరగకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. తనకు నోటీసు అందిందని.. వివరాలు సమర్పిస్తానని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# నూలు పౌర్ణమి వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు



**రేపు మార్కండేయ స్వామి ఆలయంలో రక్షాబంధనం, యజ్ఞోపవీతధారణ...**

**సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం...**

**సిరిసిల్ల, నేటిధాత్రి:** సిరిసిల్ల శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానంలో నూలు పౌర్ణమి వేడుకలను పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు దూడం శంకర్, కార్యదర్శి మండల సత్యం తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆలయ ప్రాంగణంలో నూలు పౌర్ణమి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. రేపు శుక్రవారం నిర్వహించనున్న రక్షాబంధనం, యజ్ఞోపవీతధారణ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఉదయం 5 గంటలకు మార్కండేయ స్వామి సుప్రభాతం, 6 గంటలకు స్వామివారి అభిషేకం, నిత్యపూజ, హారతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటలకు శ్రీ మార్కండేయ స్వామి యజ్ఞం నిర్వహించి, అనంతరం జందెములు ధరించడం, రక్షాబంధనం కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. సాయంత్రం 4 గంటలకు శ్రీ మార్కండేయ స్వామి శోభాయాత్రను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు సమస్త పద్మశాలి కులబాంధవులు అధిక సంఖ్యలో హాజరై నూలు పౌర్ణమి వేడుకలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు మోర రవి, గాజుల బాలయ్య, కోశాధికారి ఎల్లె శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కోడం శ్రీనివాస్, డైరెక్టర్ బూర శ్రీనివాస్, ఆడెపు కనకరాజు, సామల శ్రీనివాస్, చిలక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ధర్నాలో బీఆర్ఎస్ నేతల అరెస్టు




**హనుమకొండ, నేటిధాత్రి:** ఉద్యోగుల ధర్నాకు మద్దతుగా పాల్గొన్న మాజీ మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల అనుమతితో నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న నేతలను అక్రమంగా నిర్బంధించారని బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపించాయి. ప్రతిపక్షాల గొంతు నొక్కేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించాయి.

# రాఖీ పౌర్ణమి.. అన్నా చెల్లెళ్ల ప్రేమకు ప్రతీక

**రక్షాబంధన్ వేడుకలకు సర్వం సిద్ధం..**

**రాఖీలతో కళకళలాడుతున్న మార్కెట్లు...**



**హైదరాబాద్, నేటిధాత్రి:** 'రక్ష' అంటే రక్షణ, 'బంధన' అంటే కట్టడం. సోదరి తన సోదరుడు క్షేమంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటూ చేతికి రాఖీ కడుతుంది. సోదరుడు తనకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, రక్షణగా నిలుస్తానని సోదరికి మాట ఇస్తాడు. హిందూ చాంద్రమాన క్యాలెండర్ ప్రకారం శ్రావణ మాసం పౌర్ణమి రోజున రక్షాబంధన్ పండుగను జరుపుకుంటారు. కొన్ని ప్రాంతాల్లో దీనిని 'జంధ్యాల పౌర్ణమి' అని కూడా పిలుస్తారు. ఈ రోజున జంధ్యం ధరించేవారు కొత్త జంధ్యాన్ని మార్చుకుంటారు. హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో రాఖీ పౌర్ణమి ఒకటి. అన్నాచెల్లెళు,, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా ఈ వేడుకను నిర్వహిస్తారు. రాఖీ కట్టి.. హారతిచ్చి రాఖీ పర్వదినాన సోదరీమణులు తమ సోదరుల మణికట్టుకు రాఖీ కట్టి, స్వీట్లు తినిపించి హారతి ఇస్తారు. సోదరులు తమ సోదరీమణులకు చిరుకానుకలు అందించి జీవితాంతం అండగా ఉంటామని మాట ఇస్తారు. ఈ నెల 28న అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములు ఆనందోత్సాహాల మధ్య రాఖీ పండుగను జరుపుకోనున్నారు. కొత్త రాఖీలకు భారీ డిమాండ్ రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకుని మార్కెట్లు వివిధ రకాల రాఖీలతో కళకళలాడుతున్నాయి. రుద్రాక్ష, స్టోన్, వెండి, బంగారు రాఖీలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. కుందన్‌లు, జరీ, మెరుపులతో పాటు స్పాంజితో తయారు చేసిన రాఖీలు అందుబాటులోకి వచ్చాయి. చిన్నారులను ఆకట్టుకునేందుకు కార్టూన్ రాఖీలు కూడా ప్రత్యేకంగా తయారు చేస్తున్నారు. గతంలో పెద్ద పరిమాణంలో ఉండే రాఖీలు కాలక్రమంలో చిన్నవిగా మారాయి. అయితే ఈ ఏడాది మళ్లీ పెద్దపెద్ద రాఖీలు మార్కెట్‌లో దర్శనమిస్తున్నాయి. దీంతో రాఖీల కొనుగోళ్లకు సందడి నెలకొంది. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఈ నెల 28న సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టుకోవచ్చని వేద పండితులు చెబుతున్నారు. రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని మరింత బలోపేతం చేసే వేడుకగా నిలుస్తోంది.


# పర్యావరణహితంగా గణేష్ ఉత్సవాలు

**హైదరాబాద్‌లో లక్ష మట్టి విగ్రహాలు ఉచితం...**

**మూడు పరిమాణాల్లో మట్టి గణనాథుల పంపిణీ...**



**హైదరాబాద్, నేటిధాత్రి:** గణేష్ ఉత్సవాలను పర్యావరణహితంగా నిర్వహించాలని జీహెచ్ఎంసీ పిలుపునిచ్చింది. నిమజ్జనంతో నీటి వనరులు కలుషితం కాకుండా ఈ ఏడాది నగరవ్యాప్తంగా లక్ష మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేయనుంది. జీహెచ్ఎంసీ పరిధిలోని సర్కిల్, జోనల్ కార్యాలయాల ద్వారా సెప్టెంబర్ రెండో వారంలో మట్టి గణనాథులను అందుబాటులోకి తీసుకురానున్నారు. భక్తులతో పాటు కాలనీ సంక్షేమ సంఘాలు, గణేష్ మండపాల నిర్వాహకులు కూడా విగ్రహాలను పొందే అవకాశం కల్పించనున్నారు. మూడు పరిమాణాల్లో విగ్రహాలు మొత్తం లక్ష విగ్రహాలను మూడు పరిమాణాల్లో సిద్ధం చేయనున్నారు. 70 వేల విగ్రహాలు 8 అంగుళాలు, 20 వేల విగ్రహాలు ఒక అడుగు, 10 వేల విగ్రహాలు 1.5 అడుగుల ఎత్తులో తయారు చేయనున్నారు.



# పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని గంత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏడాదిలోనే లక్షల కార్డులు ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్!



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** పదేళ్ల BRS పాలనలో పేదవాడికి ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేని దుస్థితి ఉండేది. రేషన్ కార్డు కోసం సచివాలయాల చుట్టూ తిరిగినా పట్టించుకున్న నాథుడే లేడు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో, భూపాలపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో మొగుళ్లపల్లి మండలంలోని రైతు వేదికలలో లబ్ధిదారులకు స్పాట్ లోనే రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో చేయలేని పనిని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే చేసి చూపించింది. రేషన్ కార్డు లేక ఎంతో మంది పేదలు సంక్షేమ పథకాలకు దూరమయ్యారు. ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కార్డు, సన్నబియ్యం అందుతున్నాయి. ఇదే కాంగ్రెస్ మార్క్ పాలన" అని ఎమ్మెల్యే ఘాటుగా విమర్శించారు. అదేవిధంగా గతంలో పట్టించుకోని మహిళా సంఘాలకు ఊా భవనాలకు శంకుస్థాపన చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు భూపాలపల్లి జిల్లా మున్సిపాలిటీ చైర్మన్ ప్రభుత్వ అధికారులు జిల్లా కాంగ్రెస్ నాయకులు మండల సర్పంచులు మండలఅధ్యక్షులు మండల ఉపాధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# మంచుకొండల్లో మహా విలయం

**డెస్క్, నేటిధాత్రి:** నేపాల్‌లో సంభవించిన భారీ వరదలు తీవ్ర విధ్వంసాన్ని సృష్టించాయి. భారీ ప్రాణ, ఆస్తి నష్టాన్ని మిగిల్చాయి. భోటే కోషి, త్రిశూలి నదుల వెంట ఉన్న గ్రామాలు, పట్టణాలు వరద ప్రవాహానికి తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇళ్లు,, రహదారులు, వంతెనలు, విద్యుత్ ప్రాజెక్టులు వరద నీటిలో కొట్టుకుపోయాయి. ప్రకృతి విలయానికి ఇది సజీవ సాక్ష్యంగా నిలిచింది. గతంలో భారత్‌లో జరిగిన హిమానీ నదాలు ఉప్పొంగి న దానికి మించి అన్నట్లుగా ఈ విలయం ఉంది. ఊళ్లకు ఊళ్లే ధ్వంసం అయ్యాయి. కొండ ప్రాంతాలను కబళించి..కట్టడాలతో ప్రకృతిని దెబ్బతీసారు. దీంతో విలయం తీవ్రంగా ఉంది. ఊళ్లకు ఊళ్లు కొట్టుకు పోవడంతో ప్రజలు నీటి ప్రవాహంలో కొట్టుకు పోయారు. పర్యాటకులు కూడా కొట్టుకు పోయారు. ఎంతమంది ఎక్కడెక్కడ పోయారో లెక్కకట్టడం ఇప్పట్లో అయ్యే పనికాదు. ఇది మనకు హెచ్చరికలాంటిది. ప్రకృతి విలయాలకు పరిష్కారం కనుగొనడం లేదు. రెస్క్యూ ఆపరేషన్‌లో భాగంగా తీసిన ఏరియల్ వీడియోల్లో వరద విధ్వంసం భయానకంగా కనిపిస్తోంది. ఇళ్లు, మార్కెట్లతో కళకళలాడిన ప్రాంతాలు వరద తర్వాత బురద, శిథిలాలతో నిండిపోయాయి. కొన్ని చోట్ల గ్రామాలు ఉన్న ఆనవాళ్లు కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. వరద ఉధృతికి అనేక ప్రాంతాల్లో ఇళ్ల కింది అంతస్తులు పూర్తిగా బురదలో కూరుకు పోయాయి. రహదారులు, వంతెనలు కొట్టుకుపోవడంతో సహాయక బృందాలు ప్రభావిత ప్రాంతాలకు చేరుకోవడం కూడా కష్టంగా మారింది. హిమాలయ దేశం నేపాల్‌లో సంభవించిన మెరుపు వరదలు వందల కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపాయి. భోటే కోషి నది ఉప్పొంగడంతో అనేక జిల్లాలను వరద, బురద కలిసి ముంచెత్తింది. ఈ జలప్రళయానికి మంచుకొండల్లో భూకంపమే కారణమని తొలుత వార్తలు వచ్చాయి. అయితే, హిమనీ సరస్సు బద్దలవడం వల్లే ఈ విపత్తు సంభవించినట్లు తాజాగా అమెరికా జియాలాజికల్ సర్వే తాజాగా వెల్లడించింది. అంతర్జాతీయ రెడ్‌క్రాస్ ప్రతినిధి డేవిడ్ ఫిషర్ మాట్లాడుతూ.. మొత్తం గ్రామాలు, మార్కెట్ ప్రాంతాలు తుడిచిపెట్టుకుపోయాయని తెలిపారు. బుధవారం ఉదయం 8.37 గంటల సమయంలో టిబెట్‌లోని గోసాయిన్‌కుండ ప్రాంతంలో 4.4 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు తొలుత అమెరికా అధ్యయన సంస్థ అంచనా వేసింది. దాని ప్రభావంతో టిబెట్, నేపాల్ (సరిహద్దులోని పర్వత సమూహం నుంచి భారీ కొండ చరియ విరిగిపడినట్లు పేర్కొంది. అయితే, తాజాగా దీనిపై వివరణ ఇచ్చింది. కొండచరియలు విరిగిపడటం వల్లే ప్రకంపనలు సంభవించినట్లు తేలింది. హిమనీ సరస్సు బద్దలై భారీ మంచు చరియలు, రాళ్లు పడ్డాయి. దీంతో లిండే నది ఉప్పొంగి.. బోటే కోషి నదిలోకి వరద ఒక్కసారిగా దూసుకొచ్చిందని అమెరికా జియాలాజికల్ సర్వే స్పష్టం చేసింది. పర్వత ప్రాంతాల నుంచి భారీ పరిమాణంలో ఉన్న మంచు, రాళ్ల చరియలు విరిగిపడుతున్నట్లు శాటిలైట్ దృశ్యాల ద్వారా తెలిసిందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు, ఈ వరదలను జర్మన్ రీసర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ విశ్లేషించింది. జల ప్రళయానికి దాదాపు 7 నిమిషాల ముందు 4.4 తీవ్రతతో ప్రకంపనలు సంభవించినట్లు తాము గుర్తించామని తెలిపింది. ఆ వెంటనే భీకర వరద నేపాల్ జిల్లాలను ముంచెత్తినట్లు పేర్కొంది. ఈ విపత్తులో ఇప్పటివరకు 157 మంది ప్రాణాలు కోల్పోయారు. వందల మంది గల్లంతయ్యారు. వీరిలో అత్యధికులు విదేశీయులే. భారత్ నుంచి 140 మందికి పైగా వరదల్లో కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. అటు టిబెట్ వైపు కూడా వరద తీవ్రత ఎక్కువగానే ఉంది. ఆ దేశంలో ముగ్గురు మరణించగా.. 553 మందికి పైగా గల్లంత య్యారు. హిమాలయ దేశం నేపాల్‌లో జలప్రళయం వెనుక సమాచార లోపం కూడా ఓ బలమైన కారణంగా కన్పిస్తోంది. మంచు చరియలు విరగడంతో టిబెట్ వైపు వరద సంభవించినట్లు చైనాకు ముందే తెలిసినా తమను హెచ్చరించలేదని నేపాల్ గగ్గోలు పెడుతోంది. ఇరు దేశాల మధ్య ఈ సమాచారమార్పిడికి అధికారిక ఒప్పందం లేకపోవడంతో నేపాల్‌ను బీజింగ్ ముందస్తుగా అప్రమత్తం చేయలేదనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, చైనా విషయంలో ఇప్పుడు భారత్‌ను కూడా ఇలాంటి సమస్యే వేధిస్తోంది. బ్రహ్మపుత్ర నదిపై చైనా నిర్మిస్తోన్న భారీ డ్యామ్‌తో మన ఈశాన్య రాష్ట్రాలకు కూడా నేపాల్ లాంటి ముప్పు పొంచి ఉందని మరోసారి నిపుణులు హెచ్చరిస్తున్నారు. నేపాల్ కాలమానం ప్రకారం ఉదయం 8.15 గంటలకు టిబెట్‌లోని కెరుంగీ కౌంటీలో మెరుపు వరదలు సంభవించాయి. ఈ ఘటన జరిగిన దాదాపు 45 నిమిషాల తర్వాత నేపాల్‌కు వరదల విషయం తెలిసిందే. అంత సమయం ఉన్నా కూడా చైనా అధికారులు నేపాల్‌ను అప్రమత్తం చేయలేదట. కెరుంగీ నుంచి భారీగా వరదల నేపాల్ దిశగా పోటెత్తినట్లు కొంతమంది స్థానికుల నుంచి చివరకు విపత్తు నిర్వహణ అధికారులకు సమాచారం వచ్చింది. దీంతో వీరు హుటాహుటిన చర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతుండగా.. అప్పటికే వరద నేపాల్ జిల్లాలను ముంచెత్తింది. మధ్యాహ్నం ఒంటిగంటకు చైనా నుంచి నేపాల్‌కు సమాచారం అందింది. టిబెట్ వైపు నదిలో కొండచరియలు విరిగి పడటంతో.. భోటేకోషీ, త్రిశూలి నదులకు ముప్పు ఏర్పడిందనేది దాని సారాంశం. టిబెట్‌లో వరదల గురించి బీజింగ్ ముందుగానే తెలుసుకున్నా.. ఆ విషయాన్ని చేరవేయకపోవడంతో పెను నష్టం వాటిల్లినట్లు నేపాల్ ఆరోపిస్తోంది. అయితే, ఈ విపత్తును చైనాను బాధ్యులను చేయలేమని, ఇరు దేశాల మధ్య ఆ ఒప్పందం లేదని నిపుణులు పేర్కొంటున్నారు.

# నేపాల్ విలయంతో భారత్‌కు హెచ్చరిక

**బ్రహ్మపుత్రపై చైనా డ్యామ్ ప్రకృతి విలయానికి నాంది...**

**చైనా నిర్మిస్తున్న డ్యామ్‌తో భారత్‌కు ముప్పే...**

**ఆందోళన వ్యక్తం చేస్తున్న నిపుణులు....**

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** నేపాల్ విలయం తరవాత ఇప్పుడు భారత్‌కూ ఇలాంటి ముప్పే పొంచి ఉందన్న హెచ్చరికలు వస్తున్నాయి. అయితే అది చైనా వల్లనే అని తెలుస్తోంది. బ్రహ్మపుత్రపై చైనా నిర్మిస్తున్న భారీ డ్యామే. బీజింగ్‌తో మనకు నదీజల వివాద పరిష్కార ఒప్పందాలు, యంత్రాంగం లేవు. బ్రహ్మపుత్రలో ప్రవాహ హెచ్చుతగ్గులు, వర్షపాతం వంటి సమాచారం ఇచ్చిపుచ్చుకోవడానికైతే ఒక అవగాహనా ఒప్పందం ఉంది. దాన్ని అయిదేళ్లకు ఒకసారి పునరుద్ధరించవచ్చు. ఒకవేళ డ్యామ్ నిర్మాణం తర్వాత చైనా దాన్ని పునరుద్ధరించకపోతే.. భారత్‌కు పెను సమస్యగా మారుతుంది. దీనికి తోడు ఈ నిర్మాణం చేపట్టే ప్రాంతంలో ప్రకృతి విపత్తులకూ ఆస్కారం ఎక్కువే. అందువల్ల భవిష్యత్తులో ఈ నదిలో టిబెట్ వైపు ఏదైనా విపత్తు సంభవిస్తే.. చైనా దాన్ని భారత్‌కు చేరవేయకపోతే ఈశాన్య రాష్ట్రాలు వరదల్లో మునిగే ప్రమాదం ఉంది. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో యార్లంగ్ జాంగ్బో అంటారు. ఈ నదిపైనే చైనా ఏకంగా 167 బిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో భారీ జలవిద్యుత్తు ప్రాజెక్ట్ నిర్మిస్తోంది. ఇందుకోసం డ్యామ్ నిర్మాణం చేపడుతోంది. చైనా గతంలో నిర్మించిన ప్రపంచంలో అతిపెద్దదైన త్రీగోర్జెస్ డ్యామ్‌కన్నా ఇది మడురెట్లు భారీది. బ్రహ్మపుత్ర నది 'గ్రేట్ బెండ'గా పిలిచే భారీ వంపు ప్రాంతంలో నీరు రెండువేల విటర్ల దిగువకు ప్రవహిస్తుంది. స్వల్పదూరంలో పైనుంచి పడటంవల్ల అక్కడ జల విద్యుత్తు ఉత్పత్తి ఎక్కువగా చేయొచ్చు. ఏటా 60వేల మెగావాట్ల విద్యుత్‌ను ఇది ఉత్పత్తి చేయగలదని చైనా చెబుతోంది. అయితే, ఈ నిర్మాణ ప్రాంతమే ఇప్పుడు భారత్‌కు సమస్యగా మారింది. ఈ ప్రాజెక్ట్‌పై ఆ మధ్య చైనా జియలాజికల్ సర్వే పర్యవేక్షణలో ఓ అధ్యయనం జరిగింది. ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్న ప్రాంతం అడుగు భాగంలోనే 'పైజెన్ ఫాల్ట' (పగులు) ఉందని, ఇది అక్కడున్న రాళ్లను చీల్చుతున్నట్లుగా అందులో గుర్తించారు. ఈ బీటలు జల విద్యుత్ ప్రాజెక్టు సవిపంలో నిర్మించే డ్యామ్‌లు, రోడ్లు, వంతెనలు, సొరంగాల వంటి మౌలిక సదుపాయాలను గణనీయంగా దెబ్బతీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందువల్ల భూకంపాలు సంభవిస్తే ఇక్కడ పరిస్థితిని అంచనా వేయడం కూడా కష్టమేనని నిపుణులు పేర్కొంటున్నారు. బ్రహ్మపుత్ర నదిపై భారత్‌లో కోట్లాది మంది ప్రజల జీవనం ఆధారపడి ఉంది. అస్సాం, అరుణాచల్ రాష్ట్రాల ప్రజలకు ఈ నదే ప్రాణాధారం. మామూలుగానే ఏటా బ్రహ్మపుత్రలో వరదల కారణంగా ఈశాన్య రాష్ట్రాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పుడు చైనా ఈ డ్యామ్‌ను నిర్మించిన తర్వాత.. ఇరు దేశాల మధ్య ఘర్షణలు తలెత్తి మెగా డ్యామ్ నుంచి ఒక్క పెట్టున అపార జలరాశిని విడుదలచేస్తే అది మన ఈశాన్య రాష్టాల్లో్ విలయం సృష్టించే ప్రమాదం ఉంది. మరోవైపు, డ్యామ్ నిర్మాణం వల్ల బ్రహ్మపుత్రలో ప్రవాహం తగ్గిపోయినా పర్యవసానాలు తీవ్రంగానే ఉంటాయి. చైనా దిగువకు నీటికి విడుదల చేయకపోయినా.. నదిలో నీటి లభ్యత తగ్గితే సాగునీటికీ, తాగునీటికీ ఇబ్బంది పడాల్సి వస్తుంది. అందుకే బీజింగ్ మెగా డ్యామ్ సమస్యను ఎదుర్కొనేందుకు భారత్ కూడా 11వేల మెగావాట్ల సియాంగ్ అప్పర్ మల్టీపర్పస్ ప్రాజెక్ట్ నిర్మాణానికి సిద్ధమైంది. అరుణాచల్‌ప్రదేశ్‌లోని సియాంగ్ నదిలో నిర్మించతలపెట్టిన ఈ డ్యామ్.. ఎగువ నుంచి వచ్చే నీటి ప్రవాహాన్ని నియంత్రించేందుకు సాయపడుతుంది. కొందరు భూగర్భ శాస్త్రవేత్తలు దీన్ని డ్యామ్ అని కాకుండా 'వాటర్ బాంబ' అని పిలుస్తున్నారు. చైనా ఆధీనంలోని టిబెట్ అటానమస్ రీజియన్‌లోని ఈ ఆనకట్ట నిర్మాణం జరుగుతోంది. అయితే ఈ రీజియన్ ప్రాంతంలో తరచూ భూకంపాలు సంభవిస్తాయి. ఒకవేళ డ్యామ్ నిర్మించాక భూకంపం ఏర్పడితే భారత్, బంగ్లాదేశ్‌లపై తీవ్ర ప్రభావం పడుతుంది. భూకంపాల కారణంగా భారీ వరదలు ఏర్పడతాయి. అందుకే మైడాగ్ డ్యామ్ భారత్‌కు వాటర్ బాంబ్‌లాగా మారనుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. మైడాగ్ డ్యామ్ విషయంలో భారతీయులు మాత్రమే ఆందోళన చెందడం లేదు. చైనా భూగర్భ శాస్త్రవేత్తలూ ఈ ఆనకట్టపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీని నిర్మాణం పూర్తయితే బ్రహ్మపుత్ర జలాలు చైనా ఆధీనంలోకి వెళ్లిపోతాయి. చైనా జలాలను ఎక్కువ కాలం నిల్వ ఉంచి ఒకేసారి విడుదల చేస్తే ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వరదలు ఏర్పడతాయి. మరోవైపు సమ్మర్ లాంటి సీజన్లలో చైనా అసలు జలాలనే విడుదల చేయకపోతే నీటి ఎద్దడి నెలకొంటుంది. అయితే ఈ ముప్పు నుంచి తప్పించుకోవడానికి భారత్ కూడా ఓ మెగా ప్రాజెక్టును నిర్మించ తలపెట్టిందని సమాచారం.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్

**పరకాల, నేటిధాత్రి:** పట్టణ వాస్తవ్యులు బత్తిని సమ్మక్క కీ.శే.మొగిళి దంపతుల కనిష్ఠ పుత్రుడు బత్తిని నరేష్ గౌడ్,రమ్యల వివాహ వేడుక పరకాలలోని జీఎస్ఆర్ గార్డెన్‌లో ఘనంగా జరిగింది.ఈ వివాహ వేడుకకు మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి,ఏకు విద్యాసాగర్,మెరుగు శ్రీశైలం,బండి సదన్న,అల్లం శ్రీరామ్,గడ్డం శివకుమార్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీగా కాయిత బిక్షపతి

▶▶ నియామకంపై హర్షం.. పార్టీ బలోపేతానికి కృషి చేస్తా...



**గీసుకొండ, నేటిధాత్రి:** వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా కాయిత బిక్షపతి నియమితులయ్యారు. గురువారం వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలువేరు శ్రీనివాస్ చేతుల మీదుగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కాయిత బిక్షపతి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా అవకాశం కల్పించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి, వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు పదవి రావడానికి సహకరించిన గీసుకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాడి శివతో పాటు మండల కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడతానని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గీసుకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాడి శివ, జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మనపెల్లి శ్రీనివాస్, ఊకల్ సర్పంచ్ కక్కెర్ల సుభాష్ చంద్ర, యిప్పలపల్లి సర్పంచ్ ఒగ్గే మౌనిక ప్రశాంత్, కొమ్మాల సర్పంచ్ కన్నెబోయిన యమున ప్రవీణ్ యాదవ్, కాంటెస్టెడ్ సర్పంచ్ మర్రి క్రాంతి, నాకినబోయిన నాగరాజు, ఎంబడి రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపాటి చినుకులకే కూలిన పూరి గుడిసె మట్టి గోడ..

▶▶ నిరుపేద కుటుంబం దయనీయ స్థితి!



**అనంతగిరి, నేటిధాత్రి:** ప్రభుత్వం ఇస్తుందన్న ఆశతో ఎదురుచూస్తున్నవో నిరుపేద కుటుంబానికి కాలం కలిసి రాలేదు. పడిన చిన్నపాటి చినుకులకే ఆ పూరి గుడిసె గోడ కూలిపోయింది. దీంతో ఆ కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ సొంతింటి కలన నెరవేర్చాలని ఆ బాధితులు కన్నీరు మున్నీరుగా విజ్ఞప్తి చేస్తున్నారు. అనంతగిరి మండలంలోని బొజ్జగూడెం తండా గ్రామానికి చెందిన ధారావత్ సక్కుబాయి ఓ నిరుపేద కుటుంబం ఎన్నో ఏళ్లుగా పూరిగుడిసెలోనే జీవనం సాగిస్తోంది. రోజువారి కూలి పని చేసుకుంటూ పూట గడుపుకుంటున్న వీరికి ఇల్లు కట్టుకొని ఆర్థిక స్తోమత లేదు. ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షానికి గుడిసె తడిసిపోయి ఒకసారిగా గోడకుప్ప కూలింది. అదృష్టవశాత్తు ఆ సమయంలో కుటుంబ సభ్యులు బయటపడటంతో ప్రాణ నష్టం తప్పింది. ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇల్లు లేదా సొంత స్థలాలు ఇస్తుందని ఎంతో ఆశపడ్డారు. వర్షం పడితే ఎక్కడ గుడిసె మీద పడుతుందోనని బిక్కుబిక్కుమంటూ రాత్రులు గడుపుతున్నామని వాపోతున్నారు. మా బతుకులు ఇలాగేనా? ప్రభుత్వం ఇచ్చే ఇళ్లల్లో మాకు మొదటి ప్రాధాన్యతను కల్పించమంటూ ఆ కుటుంబం కన్నీరు పెట్టు కుంటోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి, తమ దయనీయ స్థితిని గుర్తించాలని కోరుతున్నారు. తమకు వెంటనే ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

▶▶ ఐడీఓసీ వద్ద టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో భారీ ధర్నా....

▶▶ రెండో వేతన సవరణ సంఘం అమలు చేయాలి.. పెండింగ్ డీఏలు విడుదల చేయాలి...




**మంచిర్యాల, నేటిధాత్రి:** ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక, పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక, పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ సమితి (టీజీఈజేఏసీ) మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం నస్పూర్‌లోని ఐడీఓసీ వద్ద మహా ధర్నా నిర్వహించారు.రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస్‌రావు ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, ప్రధాన కార్యదర్శి వనజారెడ్డి ఆధ్వర్యంలో ఈ ఆందోళన చేపట్టారు.ఐడీఓసీ ముఖద్వారం నుంచి కలెక్టరేట్ వరకు ఉద్యోగులు,ఉపాధ్యాయులు, కార్మికులు,పెన్షనర్లు భారీ ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అనంతరం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌కు వినతిపత్రం అందజేశారు.



▶▶ **ఆరు విడతల డీఏలు విడుదల చేయాలి...** టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి మాట్లాడుతూ ఉద్యోగులు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఆర్థిక ప్రయోజనాలను తక్షణమే విడుదల చేయాలని కోరారు.రెండో వేతన సవరణ సంఘాన్ని వెంటనే అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఆరు విడతల కరువు భత్యాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగులు, పెన్షనర్లకు ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని,పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను చెల్లించేందుకు ప్రతి నెల రూ.2 వేల కోట్లను విడుదల చేసి ఉద్యోగుల బకాయిలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.ఉద్యోగుల సమ్మిళిత పింఛను పథకం సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని,ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లకు తగిన అధికారిక గుర్తింపు కల్పించి వాటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక,పెన్షనర్ల ఆర్థిక,సామాజిక, సేవా ప్రయోజనాలకు సంబంధించిన న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చలకు ఆహ్వానించాలని శ్రీహరి కోరారు.

▶▶ **ఉద్యమం తీవ్రతరం చేస్తాం....** టీజీఈజేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనజారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మిక,పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని అన్నారు.సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ మహా ధర్నాలో టీజీఈజేఏసీ అదనపు ప్రధాన కార్యదర్శి కె. శంకర్,కో–చైర్మన్లు జి.చక్రపాణి, శ్రీనివాస్ దేశ్‌పాండే,పొన్న మల్లయ్య,శ్రీపతి బాపురావు, బట్టారి వెంకటేశ్వర్లు,గుండేటి నాందేవ్,సుమిత్,పోడేటి సంజీవ్,పొలాస సత్యనారాయణ,ధరణికోట వేణుగోపాల్,పత్తి సత్తయ్య, బి. ప్రభాకర్,దుర్గ ప్రసాద్,బి. రామ్‌మోహన్,కె.వి.ఎల్.ఎన్. మూర్తి,రాజేశ్వర్,ఎం.డి. అజర్, రాసపల్లి రవి,జి.రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు బొడ్డు శ్రావణ్‌కుమార్,ఎ.సుధాకర్, ఉపాధ్యక్షులు బి.మోహన్,జి. రాజవేణు,ఓ. కృష్ణ, బి.మనోజ్, మోతె జయకృష్ణ, సూరినేని గంగాధర్,బన్న రవీందర్,ఎస్. కిషన్,బాలకృష్ణ, ఎ.సునీత, ఎన్.గోపాల్,బెజ్జంకి జగన్,ఏ. రాజేందర్‌రెడ్డి,మోషిన్ అహ్మద్, వెంకటరమణ,ఎం.రమేష్, రాథోడ్ రమేష్,ఆర్థిక కార్యదర్శి అనుముల సతీష్‌కుమార్, ప్రచార కార్యదర్శి జె. రామ్‌కుమార్,కార్యదర్శులు నడిమెట్ల సత్యనారాయణ, తిరుపతి,మేడి శంకర్,గుండు వెంకటేశం,జి.వెంకటస్వామి,కె. శ్రీధర్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.టీజీవో,టీఎన్జీవో సంఘాల నాయకులు,వివిధ ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్, కార్మిక సంఘాల ప్రతినిధులు, జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు 4,500 మంది మహా ధర్నాలో పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి



▶▶ అనామలీస్ ఓటర్ల వివరాలను గ్రామసభలో చదివి వినిపించాలి...

▶▶ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు...

**మంచిర్యాల, నేటిధాత్రి:** జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అధికారులను ఆదేశించారు.గురువారం హాజీపూర్ మండలం కర్ణమామిడి,లక్సెట్టిపేట మండలం చందారం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఎస్ఐఆర్‌పై నిర్వహించిన గ్రామసభలకు ఆయన సంబంధిత తహసీల్దార్లు,అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా వి.రాములు మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు.జాబితాలో గుర్తించిన అనామలీస్ ఓటర్ల వివరాలను గ్రామసభలో ప్రజలకు చదివి వినిపించాలని బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు.ఏఎస్‌డీ (ఆబ్సెంట్ ,షిఫ్టెడ్,డెడ్ ) ఓటర్లకు సంబంధించి నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి,తదుపరి ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దశను పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు.ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్ణీత గడువులో ప్రక్రియను పూర్తి చేయాలని బూత్ స్థాయి అధికారులు, సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్




▶▶ శ్రీ కృష్ణవేణి హైస్కూల్‌లో ఘనంగా ముందస్తు రాఖీ వేడుకలు...

**నస్పూర్, నేటిధాత్రి:** అన్నాచెల్లెళ్లు,అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆప్యాయత,పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను 26వ డివిజన్ విద్యానగర్,సీసీసీ నస్పూర్‌లోని శ్రీ కృష్ణవేణి హైస్కూల్‌లో గురువారం ముందస్తుగా ఘనంగా నిర్వహించారు.పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బత్తిని దేవన్న గౌడ్ మాట్లాడుతూ..రక్షాబంధన్ కేవలం రాఖీ కట్టుకునే పండుగ మాత్రమే కాదని,సోదరసోదరీమణుల మధ్య ప్రేమ,నమ్మకం,



ఆప్యాయత,బాధ్యతలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.చిన్ననాటి నుంచి అన్నాచెల్లెళ్లు,అక్కాతమ్ముళ్ల మధ్య ఏర్పడే అనుబంధం జీవితాంతం కొనసాగుతుందని, పరస్పరం గౌరవించుకుంటూ ఒకరికొకరు అండగా నిలవాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో హాజరై ఒకరికొకరు రాఖీలు కట్టుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.రాఖీలను పరస్పరం కట్టుకుంటూ ఆనందంగా వేడుకలను జరుపుకున్నారు.పాఠశాల ఉపాధ్యాయులు సైతం కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులను అభినందించారు.పండుగల ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు,కుటుంబ విలువలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు,వారిలో ప్రేమ, సోదరభావం,ఐక్యత వంటి సద్గుణాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఉపాధ్యాయులు తెలిపారు.రక్షాబంధన్ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ వేడుకలను ఆనందోత్సాహాలతో ముగించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

# బొడ్రాయి ప్రతిష్ఠాపనకు భూమి పూజ



**వీణవంక, నేటిధాత్రి:** వీణవంక మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో భూలక్ష్మి, మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. గ్రామ ప్రజలు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య భూమి పూజ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కర్ర విజయ భగవాన్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామంలో నవంబర్ 13, 14, 15, 16 తేదీల్లో బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించి విజయవంతం చేయాలని కోరారు.బొడ్రాయి నిర్మాణానికి దాతలుగా కీర్తిశేషులు" మాడ ప్రకాష్ రెడ్డి, కరుణ దంపతుల కుమారుడు మధుకర్ రెడ్డి, ప్రత్యూష ముందుకు వచ్చి నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలందరి సహకారంతో ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వేద పండితులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సోదా రామకృష్ణ

**పరకాల, నేటిధాత్రి:** పట్టణానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఒంటేరు సాంబయ్య కుమారుడు ఒంటేరు క్రాంతికుమార్,సోనీ వివాహం పరకాల పట్టణంలోని డీపీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది.ఈ వివాహ వేడుకకు పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు,మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ హాజరై



నూతన వధూవరులను ఆశీర్వదించి,వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పసుల రమేష్,మార్క రఘుపతిగౌడ్,ఏకు సుధాకర్,బాబు తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా వృద్ధాశ్రమంలో అంజన్నగౌడ్ జన్మదిన వేడుకలు.

**కోదాడ, నేటిధాత్రి:** సీనియర్ జర్నలిస్ట్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కారింగుల అంజన్నగౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు గంధం రాము ఆధ్వర్యంలో ముకుందాపురంలోని



ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో 45 మంది వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియా సభ్యులు మాట్లాడుతూ అధ్యాపకుడిగా జీవితాన్ని ప్రారంభించి జర్నలిజం వృత్తిలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ 35 సంవత్సరాలుగా విలేకరి వృత్తిలో కొనసాగుతున్న కారింగుల అంజన్నగౌడ్ యువతకు ఆదర్శమన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేసిన ఘనత ఆయనదన్నారు. ప్రస్తుతం జర్నలిజం వృత్తిని ఎంచుకుంటున్న యువత అంజన్నగౌడ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు గాంధీ, ఉపాధ్యక్షుడు సురేష్, కుడుముల సైదులు, గోపాల్, వాసు, సంపత్, శ్రీకాంత్, నజీర్, మహేష్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# చదువే పేదరికాన్ని జయించే ఆయుధం సర్పంచి చాట్ల విజయ రవీందర్

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** చదువే పేదరికాన్ని జయించే గొప్ప ఆయుధమని, ప్రతి విద్యార్థి ఆ ఆయుధాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి చాట్ల విజయ రవీందర్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం (వీ=జ) కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి లింగాల



కుమారస్వామి ఆధ్వర్యంలో విద్యా సామాగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచి చాట్ల విజయ రవీందర్ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బూట్లు, సాక్సులు, యూనిఫాంలు, విద్యా కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తోందన్నారు. పేద విద్యార్థులకు చదువు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా పుస్తకాలు, యూనిఫాంలు, బూట్లు, సాక్సులు వంటి అన్ని సౌకర్యాలను కల్పిస్తోందని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, నాణ్యమైన విద్య అందిస్తున్నామని, త్వరలోనే ప్రభుత్వ బడుల్లోనే మెరుగైన ఫలితాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో చదువుపై దృష్టి పెట్టాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పడుతున్న కష్టాన్ని వృథా చేయకుండా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని సాధించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎంతో మంది విద్యార్థులు నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారని, వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, కృష్ణారెడ్డి, మహేష్, రాము, నసిరుద్దీన్, ఎంఆర్సీ సిబ్బంది వేణు, చంద్రమౌళి, రమేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్ జన్మదిన వేడుకలు

**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా జరా సంఘం మండలం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ క్రాంతి కుమార్ పాటిల్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది .ముందుగా శాల్వా పూలమాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి



మంచి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని రాబోయే దినాల్లో మంచి ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డప్పుర్ సంగమేష్,నర్సింలు పటేల్ కొల్లూరు సర్పంచ్ చింతలగట్టు శివరాజ్ వనంపల్లి సర్పంచ్ నవీన్ పటేల్ నాయకులు రాయకోటి నర్సిములు,చిన్న సాల్మన్ తదితరులు ఉన్నారు,

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

▶▶ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము..



**మొగులపల్లి, నేటిధాత్రి:** అనుబంధాలకు, ఆత్మీయతకు ప్రతీక అయిన రాఖీ పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము మండల ప్రజలందరికీ హృదయపూర్వక రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఆగస్టు 28వ తేదీ శుక్రవారం దేశవ్యాప్తంగా రాఖీ పండుగను ఘనంగా జరుపుకుంటున్న నేపథ్యంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా నడిగోటి రాము మాట్లాడుతూ.. "రాఖీ పండుగ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, అన్నాతమ్ముళ్లను, అక్కాచెల్లెళ్లను ఒకే తాటిపై నడిపే పవిత్ర బంధం. ఒకరికొకరు రక్షణగా నిలవాలనే గొప్ప సందేశాన్ని ఇచ్చే పండుగ ఇది" అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఐక్యతకే కట్టుబడి ఉంటుందికాంగ్రెస్ పార్టీ భావజాలం కూడా ఇదే ఐక్యత, సోదరభావం, అందరినీ కలుపుకుపోవడమేనని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో, రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వంలో తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా, సోదరభావంతో ఉండాలనేదే తమ లక్ష్యమని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు ప్రతి కుటుంబంలో వెలుగులు నింపుతున్నాయని, ఆడబిడ్డలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న నడిగోటి రాము గారు.. ఈ రాఖీ పండుగ వేళ మండలంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి ఆడబిడ్డ కళ్లలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.మండలంలోని ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, మహిళా సోదరీమణులందరికీ మరోసారి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# మంగలి తండాలో వైభవంగా తీజ్ పండుగ.. హాజరైన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.

**కోదాడ, నేటిధాత్రి:** మండల పరిధిలోని మంగలి తండా గ్రామంలో బంజారా లంబాడ సంప్రదాయాలకు ప్రతీక అయిన తీజ్ పండుగ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.

ఈ వేడుకల్లో కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. తండాలో నిర్వహించిన వేడుకల్లో గిరిజన మహిళలు యువతులు సాంప్రదాయ వేషధారణలతో నృత్యాలు చేస్తూ సందడి చేశారు. పుట్ట మట్టితో గోధుమ మొలకలు తీజ్ పెంచి వాటిని తలపై పెట్టుకుని భక్తిశ్రద్ధలతో సంప్రదాయ నృత్యాలతో పూజ వేదిక వద్దకు చేరుకున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి తండావాసులు ఘన స్వాగతం పలికారు. ఆమె బంజారా సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు



నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గిరిజనుల ఆచార వ్యవహారాలు, సాంస్కృతిక సంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవని కొనియాడారు. పకృతిని వర్షాలను పూజించే తీజ్ పండుగ లంబాడ సంస్కృతికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. మన సంస్కృతిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రభుత్వం గిరిజన తండాల అభివృద్ధికి కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంగలి తండా సర్పంచ్ ధరావత్ బాబ్జి నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తండా పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ డీఎస్పీ కార్యాలయం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లను వార్షిక తనిఖీ చేసిన ఎస్పీ నరసింహ ఐపిఎస్.

**ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు -సామాజిక అంశాలపై ప్రజల్లో చైతన్యం..**

**వాహనాలు బ్రేక్ డౌన్ అయితే 112 కు కాల్ చేయాలి.. ఎస్పీ నర్సింహా ఐపీఎస్...**


**నేరాల, ప్రమాదాల అదుపుకు పగడ్బందీ ప్రణాళిక...**





**కోదాడ, నేటిధాత్రి:** పోలీసు స్టేషన్ ల, పోలీసు కార్యాలయాల వార్షిక తనిఖీలో భాగంగా గురువారం సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ కోదాడ డివిజన్ డీఎస్పీ కార్యాలయాన్ని, కోదాడ పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది కవాతును పరిశీలించారు, ఆయా కార్యాలయాల ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగినది. ప్రజల భద్రతలో అనుక్షణం కృషి చేయాలని ఆదేశించారు. సాంకేతిక సద్వినియోగంతో స్మార్ట్ పోలీసింగ్ నిర్వహించాలని సూచించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తనిఖీ... ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు డ్రంకన్ డ్రైవ్ రిజిస్టర్, ఎన్ఫోర్స్మెంట్ రిజిస్టర్ లు పరిశీలించారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ పునరుద్ధరణకు ట్రాఫిక్ పోలీస్ కృషి చేయాలి, ఆపరేషన్ రోప్ ను సమర్థవంతంగా అమలు చేయాలి, మద్యం మత్తులో వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి జైలుకు పంపించాలి, యువత డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ పై దృష్టి పెట్టాలి స్పెషల్ డ్రైవ్స్ , ట్రాఫిక్ ఉలంగాలపై ఆకస్మిక తనికీలు చేయాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. డీఎస్పీ కార్యాలయం తనిఖీ.. కార్యాలయం నందు నిర్వహిస్తున్న వివిధ రకాల రిజిస్టర్ లు పరిశీలించారు. వరకత్నపు హత్య, ఆత్మహత్యల కేసులు, తీవ్రమైన చీటింగ్ కేసులు, అట్రాసిటీ కేసులు, మైనర్ లపై వేధింపుల కేసులు మొదలగు వాటిల్లో డిఎస్పీ దర్యాప్తు అధికారిగా ఉంటారు ఇలాంటి కేసుల పురోగతిని పరిశీలించారు. డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోలీసు స్టేషన్ ల పనితీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని, సిబ్బంది పనితీరును మెరుగయ్యేలా కృషి చేయాలని డిఎస్పీ కి తెలిపినారు. సామాజిక అంశాల పట్ల, భద్రత అంశాల పట్ల ప్రజలను చైతన్య పరచాలి అని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నిర్మూలించడంలో కృషి చేయాలీ, రహదారుల వెంట ఉన్న గ్రామాల ప్రజలను, హోటల్స్, టి దుకాణాలు ఇతర వ్యాపారాల నిర్వాహకులను చైతన్యపరిచి రోడ్డు ప్రమాదాలు జరగకుండా వారి వ్యాపారాల వద్ద జాగ్రతలు పాటింపచేయాలి. సీసీటీవీ కెమెరాల ఏర్పాటు చేయాలి. రహదారి భద్రతకు అన్ని శాఖలతో సమన్వయంతో పని చేయాలి హైవే పెట్రోలింగ్ నిరంతరం చేయాలి, వాహనాలు అక్రమ పార్కింగ్ చేయకుండా ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించారు. సైబర్ మోసాల పట్ల ప్రజలను చైతన్యం చేయాలి మునగాల, నడిగుడెం, చిలుకూరు మండలాల పరిధిలో గ్రామాల్లో యువతకు సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించారు, ఇక్కడ కొంత మంది అత్యాశకు పోయి ఆన్లైన్ పెట్టుబడుల విషయంలో సైబర్ మోసగాళ్ల మాయలో పడ్డారు, పరేషాన్ క్రాక్ డౌన్ ద్వారా చర్యలు చేపట్టగా ఈ ప్రాంతంలో సైబర్ నేరాలు అదుపు చేశాం అన్నారు. ఈ తనిఖీల్లో కోదాడ డివిజన్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఇన్స్పెక్టర్ లు శివశంకర్, చరమందరాజు, రామకృష్ణా రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, ఎస్ఐ లు నవీన్, మోహన్, స్టోర్ ఆర్ఎస్ఐ అఖిల్, డిసిఆర్బి సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సీసీ సందీప్, టెక్నికల్ కానిస్టేబుల్ అబెద్, సిబ్బంది ఉన్నారు.

# బాధిత కుటుంబానికి ఆసరాగా నిలిచిన 2006 ఎస్ఎస్సి బ్యాచ్.



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన మారపల్లి భద్రమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆమె దశదినకర్మ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించిన చిట్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2006 బ్యాచ్ పదో తరగతి బాల్యమిత్రులు తమ స్నేహాన్ని చాటుకున్నారు. మృతురాలి కుమారుడు మారెపల్లి సాంబయ్యతో కలిసి పదో తరగతి విద్యను అభ్యసించిన బాల్యమిత్రులు పరామర్శించి కుటుంబానికి ధైర్యం చెప్పారు. అనంతరం మిత్రులంతా కలిసి జమ చేసిన రూ. 25 వేల నగదును సాంబయ్య కుటుంబానికి ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని బాల్యమిత్రులు భరోసా ఇచ్చారు. కష్టకాలంలో స్నేహితుడి కుటుంబానికి 14వ సారి అండగా నిలిచినా తోటి బాధిత కుటుంబాలకుహామీ2006 బ్యాచ్ మిత్రులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో చింతల మహేందర్, మురారి భానుచందర్, పోశారపు మహేష్, కలికోట లక్ష్మణ్, కటుకూరి కుమార్, పాశిగంటి మహేందర్, ఉయ్యాల రమేష్, చిలుముల రాజేష్, గుండ తిరుపతి, దూడపాక రాజేందర్, కప్పల రాజేష్, రేణిగుంట్ల రమాకాంత్, నేరెళ్ల సురేష్, సిలివేరి రవీందర్, గుర్రం రాజేందర్, బూడిద రవి తదితరులు పాల్గొన్నారు.


# నూతన వధూవరులను ఆశీర్వదించిన చందుపట్ల కీర్తి రెడ్డి.




**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన సురేష్ రమ్యల వివాహ మహోత్సవానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీమతి చందుపట్ల కీర్తి రెడ్డి మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీ ఏడునూతల నిశిధర్ రెడ్డి గారు. ఈ సందర్భంగా బీజేపీ చిట్యాల మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్, బొమ్మిడి సురేష్ వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సురేష్ -- రమ్య దంపతులకు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారా వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. వారి వెంట బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పైడిం శ్రీకాంత్, సీనియర్ నాయకులు గజనాల రవీందర్, పెరుమాండ్ల రాజు, వల్లాల ప్రవీణ్, కిసారపు ప్రభాకర్, రాయిని శ్రీనివాస్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈదుల కుంట ఆక్రమణలపై సుదీర్ఘ పోరాటంలో బిగ్ ట్విస్ట్:

**నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కి అధికారుల సమగ్ర నివేదిక... హర్షం వ్యక్తం చేసిన సిపిఐ(ఎం)...**





**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** ఐటీ కారిడార్ పరిధిలోని శేరిలింగంపల్లి మండలం, ఖానామెట్ గ్రామ సర్వే పరిధిలో ఉన్న చారిత్రాత్మక "ఈదుల కుంట" చెరువు పరిరక్షణ పోరాటంలో ఒక సంచలనాత్మక, అత్యంత కీలకమైన పరిణామం చోటుచేసుకుంది. అమూల్యమైన ప్రకృతి సంపద అయిన చెరువును ఆక్రమణదారుల కోరల నుండి కాపాడాలంటూ సిపిఐ(ఎం) పార్టీ సుదీర్ఘ కాలంగా ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆక్రమణలపై అన్ని రకాల ఆధారాలు, రెవెన్యూ రికార్డులను సేకరించిన సిపిఎం నాయకులు న్యాయం కోసం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ను ఆశ్రయించారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన గౌరవ ఎన్జీటీ, వివాదాస్పద స్థలానికి సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన జరిపి పూర్తి వివరాలతో కూడిన వాస్తవ నివేదికను సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. క్షేత్రస్థాయి తనిఖీలు... రికార్డులు పరిశీలించి 'అది చెరువే'నని స్పష్టం చేసిన అధికారులు ఎన్జీటీ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన జిల్లా ఆర్డీవో మరియు పర్యావరణ శాఖ ఉన్నతాధికారులు (ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్లు) సంయుక్తంగా ఈదుల కుంట పరిసర ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఒకవైపు పాత రెవెన్యూ రికార్డులు, మ్యాప్‌లు, సర్వే నంబర్లను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూనే... మరోవైపు క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను శాటిలైట్ మ్యాపింగ్, ప్రత్యక్ష సర్వే ద్వారా పరిశీలించారు. అధికారుల సమగ్ర విచారణలో సదరు స్థలం స్పష్టంగా ఎఫ్.టి.ఎల్/శిఖం పరిధిలోని చెరువేనని ఆధారాలతో సహా తేలింది. ఈ మేరకు అధికారులు తమ తుది నివేదికను ఎన్జీటీ ముందు దాఖలు చేశారు. ఇప్పటికైనా న్యాయం నెగ్గింది: సిపిఐ నాయకుల హర్షం అధికారులు పారదర్శకంగా వ్యవహరించి ఎన్జీటీకి నివేదిక సమర్పించడంపై సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు సి . శోభన్, వి . మాణిక్యం, కే . కృష్ణ, న్ . శ్రీనివాసులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సిపిఎం చేసిన న్యాయబద్ధమైన పోరాటానికి అధికారుల నివేదిక ఒక పెద్ద విజయమని కొనియాడారు. స్థానిక రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఆక్రమణదారులు ఎంత ఒత్తిడి తెచ్చినా వాస్తవాలను దాచలేకపోయారని, ఇప్పటికైనా ధర్మం నెగ్గిందని అన్నారు. వరద నీటి కాల్వలు పునరుద్ధరించి, భూగర్భ జలాలను కాపాడాలి కేవలం నివేదికలతో సరిపెట్టకుండా, ఈదుల కుంటను పూర్వవైభవానికి తీసుకురావాలని నాయకులు డిమాండ్ చేశారు. చెరువులోకి వచ్చే సహజసిద్ధమైన వరద నీటి కాలువలను (ఇన్-ఫ్లో ఛానల్స్) వెంటనే పునరుద్ధరించి, ఆక్రమణలను శాశ్వతంగా తొలగించాలని కోరారు. వర్షపు నీటితో చెరువును నింపడం ద్వారా శేరిలింగంపల్లి, ఖానామెట్ పరిసర ప్రాంతాల్లో తీవ్రంగా పడిపోతున్న భూగర్భ జలమట్టాన్ని మళ్లీ పెంచవచ్చని సూచించారు. ప్రభుత్వం, సంబంధిత మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి చెరువు చుట్టూ రక్షణ గోడ లేదా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి శాశ్వత పరిరక్షణ చర్యలు చేపట్టాలని వారు పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ రాష్ట్రం కోసం పరితప్పించిన వ్యక్తి సుదర్శన్ రెడ్డి

**మెడికల్ కాలేజీకీ పెద్ది సుదర్శన్ నామకరణం చేస్తాం...**






**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమ నాయకుడి ఉద్యమ బాటలో అలుపెరగని పోరాటం చేసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి సంతాప సభ కార్యక్రమాన్ని భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ లోక్ సభ సభ్యుడు బోయినిపల్లి వినోద్ కుమార్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి భూపాలపల్లి, నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ది మరణించిన రోజున హరీష్ రావు కేటీఆర్ కాదు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉన్న మాజీ మంత్రులు, నాయకులు అందరూ కూడా వచ్చి అక్కడ కూర్చున్నారు. అది చూస్తుంటే ఎన్నో విషయాలు గుర్తొచ్చాయి, చాలా బాధగా అనిపించింది. మాజీ మంత్రి మాట్లాడుతూ ప్రశాంత్ రెడ్డి తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన మొట్ట మొదటి ఎన్నికల్లో పెద్ది సుదర్శన్ రెడ్డి ఓడిపోయినప్పుడు కేసీఆర్ ఎంతో బాధపడ్డారని చెప్పారు. అయ్యో పెద్ది ఓడిపోయాడే, అయ్యో పెద్ది ఓడిపోయాడే అని కేసీఆర్ గారు అన్నారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ మొత్తం పెద్ది సుదర్శన్ కుటుంబానికి అండగా నిలిచింది. కేసీఆర్ స్వయంగా హాస్పిటల్‌కు రావడం, అదే విధంగా నల్లబెల్లికి వచ్చి దాదాపు అరగంట పాటు ఎంతో గంభీరమైన మౌనంతో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఉన్నారు హరీష్ రావు కేటీఆర్ ఇతర నాయకులందరూ కూడా వచ్చి ఒక కుటుంబ సభ్యుడికి ఏ విధంగా అండగా నిలుస్తామో, అంతకంటే ఎక్కువగా పార్టీ వారి కుటుంబానికి అండగా నిలిచిందని మనమందరం చూశాం. అని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలి

**నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'ఖేలో ఇండియా సంవాద్'...**




**నర్సంపేట, నేటిధాత్రి:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొని శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ సూచించారు. నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మై భారత్ కార్యక్రమంలో భాగంగా జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో 'ఖేలో ఇండియా సంవాద్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా యువతను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఖేల్ కీ బాత్, పీఎం కే సాత్' అంశంపై చేసిన ప్రత్యక్ష ప్రసంగాన్ని విద్యార్థులు వీక్షించారు. అనంతరం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ.. క్రీడలను విద్యార్థులు తమ జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. కళాశాల మై భారత్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. సంధ్య మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకుని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం. రాంబాబు, కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. సంధ్య, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు



**నడికూడ, నేటిధాత్రి:** మండలంలోని పులిగిల్ల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తమ సోదర విద్యార్థులకు రాఖీలు కట్టి, సోదర--సోదరీమణుల మధ్య ఉన్న ప్రేమ, ఆప్యాయత,అనుబంధాన్ని చాటిచెప్పారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి (ప్రధానోపాధ్యాయులు), కటుకోజ్వల సతీష్,ఉమా పద్మ,కవిత,ప్రదీప్,రాజేష్, రమేష్ సిబ్బంది పాల్గొన్నారు. ఉపాధ్యాయులు రాఖీ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ,నమ్మకం, పరస్పర గౌరవం,రక్షణ అనే గొప్ప భావాలను రాఖీ పండుగ తెలియజేస్తుందని తెలిపారు. మన భారతీయ సంస్కృతి,సంప్రదాయాల పట్ల విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని రాఖీలు కట్టుకోవడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది.

# ప్రతి ఒక్కరి ఓటును కాపాడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**డీసీసీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్...**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 19 30వార్డులలో ఎస్ ఐఆర్ 2 పైన వార్డు సభ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జయశంకర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ హాజరైనారు ఈ సందర్భంగా బట్టు కరుణాకర్ మాట్లాడుతూ, ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరి ఓటును కాపాడటమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు సర్ 2 ప్రక్రియలో అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా జాబితా నుంచి కోల్పోకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ బిఎల్ ఏలు పార్టీ సూపర్‌వైజర్లు ప్రతి ఇంటిని, ప్రతి ఓటరును క్షుణ్ణంగా పరిశీలిస్తూ అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా కోల్పోకుండా పకడ్బందీగా పనిచేయాలి. ఓటర్ జాబితాలో ఏవైనా తప్పులు, అనామలీస్ కనిపిస్తే వాటిని వెంటనే గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి అని బట్టు కరుణాకర్ సూచించారు. అదేవిధంగా మరణించిన వారి పేర్లు, డూప్లికేట్ ఓటర్లు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలిపోయిన వారి వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని అన్నారు. అయితే అర్హత ఉన్న ఏ ఒక్కరి పేరును కూడా పొరపాటున తొలగించకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు నిండిన యువత తమ పేర్లు ఓటర్ జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని, పేరు లేకపోతే ఫామ్ 6 ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఓటర్ జాబితాలోని పేరుపై అభ్యంతరాలు ఉంటే ఫామ్-7, ఇప్పటికే ఉన్న ఓటర్ వివరాల్లో మార్పులు, సవరణలు అవసరమైతే ఫామ్-8 ద్వారా దరఖాస్తు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఎస్ ఐ ఆర్ 2 ప్రక్రియ పూర్తయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ ఏలు పార్టీ సూపర్‌వైజర్లు సమన్వయంతో నిరంతరం అప్రమత్తంగా పనిచేయాలని బట్టు కరుణాకర్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత ఉన్న ప్రతి ఓటును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సైనికుల్లా అంకితభావంతో, బాధ్యతగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ బుర్ర కొమురయ్య వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ 19వ వార్డు కౌన్సిలర్ కురిమిళ్ల శ్రీనివాస్, 30వ వార్డు కౌన్సిలర్ బొడ్డు అశోక్ భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ ఏలు పాల్గొన్నారు

# దేవుని తండాలో ఎల్లయ్యకుంట చెరువు మరమ్మతులకు వినతి



**చందుర్తి, నేటిధాత్రి:** చందుర్తి మండలం దేవుని తండా గ్రామంలోని ఎల్లయ్యకుంట చెరువు గండిపడి తెగిపోయే ప్రమాదం ఉందని, అత్యవసర మరమ్మతుల కోసం మట్టిని కేటాయించాలని కోరుతూ అటవీ శాఖ అధికారి (ఖీూా) భూలక్ష్మి గారికి గ్రామ సర్పంచ్ భుక్య మోహన్, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు భుక్య గబ్బర్ సింగ్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎల్లయ్యకుంట చెరువు గ్రామ ప్రజలకు తాగునీరు, వ్యవసాయానికి సాగునీరు అందించడంతో పాటు వన్యప్రాణుల దాహార్తిని తీర్చడంలో కీలకంగా ఉపయోగపడుతోందని తెలిపారు. చెరువు గండి మరింత పెద్దదై తెగిపోతే గ్రామానికి తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వినతిపై అటవీ శాఖ అధికారులు సానుకూలంగా స్పందించి, చెరువు మరమ్మతులకు అవసరమైన మట్టిని కేటాయించేందుకు హామీ ఇచ్చారు.

# నాయకులారా బహిరంగ చర్చకు సిద్ధమా



**కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పొంబోయిన ముత్తయ్య...**

**గుండాల, నేటిధాత్రి:** గుండాల మండల కేంద్రంలో గుండాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊకె బుచ్చయ్య అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పొంబోయిన ముత్తయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడితే చర్చకు సిద్ధమా అని ప్రశ్నిస్తున్నారు. అవును మేము చర్చకు సిద్ధమే మీ ప్రభుత్వ హయాంలో దళిత బంద్ పేరిట ఎన్ని కమీషన్ లు తిన్నారో, బీసీ బంద్ పేరిట జనాలను ఎంత ఇబంది పెట్టారో, అన్ని మాట్లాడుకుందాం అలాగే మాట్లాడితే మా నాయకుడు పాయం వెంకటేశ్వర్లు పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. మా నాయకుడు విద్యార్థి దశ నుండి రాజకీయాల్లోనే ఉంటూ ప్రజా సేవకే తన జీవితాన్ని అర్పిస్తుంటే మరో పక్క మీ నాయకుడు ప్రభుత్వ ఉద్యోగం లో వచ్చే జీతం చాలక కేవలం డబ్బు సంపాదనే లక్ష్యం గా రాజకీయాల్లోకి ఒచ్చి, ఒచ్చిన అనతి కాలంలోనే కోట్లాది ఆస్తులు ఎలా వచ్చాయో మీరే చెప్పాలన్నారు. ఇకపోతే మాట్లాడితే ఆరు గ్యారంటీ లు అని తెగ మీడిసి పడుతున్నారు. అసలు ధనిక రాష్ట్రం గా ఉన్న తెలంగాణని అప్పుల కుప్పగా మార్చింది మీరు కాదా రైతు బంద్ పేరిట గుట్టలకు, హైవే రోడ్ల కు కూడా కోటాను కోట్లు వృధాగా ఇచ్చి అసలు రైతులకు ఒక లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికే మీకు 10 ఏండ్లు పటింది నిజం కాదా ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే రెండు లక్షల రూపాయల ( 2,00,000/-) రుణమాఫీ నేరుగా రైతుల ఖాతాలో వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేసినా కూడా ఇచ్చిన మాట ప్రకారం రెండున్నర ఏండ్లలో అనేక పథకాలు ఒక్కొకటిగా అమలు చేస్తూ మాట నిలపెట్టుకుంటున్న ప్రభుత్వం మా కాంగ్రెస్ ప్రభుత్వం అని మీ ఉడత ఊపులకు తాటాకు చప్పులకు భయపడే వ్యక్తులు కాదు మా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలాంటి చర్చకు అయినా ఎక్కడికి రమన్న రావడానికి సిద్ధం, మీరు సిద్ధమా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వాంకుడోత్ రమేష్, ఎస్కె వాజీద్ పాషా, ఎస్కె కాసీం, ఎస్కె ఇస్రార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐకేఎంఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**వరంగల్, నేటిధాత్రి:** సెప్టెంబర్ 8, 9 తేదీల్లో మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) 9వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు రైతు కూలీలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను గురువారం ఖిలా వరంగల్ పంపు సెంటర్ వై జంక్షన్‌లో నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాచర్ల బాలరాజు మాట్లాడుతూ.. మహాసభల తొలిరోజు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి అధ్యక్షతన కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ప్రముఖ సంపాదకుడు, విమర్శకుడు, రచయిత కే. శ్రీనివాస్ ప్రారంభ ఉపన్యాసం ఇస్తారని, ముఖ్యఅతిథిగా ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య హాజరవుతారని పేర్కొన్నారు. జాతీయ ఉపాధ్యక్షులు రమేందర్ సింగ్ పటియాల, జీవీ చలపతిరావు, ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, సహాయ కార్యదర్శి అజ్మీరా లాల్‌కుమార్ తదితరులు వక్తలుగా ప్రసంగిస్తారని తెలిపారు. రెండో రోజు సంస్థాగత నివేదికపై సమీక్ష, సంఘ నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని రైతు, కూలీల సమస్యలు, వారి హక్కులు, భవిష్యత్ పోరాటాలపై మహాసభల్లో చర్చించనున్నట్లు తెలిపారు. రైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జక్కుల తిరుపతి, కోశాధికారి బండి వెంకటేశ్వర్లు, ఇనుముల కృష్ణ, బండి కుమార్, సుద్దాల వీరయ్య, ఎం.డి. అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ విద్యాసంస్థల్లో ఘనంగా రాఖీ వేడుకలు




**నర్సంపేట, నేటిధాత్రి:** బాలాజీ విద్యాసంస్థల్లో భాగమైన నర్సంపేట బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ పాఠశాలలో గురువారం ముందస్తు రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ ఏ. వనజ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏ. రాజేంద్ర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాఖీ పండుగను రక్షాబంధన్‌గా కూడా పిలుస్తారని, ఇది అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయతలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదరీమణులు తమ సోదరుల చేతికి రాఖీ కట్టి వారి సుఖసంతోషాలను ఆకాంక్షిస్తారని, సోదరులు తమ సోదరీమణులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇస్తారని తెలిపారు. రాఖీ పండుగ మనలో ప్రేమ, ఆత్మీయత, సోదరభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తమ ఇళ్ల వద్ద స్వయంగా తయారు చేసుకున్న రాఖీలను పాఠశాలకు తీసుకొచ్చి తోటి విద్యార్థుల చేతులకు కట్టి సోదరభావాన్ని చాటుకున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రాఖీ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి గౌడ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పరకాలలో మొదలైన రాఖీ సందడి



**పరకాల, నేటిధాత్రి:** రాఖీ పండుగను పురస్కరించుకుని పరకాల పట్టణంలో సందడి నెలకొంది.

రాఖీ పండుగకు సమయం దగ్గరపడుతుండడంతో పట్టణంలోని రాఖీ దుకాణాలు,స్వీట్ షాపులు కొనుగోలుదారులతో కళకళలాడుతున్నాయి. ఆడపడుచులు తమ అన్నదమ్ములకు కట్టేందుకు వివిధ రకాల రాఖీలను కొనుగోలు చేస్తుండగా, అన్నదమ్ములు సైతం తమ సోదరీమణులకు అందించేందుకు స్వీట్లు,కానుకలు కొనుగోలు చేస్తున్నారు. దీంతో పట్టణంలోని ప్రధాన వ్యాపార ప్రాంతాల్లో పండుగ వాతావరణం కనిపిస్తోంది. రాఖీలతో పాటు ఆకర్షణీయమైన డిజైన్లు,రంగురంగుల రాఖీలు అందుబాటులో ఉండటంతో దుకాణాల వద్ద సందడి నెలకొంది. వ్యాపారులు కూడా రాఖీ పండుగను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



# నేటిధాత్రి 9 NETI DHATHRI





తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు

## ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం

పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444




మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# ఆరోగ్యం కోసం స్త్రీలు ఈ 4 పనులు తప్పక చేయాలి

## నెలరోజుల్లోనే తేడా కనిపిస్తుంది!



డెస్క్,నేటిధాత్రి:
మహిళలు ఉదయం లేచిన నుంచి రాత్రి పడుకొనే వరకు ఇంటాబయట పనులతో ఫుల్ బిజీగా ఉంటారు. నిమిషం తీరిక లేకుండా పనుల్లో నిమగ్నమైపోతారు. అయితే గృహ బాధ్యతల కారణంగా మహిళలు తరచుగా తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. కానీ ఏ వయస్సులోనైనా, వారి జీవనశైలిని కొద్దిగా మార్చడం ద్వారా, వారు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు, వ్యాధులను నివారించవచ్చు వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుంది. కాబట్టి మహిళలు గుర్తుంచుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని ఆరోగ్యంగా ఉంచుకోగల ప్రాథమిక విషయాల గురించి ఇక్కడ తెలుసుకుందాం.

శారీరక శ్రమ: క్రమం తప్పకుండా వ్యాయామం చేసే స్త్రీలకు మెరుగైన రక్తపోటు కొలెస్ట్రాల్ స్థాయిలు ఉంటాయి. గుండె జబ్బులు, మధుమేహం , బీపీ వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. మహిళలు మెనోపాజ్‌కు చేరుకోవడం , శారీరకంగా చురుకుగా ఉండటం వలన, వారు అనేక సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. కాబట్టి ప్రతి స్త్రీ వారానికి 4-5 రోజులు 30-60 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి.

### చక్కగా నిద్రపోండి:

ఆధునిక జీవనశైలి కారణంగా చాలా మంది మహిళలకు రాత్రిపూట నిద్రపోవడం కష్టంగా మారుతోంది. అయితే మీ ఇతర బాధ్యతల మాదిరిగానే నిద్రకు కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. విశ్రాంతి తీసుకోవడానికి తగినంత నిద్ర పొందడం వలన మీరు ఆరోగ్యంగా ఉండటానికి , మీ శరీరాన్ని శక్తివంతంగా ఉంచడంలో సహాయపడుతుంది.

శారీరక పరీక్ష : ఏటా మీ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని నిర్ధారించుకోండి, ఇది మీకు ఏదైనా తీవ్రమైన అనారోగ్యం వచ్చే ప్రమాదం నుంచి వెంటనే బయటపడేలా చేస్తుంది. అటువంటి పరిస్థితిలో, వైద్యులు అధిక రక్తపోటు , అధిక స్థాయి అనారోగ్య కొలెస్ట్రాల్ వంటి ప్రాథమిక విషయాలను తనిఖీ చేస్తారు.

### ఆహారంపై శ్రద్ధ వహించండి:

మీరు తినే దానిపై శ్రద్ధ వహించండి. ఆరోగ్యకరమైన ఆహారం అంటే రుచి లేని ఆహారం కాదు. బదులుగా, ఇది ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు , కార్బోహైడ్రేట్లతో కూడిన భోజనం తినాలి . మీరు దీనికి రకరకాల కూరగాయలు , పండ్లను జోడించవచ్చు.

# చలికాలంలో జలుబు, దగ్గు వేధిస్తోందా?

●"ఉసిరి టీ" తాగితే మంచిదట! - పైగా ఈ ప్రయోజనాలు కూడా! ఆయుర్వేదంలో ఉసిరి వినియోగం అధికం

●ఇండియన్ గూస్ బెర్రీతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు



హైదరబాద్,నేటిధాత్రి:
చలికాలంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంటుంది. ఈ సీజన్‌లో శరీరం నిస్తేజంగా మారడమే కాదు.. వ్యాధి నిరోధకశక్తి తగ్గుతుంది. వైరస్‌లు, బ్యాక్టీరియాలు వేగంగా శరీరంలోకి చేరి.. జలుబు, దగ్గు, జ్వరాలు ఇబ్బందిపెడుతుంటాయి. ఇలాంటి సమయంలో ఇమ్యూనిటీ పెంచే ఆహారాలు తీసుకోవాలి. తద్వారా ఎలాంటి రోగాలతో అయినా పోరాడే సామర్థ్యం లభిస్తుంది. అలా ఇమ్యూనిటీ అందించే ఫుడ్స్?లో ఉసిరితో తయారయ్యే టీ కూడా ఒకటి. మరి దీని వల్ల కలిగే ప్రయోజనాలు, ఎలా తయారు చేసుకోవాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం..

### ఉసిరి టీ ఆరోగ్య ప్రయోజనాలు:

రోగ నిరోధక శక్తిని పెంచుతుంది: ఉసిరిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలపరస్తుందని.. ఫలితంగా శరీరం బాక్టీరియా, వైరస్‌లతో సమర్థవంతంగా పోరాడగలుగుతుందని ప్రముఖ న్యూట్రిషనిస్ట్ శుభాంగి తమ్మళ్వార్ అంటున్నారు. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు జలుబు వల్ల కలిగే గొంతు నొప్పి, వాపు వంటి లక్షణాలను తగ్గిస్తాయని అంటున్నారు.

జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది : ఉసిరి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ ఆరోగ్యం మెరుగుపడుతుందంటున్నారు. ముఖ్యంగా మలబద్ధకాన్ని నివారిస్తుందని చెబుతున్నారు. అంతేకాదు.. ఉసిరి.. జీర్ణ రసాల స్రావాన్ని ప్రేరేపించి పోషకాల శోషణను మెరుగుపరుస్తుందని.. ఫలితంగా అజీర్ణం, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గిపోతాయంటున్నారు.

కళ్ల ఆరోగ్యానికి మంచిది: ఉసిరి కళ్ల ఆరోగ్యానికి చాలా మంచిదని అంటున్నారు. ఇది కంటి చూపును మెరుగుపరుస్తుందని, గ్లాకోమా వంటి కంటి సమస్యలను నివారిస్తుందని అంటున్నారు. అలాగే ఉసిరిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కంటి వాపును తగ్గించి.. కంటి ఎరుపు, దురద వంటి సమస్యలను తగ్గిస్తుందని చెబుతున్నారు.

రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: ఉసిరిలో యాంటీ-డయాబెటిక్ లక్షణాలు అధిక పరిమాణంలో ఉంటాయని.. రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయని అంటున్నారు. 2020లో జర్నల్? ఆఫ్ ఆయుర్వేద అండ్ ఇంటిగ్రేటివ్ మెడిసిన్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. ఆమ్లా సారం గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తుందని, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుందని కనుగొన్నారు.

కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది: ఉసిరిలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తుందని అంటున్నారు. తద్వారా గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని తగ్గుతుందని అంటున్నారు.

ఫ్రీ రాడికల్స్ నష్టం తగ్గుతుంది : ఉసిరిలోని విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుందని నిపుణులు అంటున్నారు. అలాగే ఈ పండులో పాలీఫెనాల్స్, టానిన్, ఫ్లేవనాయిడ్లు ఉంటాయని.. ఇవన్నీ శరీరాన్ని ఆక్సిడేటివ్ స్ట్రెస్, ఫ్రీ రాడికల్ డ్యామేజ్ నుంచి రక్షించడంలో చాలా బాగా సహాయపడతాయంటున్నారు.

జుట్టు, చర్మ ఆరోగ్యానికి మేలు : ఉసిరిలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు జుట్టు, చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా వెంట్రుకల కుదుళ్లు బలంగా మారి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుందంటున్నారు. అలాగే, ఉసిరి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు స్కిన్ ఇరిటేషన్, మొటిమలను తగ్గిస్తాయని.. వృద్ధాప్య ఛాయలను దూరం చేస్తాయంటున్నారు.

క్యాన్సర్?ను నిరోధించడం: ఉసిరిలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధించడంలో సహాయపడతాయని అంటున్నారు. ఇదే విషయాన్ని %చీ×ఎ% సభ్యుల బృందం కూడా స్పష్టం చేసింది.(రిపోర్ట్ కోసం ఇక్కడ క్లిక్?చేయండి).

ఉసిరి టీ ఎలా తయారు చేయాలంటే: గిన్నెలోకి ఓ గ్లాస్ నీళ్లు పోసి చెంచా ఎండబెట్టిన ఉసిరి పొడి, కొద్దిగా అల్లం తరుగు, రెండు తులసి ఆకులు, చిటికెడు వేయించిన జీలకర్రపొడిని వేసి బాగా మరగబెట్టాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు తేనె, నిమ్మరసం చేర్చి తాగితే సరి. లేదంటే తాజా ఉసిరికాయను తురిమి మిక్సీలో పేస్టులా చేసుకోవాలి. దాన్ని నీళ్లలో మరిగించి కూడా టీ రూపంలో తీసుకోవచ్చు.

NOTE : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# బీట్‌రూట్‌ను రోజూ ఎందుకు తినాలో తెలుసా..?

## కారణం తెలిస్తే వెంటనే తినడం మొదలుపెడతారు..!



బీట్‌రూట్ అంటే చాలా మందికి ఇష్టం ఉండదు. దీని రుచి చాలా మందికి నచ్చదు. అలాగే బీట్‌రూట్‌ను ముట్టుకుంటే చాలు రంగు అంటుతుంది. కనుక దీన్ని తినేందుకు చాలా మంది అంత ఇష్టతను ప్రదర్శించరు. అయితే వాస్తవానికి బీట్‌రూట్‌ను సూపర్ ఫుడ్ అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్ బీట్‌రూట్‌లో ఉంటాయి. కనుక బీట్‌రూట్‌ను తినాలని వారు సూచిస్తున్నారు. బీట్‌రూట్‌ను రోజూ తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. బీట్‌రూట్‌లో నైట్రేట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. దీంతో రక్తనాళాలు వెడల్పుగా మారుతాయి. దీని వల్ల రక్త సరఫరాకు ఉండే అడ్డంకులు తొలగిపోయి రక్తం సరిగ్గా సరఫరా అవుతుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది.

### గుండె జబ్బులు రావు..

బీట్‌రూట్‌ను తినడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టుల అధ్యయనాల్లో వెల్లడైంది. కనుక బీట్‌రూట్‌ను రోజూ తింటే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. బీట్‌రూట్‌లో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల కణాలు డ్యామేజ్ అవకుండా చూసుకోవచ్చు. అలాగే తీవ్రమైన వ్యాధులైన క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. బీట్‌రూట్ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా తక్కువ. అలాగే ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. కనుక బీట్ రూట్‌ను తింటే బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. డయాబెటిస్ ఉన్నవారు బీట్‌రూట్‌ను తింటుంటే రక్తంలో చక్కెర స్థాయిలను చాలా సులభంగా మేనేజ్ చేసుకోవచ్చు. డయాబెటిస్‌ను అదుపు చేయవచ్చు.

### బరువు తగ్గవచ్చు..

బీట్‌రూట్‌లో ఉండే నైట్రేట్లు మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. దీంతో ఇవి మెదడుకు రక్త సరఫరాను పెంచుతాయి. దీని వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. మెదడు యాక్టివ్‌గా మారుతుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారికి బీట్‌రూట్ ఎంతో మేలు చేస్తుంది. దీన్ని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు తగ్గాలని చూస్తున్నవారు కచ్చితంగా బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి.

### జీర్ణ వ్యవస్థ పనితీరుకు..

బీట్‌రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. అలాగే వ్యాధులను తగ్గిస్తుంది. దీంతో సీజనల్‌గా వచ్చే వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. బీట్‌రూట్‌ను రోజూ తినడం వల్ల లివర్ శుభ్రంగా మారుతుంది. లివర్‌లోని వ్యర్థాలు బయటకు పోతాయి. శరీరం కూడా అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. బీట్‌రూట్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. ముఖ్యంగా మలబద్ధకం తగ్గుతుంది. మలబద్ధకం సమస్య ఉన్నవారు రోజూ బీట్‌రూట్ ను తింటే త్వరగా ఆ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇలా బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



# మీ జుట్టుకు రక్షణ ఈ పొడులే!

ఆయుర్వేదంలో జుట్టును సంరక్షించుకోవటానికి అనేక పద్ధతులు ఉన్నాయి. వీటిలో హెయిర్‌మాస్కలను తయారుచేసుకోవటం ఒక ప్రధానమైన అంశం. ఈ హెయిర్‌మాస్కను ఎలా తయారుచేసుకోవాలో చూద్దాం..

### తయారీ విధానం

మన జుట్టును సంరక్షించే అనేక రకాల పొడర్లు మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిని ఒక గిన్నెలోకి తీసుకొని.. వాటిని నీటితో కానీ.. పెరుగుతో కానీ.. కొబ్బరినూనెతో కానీ కలపాలి. ఆ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి 30 నిమిషాలు వదిలేయాలి. ఆ తర్వాత షాంపుతో జుట్టును కడగాలి. ఇప్పుడు ఆ పొడర్లు ఏమిటో చూద్దాం..

### భృంగరాజ పొడి

భృంగరాజను మూలికల్లో రారాజుగా పిలుస్తారు. ఇది జుట్టును బలంగా చేస్తుంది. జుట్టు ఊడిపోకుండా కాపాడుతుంది. కొందరిలో జుట్టు తెల్లపడకుండా అడ్డుకుంటుంది.

### ఉసిరి పొడి

ఉసిరి పొడిలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది జుట్టు నిగనిగలాడేలా చేస్తుంది. జుట్టు బలంగా పెరగటానికి ఉపకరిస్తుంది.

### వేప పొడి

కొందరికి మాడుపై బ్యాక్టీరియా చేసి రకరకాల సమస్యలు ఏర్పడుతూ ఉంటాయి. దురద పెడుతూ ఉంటుంది. ఈ సమస్యలకు వేప పొడి మంచి పరిష్కారమని చెప్పాలి.

### మందార పొడి


మందారంలో విటమిన్స్, అమినో యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి జుట్టు ఊడిపోకుండా రక్షిస్తూ ఉంటాయి.

### మెంతి పొడి

మెండి పొడిలో ప్రొటీన్, నికోటినిక్ యాసిడ్‌లు ఉంటాయి. ఇవి జుట్టు ఉడిపోకుండా రక్షణ కవచంలా పనిచేస్తాయి. మెంతి పొడిని పెరుగుతో కలిపి రాస్తే అనేక ప్రయోజనాలు ఉంటాయి.

### కుంకుడు పొడి

జుట్టులో ఉండే దుమ్మును తొలగించటంలో కుంకుడు పొడి ప్రధానమైన పాత్ర పోషిస్తుంది. దీని వల్ల జుట్టులో సహజంగా ఉండే నూనెలకు ఎటువంటి ప్రమాదం ఉండదు. షికాకాయ్ పొడి కూడా జుట్టు ఆరోగ్యంగా పెరగటానికి ఉపకరిస్తుంది.



# బిగిసడలిన అందాలకు అద్భుతమైన వ్యాయామాలు

అందానికి మగువలు ఇచ్చే ప్రాధాన్యం అంతాఇంతా కాదు. వివాహం జరిగి పిల్లలు పుట్టాక వారిలోని బిగువు కొంత సడలుతుంది. దీంతో వారిలో ఆందోళన మొదలవుతుంది. వక్షోజాలు వదలు కావడాన్ని చాలామంది జీర్ణించుకోలేరు. అయితే, ఇందుకు బోల్డన్ని కారణాలు కూడా ఉండొచ్చు. అంటే జీవనశైలి, జెనెటిక్స్, ఆరోగ్యంపైనా ఇది ఆధారపడి ఉంటుంది. ఇలాంటి వారికి 20 ఏళ్ల వయసులోనే వక్షోజాల బిగుత సడలిపోయి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అయితే, ఈ మాత్రానికే కుంగిపోవాల్సిన అవసరం లేదు. చిన్నచిన్న వ్యాయామాల ద్వారా వదులైన వక్షోజాలను బిగుతుగా చేసుకోవచ్చు. పూర్వ స్థితికి తీసుకురావొచ్చంటున్నారు నిపుణులు. అవేంటో ఇప్పుడు చూద్దాం.

వైడ్ టు క్లోజ్ పుషప్
ఈ వ్యాయామం కోసం తొలుత పుషప్ పొజిషన్ తీసుకోవాలి. చేతులు సరిగ్గా మీ భుజాల కింద కాస్త ఎడంగా ఉండాలి. ఆ తర్వాత వ్యాయామం ప్రారంభించాలి. ఈ క్రమంలో వక్షోజాలు నేలకు తగిలేలా పుషప్స్ చేయాలి. ఆ తర్వాత మళ్లీ పైకి లేవాలి. ఇలా కిందికిపైకి 15 రెప్స్‌తో 3 సెట్లు పూర్తిచేయాలి.

డంబెల్ బెంచ్ ప్రెస్
ఈ వ్యాయామంలో వెనక ఓ ఏటవాలు బెంచ్ లాంటిది ఉండాలి. దానికి ఆనుకుని రెండు చేతుల్లో రెండు డంబెల్స్ పట్టుకోవాలి. అరచేతులు పాదాలకు ఎదురుగా ఉండాలి. ఇప్పుడు కాళ్లను గాల్లోంచి నేలపైకి నెమ్మదిగా తీసుకొచ్చి ఊపిరి తీసుకోవాలి. ఇప్పుడు డంబెల్స్ ఉన్న చేతలను చాతీపైకి నిలువుగా తీసుకురావాలి. ఈ క్రమంలో డంబెల్స్ రెండు ఒకదాన్ని ఒకటి నెమ్మదిగా తాకాలి. అంటే చేతులు 'వి' ఆకారంలో కదలాలన్నమాట. ఆ తర్వాత చేతులను నెమ్మదిగా కిందికి దించాలి. ఇప్పుడు శ్వాసను విడిచిపెట్టాలి. ఆ తర్వాత మళ్లీ మునుపటిలా చేయాలి. ఇలా 15 రెప్స్‌తో 3 సెట్లు చేయాలి.

ఇంక్లైన్ డంబెల్ ఫ్లై
డంబెల్ బెంచ్ ప్రెస్‌లానే దీనిని కూడా ఏటవాలు బెంచ్ పైనే చేయాలి. రెండు చేతుల్లో రెండు డంబెల్స్ పట్టుకుని చేతులను నిటారుగా లేపాలి. ఇప్పుడు చేతులను అలాగే వెనక్కి వంచాలి. అంటే సమాంతరంగా తీసుకురావాలి. ఇప్పుడు ఒక క్షణం ఆగి శ్వాసను వదులుతూ చేతులను మళ్లీ యథాస్థానంలోకి తెచ్చుకోవాలి. దీనిని కూడా మూడుసెట్లుగా చేయాలి.

కేబుల్ క్రాసోవర్
ఇందులో మిషన్ పుల్లీ హ్యాండిళ్లను కిందకు లాగాల్సి ఉంటుంది. ఇందుకోసం మొదట మిషన్ రెండు వైపులా పుల్లీలను హై లెవల్‌కు సెట్ చేసుకోవాలి. అలాగే, బరువును సర్దుబాటు చేసుకోవాలి. తొలుత తేలికైన బరువుతో ప్రారంభించి ఆ తర్వాత సౌకర్యంగా అనిపిస్తే బరువును పెంచుకుంటూ పోవచ్చు. మిషన్ మధ్యలో నిలబడి పాదాలను భుజం వెడల్పులో ఉండేలా చూసుకోవాలి. ఇప్పుడు కుడి కాలిని ఒక అడుగు ముందుకు వేసి పుల్లీలను లాగాలి. ఈ క్రమంలో నడుమును కూడా కొంచెం వంచి చాతీ కండరాలు సాగినట్టు అనిపించే వరకు చేతులను చాచాలి. ఊపిరి పీల్చుకుని తిరిగి యథాస్థానానికి రావాలి. ఇలా 15 రెప్స్ చేయాలి.

కోబ్రా పోజ్
ఈ వ్యాయామంలో పొట్టను నేలకు ఆనించి పడుకోవాలి. ఆ తర్వాత అరచేతులను నేలకు ఆన్చాలి. ఆపై నేలను నెడుతూ తలను నెమ్మదిగా పైకి లేపాలి. అలా నడుమును కదపకుండా చాతీభాగం వరకు లేపాలి. ఈ క్రమంలో ఊపిరి పీల్చుకోవడం మర్చిపోకూడదు. తిరిగి ప్రారంభ స్థానానికి వచ్చే వరకు మూడు సెకన్ల పాటు అలాగే ఉండాలి. ఇవి కూడా మూడు సెట్స్ చేయాలి. ఈ వ్యాయామాలను క్రమం తప్పకుండా చేయడం ద్వారా వక్షోజాలను తిరిగి పూర్వస్థితికి తీసుకొచ్చుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# సీట్ల పెంపును వ్యతిరేకిస్తాం



- యథావిధిగా లోక్‌సభ నియోజకవర్గాలు
- మరో 25 ఏళ్లపాటు ప్రస్తుత స్థానాలే కొనసాగాలి
- ప్రస్తుత సీట్లకు అనుగుణంగా 33 శాతం మహిళా రిజర్వేషన్లు
- ప్రధాని మోదీకి కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
లోక్‌సభ నియోజకవర్గాలను యథావిధిగా కొనసాగిస్తూ, మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. డీలిమిటేషన్‌పై వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని పార్టీల అభిప్రాయాలను తీసుకోవాలని కోరింది. ఈ మేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు.
ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాలను మరో 25 ఏళ్లపాటు కొనసాగించాలని ఖర్గే పేర్కొన్నారు. రాష్ట్రాల వారీగా ఉన్న లోక్‌సభ స్థానాల్లోనూ ఎలాంటి మార్పులు చేయొద్దని సూచించారు. డీలిమిటేషన్ దేశ రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపే కీలక అంశమని, నిర్ణయం తీసుకునే ముందు అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కోరారు. రాష్ట్రాల అభిప్రాయాలకూ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

### 2029 నుంచే మహిళలకు 33 శాతం

2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఖర్గే డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమల్లోకి తీసుకొచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. జనాభా నియంత్రణకు కృషి చేసిన రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా రాజ్యాంగపరమైన రక్షణ కల్పించాలని పేర్కొన్నారు.
డీలిమిటేషన్‌పై ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా విస్తృత రాజకీయ సంప్రదింపులు జరపాలని ఖర్గే సూచించారు. ప్రతిపాదనలపై చర్చించేందుకు సర్వపక్ష సమావేశం నిర్వహించి, రాజకీయ పార్టీలు వాటిని సమగ్రంగా పరిశీలించేందుకు తగిన సమయం ఇవ్వాలని కోరారు.

### సీట్ల పెంపును వ్యతిరేకిస్తాం

ప్రస్తుతమున్న 543 లోక్‌సభ స్థానాలను పెంచే ఎలాంటి నిర్ణయానికైనా కాంగ్రెస్, విపక్ష కూటమి మద్దతు ఇవ్వబోదని ఖర్గే స్పష్టం చేశారు. లోక్‌సభ స్థానాలను పెంచేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని, ఇది రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. మహిళలకు చట్టసభల్లో కల్పించే 33 శాతం రిజర్వేషన్లను డీలిమిటేషన్ ప్రక్రియతో ముడిపెట్టడాన్ని తప్పుపట్టారు. రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు--2026 ఏప్రిల్ 17న లోక్‌సభలో అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ సాధించలేకపోయిందని ఖర్గే పేర్కొన్నారు. అటువంటి విధానాన్ని మళ్లీ పునరావృతం చేయవద్దని కోరారు. ఈ అంశంపై గతంలో జూలై 16న కూడా లేఖ రాశానని, ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో తాజా పరిణామాల నేపథ్యంలో మరోసారి లేఖ రాయాల్సి వచ్చిందని తెలిపారు.

# డిజిటల్ లైబ్రరీ కోసం యువత ఎదురుచూపులు

పోటీ పరీక్షల సన్నద్ధతకు ఆధునిక వసతులు అవసరం



ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి నిరుద్యోగుల వినతిపత్రం ఫైల్ ఫోటో

పరకాల,నేటిధాత్రి
పట్టణ నిరుద్యోగ యువత సమస్యపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గతంలో సానుకూలంగా స్పందించి,ఆధునిక వసతులతో కూడిన డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.పాత లైబ్రరీ భవనం శిథిలావస్థకు చేరడంతో చదువుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు నిరుద్యోగ యువతీ యువకులు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యను వివరించారు.వారి విజ్ఞప్తికి స్పందించిన ఎమ్మెల్యే,యువత చదువులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.తాత్కాలికంగా పాత మున్సిపాలిటీ భవనం పై అంతస్తులోని హాల్‌ను యువత చదువుకునేందుకు అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ ఛైర్మన్ పావుశెట్టి సునీల్‌తో మాట్లాడారు.అలాగే పరకాలలో శాశ్వత డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని ఉన్నతాధికారులకు సూచించారు.దీంతో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతలో ఆశలు నెలకొన్నాయి.అయితే హామీ ఇచ్చి కొంతకాలం గడుస్తున్నప్పటికీ డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు సంబంధించిన పనులు ఇప్పటివరకు ప్రారంభం కాలేదు.దీంతో లైబ్రరీ ఎప్పుడు అందుబాటులోకి వస్తుందా అని యువత ఆసక్తిగా ఎదురుచూస్తోంది.పరకాల పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన అనేక మంది యువత ప్రభుత్వ ఉద్యోగాలు,బ్యాంకింగ్,రైల్వే,పోలీస్ తదితర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ప్రశాంతమైన అధ్యయన వాతావరణంతో పాటు అవసరమైన పుస్తకాలు,డిజిటల్ సదుపాయాలు కలిగిన లైబ్రరీ అవసరమని వారు పేర్కొంటున్నారు.ప్రస్తుతం ఉన్న పాత లైబ్రరీ భవనం పరిస్థితుల కారణంగా చదువుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని,ఆధునిక సౌకర్యాలతో కూడిన డిజిటల్ లైబ్రరీ అందుబాటులోకి వస్తే తమ సన్నద్ధతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని యువత చెబుతోంది.ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఎక్కువ సమయం ఏకాగ్రతతో చదువుకునే అవకాశం కల్పించేలా సౌకర్యవంతమైన వాతావరణం అవసరమని పేర్కొంటున్నారు.ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గతంలో యువత సమస్యను స్వయంగా విని స్పందించి హామీ ఇవ్వడంతో,ఆ హామీపై యువతలో నమ్మకం ఏర్పడింది.సంబంధిత అధికారులు తదుపరి ప్రక్రియను పూర్తి చేసి పనులను ప్రారంభిస్తే త్వరలోనే పరకాల పట్టణానికి డిజిటల్ లైబ్రరీ అందుబాటులోకి వస్తుందని వారు ఆశిస్తున్నారు.యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇచ్చిన హామీని కార్యరూపంలోకి తీసుకువచ్చి,డిజిటల్ లైబ్రరీ పనులను త్వరగా ప్రారంభించాలని పట్టణ నిరుద్యోగ యువత కోరుతోంది.లైబ్రరీ అందుబాటులోకి వస్తే పరకాల



యువతకు మెరుగైన అధ్యయన వాతావరణం లభించడంతో పాటు,పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికి మరింత ప్రయోజనం చేకూరుతుందని వారు భావిస్తున్నారు.


### యువత భవిష్యత్తుకు పెట్టుబడి

పట్టణంలో విద్యార్థులు,నిరుద్యోగ యువతకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి అనుకూలమైన వాతావరణం,నాణ్యమైన అధ్యయన వనరులు అందుబాటులో ఉంటే వారి సన్నద్ధతకు మరింత తోడ్పాటు లభిస్తుంది.డిజిటల్ సాంకేతికతను వినియోగించుకునే అవకాశం కల్పిస్తే పుస్తకాలకే పరిమితం కాకుండా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న విద్యా సామగ్రిని కూడా యువత ఉపయోగించుకోవచ్చు.ఇలాంటి సదుపాయం పరకాల పట్టణానికే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల అభ్యర్థులకు కూడా దీర్ఘకాలికంగా ఉపయోగపడుతుంది.డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గతంలో స్పందించి చొరవ చూపడం అభినందనీయం.యువత సమస్యను పరిగణనలోకి తీసుకుని ఇచ్చిన హామీ త్వరగా కార్యరూపం దాల్చేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.యువత విద్య,ఉద్యోగ సాధనకు ఉపయోగపడే ఈ సదుపాయం త్వరగా అందుబాటులోకి రావాలని ఆకాంక్షిస్తున్నాం.



బొచ్చు రాజు నిరుద్యోగి పరకాల

# మిర్ ఆలం చెరువుకు మహర్దశ



- పర్యాటక కేంద్రంగా అభివృద్ధి
- ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణం
- పనులను పరిశీలించిన సీఎం రేవంత్

హైదరాబాద్, నేటిధాత్రి:
హైదరాబాద్ నగరంలోని చారిత్రక ప్రాధాన్యం కలిగిన మిర్ ఆలం చెరువుకు తెలంగాణ ప్రభుత్వం సరికొత్త హంగులు అద్దబోతోంది. కుటుంబ సమేతంగా వచ్చి రోజంతా ప్రకృతి అందాలు, జలక్రీడలు, వినోదాన్ని ఆస్వాదించేలా దీనిని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం మిర్ ఆలం చెరువును ఆకస్మికంగా పరిశీలించారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సుందరీకరణ పనులు, సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణ పురోగతిని అధికారులతో సమీక్షించిన సీఎం.. పనులన్నింటినీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.
చెరువుపై నిర్మిస్తున్న ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి పనులు శరవేగంగా సాగుతున్నాయి. లక్ష్యంగా పెట్టుకున్న 544 పైల్స్‌లో 273 (50.18 శాతం) పైల్స్ పూర్తి కాగా, 62 పైల్ క్యాప్స్‌లో 28 (45.16 శాతం) పనులు పూర్తయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. చెరువు పునరుజ్జీవనం, చెరువు పరిసర ప్రాంతాలు, ఐలాండ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు.
ముఖ్యంగా చెరువులోకి ఎలాంటి మురుగు నీరు చేరకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని, వర్షపు నీరు మూసీ నదిలోకి సాఫీగా వెళ్లేలా నాలాలను విస్తరించి నీటి నాణ్యతను పెంచాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. యువతతో పాటు కుటుంబాలను ఆకట్టుకునేలా మిర్ ఆలం చెరువులో బోటింగ్, వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ కార్యకలాపాలను అందుబాటులోకి తేనున్నారు.
పర్యావరణ భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా చెరువు చుట్టూ ఫుడ్ కోర్టులు, పచ్చని పార్కులు, చిన్నారుల కోసం ప్రత్యేక ఆట స్థలాలు, వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు కానున్నాయి. అంతేకాకుండా చెరువులో ఉన్న ఐలాండ్లను ప్రకృతి ఆధారిత విశ్రాంతి కేంద్రాలుగా, టెంట్లు వేసుకునే గ్లాంపింగ్ స్పాట్లుగా, డెస్టినేషన్ వెడ్డింగ్స్, ఈవెంట్లకు అనుకూలమైన వేదికలుగా రూపుదిద్దనున్నారు.
ఈ నాణ్యమైన సౌకర్యాల కోసం పీపీపీ విధానంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించి స్థానికులకు ఉపాధి కల్పిస్తారు. సమీపంలోనే ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కుతో మిర్ ఆలం ట్యాంక్ అభివృద్ధిని సమగ్రంగా అనుసంధానించాలని సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. దీనివల్ల జూ పార్క్ సందర్శనకు వచ్చే పర్యాటకులు ఒకే పర్యటనలో చెరువు అందాలు, జలక్రీడలు, కుటుంబ వినోదాన్ని పొందగలుగుతారు.
విమానాశ్రయానికి సమీపంలో ఉండే ఈ చారిత్రక ప్రాంతం అభివృద్ధి చెందితే హైదరాబాద్ నగరవాసులతో పాటు దేశ, విదేశీ పర్యాటకులకు మిర్ ఆలం ట్యాంక్ ఒక ప్రధాన పర్యాటక గమ్యస్థానంగా మారనుంది.

# బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్క కుట్ర

- మెదక్ ఎమ్మెల్యేలతో రహస్య మంతనాలు.. కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచే ప్రయత్నం
- అటు గుంపుమేస్త్రీ, ఇటు బీజేపీతో దోస్తానా?
- మంత్రిగా ఉన్న సమయంలో ఆంధ్రా వ్యాపార సంస్థలతో రూ. వేల కోట్ల పాల వ్యాపారం
- గుంటనక్క, గుంపు మేస్త్రీ మధ్య లండన్ లో లలూచీ
- లండన్ మీటింగ్ వివరాలు ఒక్కొక్కటిగా టీఆర్ఎస్ బయటపెడుతుంది
- ముఖ్యమంత్రి పేరు అనుముల రేవంత్ రెడ్డి కాదు ఆంధ్రా రేవంత్ రెడ్డి
- తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెడుతూ ఆంధ్రా ఏజెంట్ గా పనిచేస్తున్నాడు
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, నేటిధాత్రి:
బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్క (హరీష్ రావు) తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాడని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ కు చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పొడిచిన మాదిరిగా కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచేందుకు హరీష్ రావు తెరవెనుక కుట్రలు చేస్తున్నాడని విమర్శించారు. మెదక్ ఎమ్మెల్యేలతో ఇటీవలే రహస్య మంతనాలు సాగించాడని...కేసీఆర్ వారసత్వం కేటీఆర్ కు రావద్దని వారితో అన్నాడని చెప్పారు. అటు బీజేపీతోనూ, ఇటు గుంపు మేస్త్రీ తోనూ హరీష్ రావుకు లాలూచీ ఉందన్నారు. ఇక రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టి ఆంధ్రా ఏజెంట్ గా మారడని విమర్శించారు. ఇకనైనా రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల బాగు కోసం పనిచేయకుంటే ఊరుకోమని హెచ్చరించారు.

### బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకునే కుట్ర

చేరదీసి రాజకీయ బిక్ష పెట్టిన కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచేందుకు హరీష్ రావు సిద్ధమయ్యాడని కల్వకుంట్ల కవిత ఆరోపించారు. తిన్నింటి వాసాలు లెక్కపెడుతూ బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకోవాలని కుట్ర చేస్తున్నాడన్నారు. తాను ఏదీ ఆధారాలు లేకుండా మాట్లాడనని...ఇటీవలే మెదక్ జిల్లా ఎమ్మెల్యేలలతో హరీష్ రహస్య మంతనాలు నిర్వహించాడని కవిత చెప్పారు. ఆ సమావేశంలో ఉన్న ఎమ్మెల్యే ఒకరు తనకు ఈ విషయాలు చెప్పారన్నారు. ఎన్టీఆర్ మాదిరిగానే కేసీఆర్ గొప్ప వ్యక్తి అని కానీ కేసీఆర్ వారసత్వం కేటీఆర్ కు రావద్దని ఆ మీటింగ్ లో హరీష్ రావు కామెంట్లు చేశారని చెప్పారు. బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకునేందుకు అటు గుంపు మేస్త్రీతో ఇటు బీజేపీ తో దోస్తానా చేస్తున్నాడన్నారు. బీజేపీ తో హరీష్ రావు దోస్తీకి సంబంధించి తన వద్ద ఆధారాలున్నాయన్నారు. రాజ్ పుష్ప స్కైవాక్ ఓపెన్ విల్లాస్ లో బీజేపీ ముఖ్యనేతతో హరీష్ రావు తరచూ సమావేశం అవుతున్నారన్నారు. పాలల్లో పసుపు, మిరియాలు వేసుకోని తాగే ఆ నేత గురించి గూగుల్ చేస్తే తెలిసిపోతుందన్నారు. ఆయనతో మీటింగ్ ఉన్న రోజు హరీష్ రావు అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకుంటున్నాడని చెప్పారు. ఇప్పుడు తాను బీఆర్ఎస్ లో లేనని ఆ పార్టీ ఎటు పోయిన సరే తనకు సంబంధం లేదని కవిత అన్నారు. కానీ తిన్నింటి వాసాలు లెక్కపెడుతున్న గుంటనక్క గురించి ప్రజలకు తెలియాలనే ఈ విషయం బయటకు చెబుతున్నానన్నారు.

### లండన్ లో గుంటనక్క, గుంపు మేస్త్రీ లాలూచీ

బీజేపీ తో మాత్రమే కాకుండా గుంపు మేస్త్రీతోనూ ఈ గుంటనక్కకు లాలూచీ ఉందన్నారు. ఇటీవలే వీళ్లు లండన్ లో రహస్యంగా సమావేశమై అగ్రిమెంట్ చేసుకోని లాలూచీ పడ్డారని చెప్పారు. ఒకవేళ గుంటనక్కతో గుంపు మేస్త్రీకి ఎలాంటి లాలూచీ లేకపోతే ఆయన్ను క్విడ్ ప్రో కో కింద అరెస్ట్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. హరీష్ రావు హెల్త్ మినిస్టర్ గా ఉన్న సమయంలో నారాయణ, చైతన్య కాలేజ్ లకు నెలకు రూ. 5 కోట్ల పాలు పోశారన్నారు. 8 ఏళ్ల పాటు ఆ రెండు సంస్థల ద్వారా 960 కోట్లు దండుకున్నారన్నారు. అంతేకాకుండా కామినేని, యశోద, కిమ్స్ లాంటి కార్పొరేట్ హాస్పిటల్స్ కు కూడా పాలు సరఫరా చేశారన్నారు. ఇదంతా క్విడ్ ప్రో కో కిందకు రాదా అని కవిత ప్రశ్నించారు. గతంలో ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం అంశంలో హరీష్ పేరు ఎత్తిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఎందుకు సైలెంట్ అయ్యారో చెప్పాలని డిమాండ్ చేశారు. కచ్చితంగా వీరి మధ్య లండన్ లో లలూచీ అయ్యిందన్నారు. ఆ లాలూచీ కి సంబంధించిన వివరాలను టీఆర్ఎస్ తరఫున ఒక్కొక్కటిగా బయటపెడతానని కవిత చెప్పారు.

### రేవంత్ రెడ్డి ఆంధ్రావాళ్ల చేతిలో బందీ

అటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రావాళ్ల చేతిలో బందీ అయ్యారని కవిత మండిపడ్డారు. తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతూ ఆంధ్రా ఏజెంట్ గా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రహ్మణ పరిషత్ కు ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ను ఆంధ్రావాళ్లను నియమించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రహ్మణ పరిషత్ ఛైర్మన్ గా ఉన్న బసవరాజు శ్రీనివాస రాజు అనే వ్యక్తి పచ్చి తెలంగాణ వ్యతిరేకి అన్నారు. తెలంగాణను ఉద్యమ సమయంలో రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన వ్యక్తికి ఆ పదవి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బ్రహ్మణులలో అర్హులు లేరా అని ప్రశ్నించారు. తెలంగాణ వాదులను, దళితులను ఇష్టానుసారంగా తిట్టిన వ్యక్తికి బ్రహ్మణ పరిషత్ ఛైర్మన్ పదవి ఇచ్చి దాన్ని రౌడీలకు అడ్డాగా మార్చారని మండిపడ్డారు. అటు యాదగిరి గుట్ట బోర్డు మెంబర్లలో ఆంధ్రా హీరో భార్యకు పదవి కట్టబెట్టారని విమర్శించారు. తెలంగాణ వాళ్ల పైసలతో కట్టిన గుడిలో ఆంధ్రావాళ్లకు పెత్తనం ఎలా ఇస్తారన్నారు. జనసేనకు చెందిన ఓ ఎంపీ కుమారుడు 6 కోట్ల కారు వేసుకోని ఒడిశాకు చెందిన 25 ఏళ్ల అమ్మాయిని గుద్ది చంపితే ముఖ్యమంత్రి పట్టించుకోలేదని కవిత గుర్తు చేశారు. ఆతని మీద నమోదు చేసిన ఎఫ్ఐఆర్ లో తండ్రి పేరు లేదని, అందులో ఎన్నో కాలమ్ లు ఖాళీగా పెట్టారని మండిపడ్డారు. వేరే కేసులలో కూడా ఇదే విధంగా ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారా అంటూ ప్రభుత్వాన్ని, డీజీపీని ప్రశ్నించారు. ఇలాంటి డొల్ల ఎఫ్ఐఆర్ ను నమోదు చేసినందుకు పోలీసులు సిగ్గుపడాలని కవిత వ్యాఖ్యానించారు. అదే భోదన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు ప్రగతి భవన్ బారికేడ్లను గుద్దితేనే అతని జీవితాన్ని ఆగం చేశారని గుర్తు చేశారు. తెలంగాణకు చెందిన మైనార్టీ నాయకుని కుమారుడైనందుకే అలా చేశారన్నారు. కానీ ఆంధ్రా నాయకుల కొడుకు యాక్సిడెంట్ చేస్తే పట్టించుకోరా అని నిలదీశారు.

### అంతటా ఆంధ్రా పెత్తనమే


రెడ్ కో ఛైర్మన్ గా, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ గా అటు ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ లలో కూడా ఆంధ్రా పెత్తనమే ఉందన్నారు. బయోకాన్ లో తెలుగు మాట్లాడినందుకు 2 వందల మందిని తీసేస్తే ఈ ముఖ్యమంత్రి మాట్లాడడని కవిత అన్నారు. తెలంగాణ జలాలు ఆంధ్రా నాయకుల దోచుకుంటే కూడా ముఖ్యమంత్రికి సోయి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికీ కూడా కాంట్రాక్టులన్నీ ఆంధ్రా వాళ్లకే ఇస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రా ఏజెంట్ గా మారారన్నారు. తెలంగాణ ఇందుకోసమో తెచ్చుకున్నామా అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల సీఎం అమెరికా టూర్ కు కేంద్రం పర్మిషన్ ఇవ్వకపోతే ఆయనకు తెలంగాణ గుర్తుకు వచ్చిందన్నారు. కానీ తెలంగాణకు ఇన్ని నష్టాలు జరుగుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నిజంగా ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బ్రహ్మణ పరిషత్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు గా తెలంగాణ వారిని నియమించాలన్నారు. అదే విధంగా తెలంగాణ ప్రయోజనాల కోసం రేవంత్ రెడ్డి పనిచేయాలని సూచించారు.

### వ్యవస్థీకృత నేరాలు చేసిన బీఆర్ఎస్

కాంగ్రెస్ పార్టీ అరాచకాలను ప్రశ్నించాల్సిన బీఆర్ఎస్ పూర్తిగా కాంప్రమైజ్ అయ్యిందని కవిత అన్నారు. పాల వ్యాపారం కోసం హరీష్ రావు, ఆంధ్రా దోస్తులు, రియల్ ఎస్టేట్ బిజినెస్ కోసం కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించటం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఫెయిల్ అయ్యిందని ఇక తామే అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ అంటోందని కవిత చెప్పారు. కానీ అధికారంలో ఉండగా బీఆర్ఎస్ వ్యవస్థీకృత నేరాలకు పాల్పడిందని కవిత చెప్పారు. ఇరిగేషన్, పాలు వ్యాపారం ఒకరు, రియల్ ఎస్టేట్ ఒకరు, ఇసుక దందాను ఒకరు పంచుకున్నారన్నారు. నేరాలను వ్యవస్థీకృతంగా చేసిన బీఆర్ఎస్ కు మళ్లీ అవకాశం ఇద్దామా అంటూ ప్రశ్నించారు. ఆ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని చెప్పారు. పారదర్శకమైన, అవినీతి లేని, కొత్తవాళ్లకు అవకాశం ఇచ్చేందుకు తాము వచ్చామని కవిత చెప్పారు. తమ పార్టీకి అవకాశం ఇస్తే తెలంగాణ ప్రయోజనాల కోసం పనిచేస్తామని చెప్పారు.

# భూగర్భ గనుల శాఖ డీడీ ఇంట్లో ఏసీబీ సోదాలు

**రూ.3.06 కోట్ల అక్రమ ఆస్తులు గుర్తింపు**
**8 మంది బంధువుల ఇళ్లలో ఏకకాలంలో తనిఖీలు**



హైదరాబాద్, నేటిధాత్రి:
అక్రమ ఆస్తుల ఆరోపణలపై వరంగల్ భూగర్భ, గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ బొజ్జ జయరాజ్ ఇంటిపై గురువారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆయనకు సంబంధించిన 8 మంది బంధువుల ఇళ్లలోనూ ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. సుమారు రూ.3.06 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు.
ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్‌గా, ఎఫ్ఏసీగా వరంగల్ డిప్యూటీ డైరెక్టర్‌గా జయరాజ్ పనిచేస్తున్నారు. ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఈ సోదాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

### ప్లాట్లు.. భూములు.. నగదు

బోడుప్పల్‌లో జీ౦2 భవనం, కేపీహెచ్‌బీలో ఒక ప్లాట్, కీసర, తుంగతుర్తి, తూప్రాన్, సూర్యాపేటలో ఐదు ప్లాట్లు, 3.21 ఎకరాల వ్యవసాయ భూమి, రూ.10 లక్షల నగదు, బంగారం, బ్యాంకు డిపాజిట్లు, బ్యాంకు నిల్వలు కలిపి రూ.3.06 కోట్ల ఆస్తులు గుర్తించినట్లు ఏసీబీ తెలిపింది. వీటి మార్కెట్ విలువ మరింత ఎక్కువగా ఉంటుందని వెల్లడించింది.

### డ్రైవర్ ఖాతా నుంచి రూ.24.8 లక్షలు

డీడీ జయరాజ్‌కు చెందిన డ్రైవర్ సత్తునూరి యాదయ్య సెల్‌ఫోన్‌ను పరిశీలించగా.. అతడి బ్యాంకు ఖాతా నుంచి జయరాజ్ కుమార్తె ఖాతాకు రూ.24.8 లక్షలు బదిలీ అయినట్లు గుర్తించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ నగదు అక్రమ ఇసుక రవాణా ద్వారా సంపాదించినదిగా ప్రాథమికంగా అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు.

# యశోదాలో గవర్నర్‌కు సీఎం పరామర్శ

గవర్నర్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను ఆరా తీసిన రేవంత్

హైదరాబాద్, నేటిధాత్రి:
అనారోగ్యంతో హైటెక్ సిటీలోని యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరామర్శించారు. ఎంపీ వేం నరేందర్‌రెడ్డితో కలిసి ఆస్పత్రికి వెళ్లిన సీఎం.. గవర్నర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి ఆయన



ఆరోగ్యంపై వివరాలు తెలుసుకున్నారు.

# మైనింగ్ ఏడీ ఇంట్లో ఏసీబీ సోదాలు



జయశంకర్ భూపాలపల్లి, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూగర్భ గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బొజ్జ జయరాజ్ నివాసంపై వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో గురువారం ఉదయం నుంచి సోదాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌లోని బోడుప్పల్, సూర్యాపేట, తాండూర్‌తో పాటు భూపాలపల్లి కలెక్టరేట్ కార్యాలయం సహా 12 ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు ఏకకాలంలో తనిఖీలు చేపట్టా యి. భూపాలపల్లి ఏడీ కార్యాలయంలో ఏసీబీ ఇన్‌స్పెక్టర్ ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో సోదాలు నిర్వహిస్తున్నారు. ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారితో జయరాజ్ కుమ్మక్కయ్యారన్న ఆరోపణల నేపథ్యంలో.. అక్రమంగా ఆస్తులు కూడబెట్టారా?అనే కోణంలో ఏసీబీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999